సంపుటి 37 సంచిక 116 ఏప్రిల్ 2019

**పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి**



**శ్రీరామ రామ రామేతి రమేరామే మనోరమే।**

**సహస్రనామ తత్తుల్యం రామనామవరాననే॥**

# విషయ సూచిక

సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి...... 2

సెక్రెటరీ రిపోర్ట్ – రమేష్ మన్నె...... 3

## శీర్షికలు

శ్రీ రామదూతం శిరసా నమామి – మధు మద్దాలి...... 5

ఉగాది విశిష్టత – విజయ గొల్లపూడి......10

గీతోపదేశం - దూర్వాసుల కామేశ్వరి...... 13

పిలిచితే పలుకుతావట - శ్రీదేవి పెయ్యేటి...... 17

ఉగాది కవిత - విజయ చావలి...... 32

సంగీతనాదామృతం - డా. పద్మ మల్లెల...... 34

అమెరి"కట్టుకథలు" - చిట్టెన్ రాజు వంగూరి...... 38

బొరుసు – శ్రీ పెయ్యేటి రంగారావు...... 42

స్వామియే శరణం అయ్యప్ప - డా. వంశీరామరాజు...... 48

పరీక్షలంటే ఫియర్ ఫియర్ - అమరనాధ్ జగర్లపూడి...... 51

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

శ్రీ వికారి నామ సంవత్సరం లోకి అడుగిడుతూ వాహిని మాసపత్రిక మీ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతోంది. మన భారతీయులందరికీ విశిష్టమైన మరో పండుగ శ్రీరామనవమి ఏప్రిల్ 13వ తేది. మరి మన తెలుగువారందరికీ మరో ముఖ్యమైన రోజు ఏప్రిల్ 14 వ తేది సిడ్నీ తెలుగు అసోసియేషన్ వారు ఎంతో వైభవంగా వేడుకలు జరుపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మన తెలుగు సాహిత్యంలో వెలుగొందుతున్న చంద్రుడు చంద్రబోస్ గారు, సుస్వరాల పార్థసారథి, మల్లిఖార్జున్, గోపికాపూర్ణిమ గార్లు తెలుగువారిని అలరించడానికి రానున్నారు. తెలుగువారందరూ ఈ ఉగాది వేడుకలకు తప్పకుండా హాజరు కాగలరని ఆశిస్తున్నాము. యాంత్రికజీవనం నుండి కాస్త సేద తీరడానికి, కాస్తంత కళాపోషణ, తెలుగు మిత్రులను కలుసుకోవడానికి, తెలుగు అసోసియేషన్ ద్వారా ఈ ఉగాది వేడుకలు ఒక సదవకాశం. శ్రీరామనవమి సందర్భంగా రామభక్తులు, మన తెలుతనాన్ని చాటిచెప్పిన అపురూపమైన తెలుగువారి వెలుగు గీత బాపుగారు, తెలుగు రాత ముళ్ళపూడి వెంకటరమణ గారితో శ్రీరామ పట్టాభిషేకం ఈ నెల వాహిని ముఖ చిత్రం గా అందిస్తున్నాము. సాహిత్యంలో నిష్ణాతులైన తెన్నేటి సుధగారి ఉగాది కవిత, ప్రముఖ రచయిత్రి దూర్వాసుల కామేశ్వరి గారి సందేశాత్మక కథానిక మరిన్ని ఆకర్షణీయమైన శీర్షికలతో తెలుగు భాషా ప్రేమికులకు అందిస్తున్నాము. మన పండుగలు, సంబరాలతో పాటు ఆస్ట్రేలియా లో ఈస్టర్ షో, సెలవులు మీ అందరికీ చక్కటి విరామాన్ని, విశ్రాంతిని కలుగచేస్తాయి కదా! ప్రతి ఒక్కరిలో ఆనందం వెల్లవిరియాలి, ఈ క్రొత్తతెలుగు సంవత్సరం మీ అందరికీ శుభాలు కలుగచేస్తూ, మీరు ప్రగతిపథంలో పయనించాలని కోరుకుంటూ......

మీ శ్రేయోభిలాషి,

విజయ గొల్లపూడి 0438293687

vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: రమేష్ మన్నె
0401 507 409


ట్రెసరర్:మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: నరసింహారావు పెద్దాడ
0456 226 000


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరుస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాథ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the April edition of the Secretary's Report.

This year, April is the month for two big festivals in our Telugu community, one being Ugadi and other being Sri Rama Navami. With great devotion and attention, all of our community will celebrate these two festivals and all are eagerly waiting for our Sydney Telugu Association's 26th year Ugadi celebrations. Ugadi means a lot for our Telugu Community, Ugadi pachadi, panchanga sravanam, new clothes, gatherings, celebrations and etc. We wish you all a happy, safe, peaceful, healthy and prosperous Telugu Samvatsaradi – Ugadi.

**NEW TELUGU BADI AT Kellyville**

We are proud to announce that we have now opened another new Telugu Badi on 10/03/2019 at Beaumont Hills Public School, 26 Forest Crescent, Beaumont Hills, NSW, 2155. On the first day, 10 students got enrolled. There are many young families who live around this area making it a good opportunity for young kids to utilise this facility and learn our mother language and culture. Many parents, grandparents, other Telugu Badi teachers, Telugu Badi convenor Mallik garu, STA EC members and community members attended this opening day.

STA EC expressed many thanks to Telugu Badi convenor Mallik garu, Telugu Badi Sub-committee members and new teacher Mrs Anu Malladi for their hard work and commitment in starting this school. We all wish for this school to grow with many kids and provide an opportunity to our young kids to learn the Telugu Language.

**2019 UGADI TICKETS**

I request that all of you purchase tickets in advance. Tickets are available from any EC member or alternatively you can purchase tickets online through our web site: www.sydneytelugu.org

Event is happening on the 14/04/2019 @ Roselea Community Centre, 645-671 Pennant Hills Rd, Beecroft NSW 2119

**VOLUNTEERS**

Volunteers are the backbone of any successful event. We are looking for many volunteers to participate in the lead up to the event and on the event day and after. We request that any interested members to contact EC members for more details and registration.

**Upcoming Activities:**

1) 12/04/2019 - Meet and Greet with Siri Sampada Team Promoters of our Ugaadi Event @ West Epping Community Centre Cnr Dent and Downing Street, West Epping NSW 2121

2) 11/05/2019 Veeramachineni Rama Krishna gari Diet work shop - Marsden High school, 22a Winbourne St, West Ryde NSW 2114

3) 12 /05 to 17/05 - Dr RVSS Avadhanulu garu “Samskrita Mitra” and “Vachaspati” talks on Interesting aspects in the Bashyas of Shri Adi Sankaracharya Location to be confirmed

4) 01/06 NSW cancer council fund raising event organised by Vanitha Mandali - Epping Community Centre Oxford Street Epping NSW 2121

❖❖❖❖❖

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# శ్రీ రామదూతం శిరసా నమామి

- శ్రీ మధు మద్దాలి, సిడ్నీ

|సదాశివ సమారంభాం వ్యాస శంకర మాధ్యమం, అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం ||

||గురవే సర్వ లోకనం భిషజే భవరోగినాం, నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః||

||శ్రీ గురుభ్యోన్నమః||

**వందే వాయు తనూభవం సుచరితం, వందే జగద్ రూపిణం**

**వందే వజ్రతనుం సురారిదళనం, వందే దయాసాగరం**

**వందే పంచముఖం సుకుండలధరం, వందే కపీనాం పతిం**

**వందే సూర్యసుతాసఖం ప్రియఫలం, వందే హనుమత్ప్రభుం**

వాయుసుతునకు, సుచరితనకు జగద్రూపియగు వానికి నమస్కారము. వజ్ర సమాన దేహము కలవానికి



రాక్షసులనాశనమొనర్చు వానికి దయాసముద్రునకు ఐదుముఖములు కలవానికి మంచి కుండలములు ధరించిన వానికి వానరరాజునకు, సువర్చలాసఖునకు నమస్కారము. ఇష్టఫల రూపుడగు శ్రీ హనుమత్ ప్రభువునకు నమస్కారము.

పూర్వము దేవతలు రాక్షసులచే బాధింపబడిన బ్రహ్మను శరణు కోరి, రాక్షస పీడ నాశనమగు ఉపాయమును సెలవిమ్మని కోరిరి. దేవతలతో బ్రహ్మ కైలాసమునకు వెళ్లి శివుని ప్రార్థించగా, శరణాగత పరాయణుడైన నరనారాయణుడు నివసించే బదరికావనమునకు వెళ్లి విష్ణువుని శరణు పొందెదమని అనెను. అంతట ఆ శ్రీమహావిష్ణువు, **రాక్షస నాశనము తప్పక జరుగును అందున సందేహము లేదు అని చెప్పి, బ్రహ్మ యొక్క దేవతల యొక్క తేజస్సులతో తన తేజస్సును సంగ్రహించి, ఈశ్వరునికి ఇచ్చి మ్రింగమనెను.** అంజనాదేవి వానర ప్రభువైన కేసరి భార్య. ఆమె చిరకాలంగా ఋష్యమూక పర్వతం మీద తపస్సు చేస్తూ బలశాలి అయిన పుత్రుని ప్రసాదించమని శంకరుని ప్రార్థిస్తున్నది. శంకరుడు ఆమె తపస్సుకు మెచ్చి ప్రత్యక్షమై ద్వాదశ రుద్రులలో పదకొండవ వాడైన మహా రుద్రుని అంశతో ఒక కుమారుడు పుడతాడని అనుగ్రహించి, తపస్సును పునఃప్రారంభించమని ఆజ్ఞాపించెను.

ఒకనాడు పార్వతి తో కూడిన శివుడు సంగ్రహించిన తేజస్సును పార్వతీదేవి గర్భమునందు ప్రవేశపెట్టెను, అంత ఆ తేజస్సును భరించలేని పార్వతీ అగ్నియందు ఉంచెను, అగ్నిదేవుడు కూడా భరించలేక వాయువు నందు ప్రవేశపెట్టెను. ఆ సమయమున కేసరి భార్య, వానర జాతి స్త్రీ, సలక్షణ అయినా అంజనాదేవి గొప్ప బలవంతుడగు పుత్రుని కొరకై తపస్సు చేయుచున్నది. ఆమె ఎందు అనుగ్రహముతో వాయువు ప్రతిదినము ఫలమును అర్పించు చుండెను. వాయుదేవుడు అగ్ని ద్వారా లభించిన తేజస్సుని భరింప అశక్తుడై , అంజనాదేవికి ఈ తేజస్సుని అర్పించెను, ఆమె దానిని ఫలముగా భావించి భక్షించెను. పిదప పతివ్రత యగు ఆ అంజనాదేవి, గర్భచిహ్నములు గుర్తించి, ఆశ్చర్యముపొంది, ఆనందించినా, అకారణ గర్భముచే తన పాతివ్రత్య భంగము కల్గెనేమో అని శంకించి భయపడెను. అప్పుడు అంజనాదేవి తో ఆకాశవాణి ఇట్లు పలికెను, **నీ వ్రత**

**భంగము కాలేదు దుఃఖించ వలదు, భగవంతుని అనుగ్రహముచే, నీ గర్భమున ఒక గొప్ప వ్యక్తి పుట్ట గలడు**, అది విన్న అంజనాదేవి మిక్కిలి ఆనందించెను. ఒక శుభ ముహూర్తాన, మధ్యాహ్న సమయమున, వైశాఖ మాస కృష్ణ పక్ష దశమి శనివారము, పూర్వ భద్ర నక్షత్రమున, వైధృతీ యోగమున, అంజని గర్భమున, మహాబలుడు, సర్వదేవాత్మకుడు, విష్ణు భక్తుడైన ఆంజనేయుడు, జన్మించెను.

**శ్రీరామ జయ రామ జయజయ రామ**

**శ్రీ హనుమాన్ జయ హనుమాన్ జయ జయ హనుమాన్**

పువ్వుల వర్షము కురిసెను దేవ దుందుభులు మ్రోగెను, దేవ గంధర్వులు నృత్యము చేసెను సిద్ధులు చారణులు స్తోత్రము చేసెను, రాక్షసుల కిరీటముల నందున్న రత్నములు అకారణముగా నేలపై పడినవి, రాక్షస స్త్రీల మనస్సులు, వారి గర్భస్థ శిశువులు సైతం కంపించెను.

ఒక అమావాశ్యనాడు, ఆకలిగా ఉన్న ఆంజనేయుడు, బాల సూర్యుడిని చూచి ఫల మనుకుని, వేగముగా ఆకాశమునకు ఎగిరి నోట పట్టుకొనెను. అది చూచిన దేవేంద్రుడు వజ్రాయుధాన్ని విసిరెను. ఆంజనేయుడు ఆ వజ్రాయుధాన్ని తన రోమము తో త్రోసి వేసెను. కోపోద్రిక్తుడైన దేవేంద్రుడు బ్రహ్మాస్త్రము ను ప్రయోగించెను. దానిని కూడా ఆంజనేయుడు రోమము తో నెట్టి వేసెను. ఇది అంతయు తిలకిస్తున్న బ్రహ్మాది దేవతలు ఆంజనేయుడిని స్తుతించి ప్రార్ధించిరి. ఈ సమయమున ఏమరపాటుగా నున్న ఆంజనేయుని ఇంద్రుడు తన వజ్రాయుధం తో దవడ పై కొట్టెను, వెంటనే ఆంజనేయుడు మూర్ఛనొందెను. వాయు దేవుడు మూర్ఛనొందిన తన పుత్రుని చూచి కోపించి, సమస్త వాయువును స్తంభింప చేసెను. వాయువు లేని జగత్తంతయు చైతన్యం కోల్పోయను. అంతటా దేవ గంధర్వ సిద్ధ మహర్షులు బ్రహ్మ విష్ణు శంభుడు దేవేంద్రుడు, వచ్చి వాయువుని శాంతింప చేయ, దేవతలకే లభ్యంకాని వరములైన, దీర్ఘాయువు బలము పరాక్రమము ఆరోగ్యము బుద్ధి విద్య తేజస్సు వాక్పటుత్వం ప్రసన్నత చతురత ధైర్యము వైరాగ్యము విష్ణుభక్తి, ఏ అస్త్రము తోనూ, సమస్త దేవ రాక్షస గణముల తోనూ, జయింపబడని శక్తిని, మరికొన్ని శుభప్రదమైన వరములను ఆంజనేయునకు నొసంగిరి.

పార్వతి గర్భమున సంభవించుట చే **పార్వతీ గర్భుడు**, అగ్నిచే ధరింపబడుటవలన **అగ్ని గర్భుడు**, వాయువు యొక్క అనుగ్రహముచే పుట్టుట వలన **వాయుపుత్రుడు**, అంజనాదేవి గర్భమున జనియించుటచే **ఆంజనేయుడు**, కేసరి సతి యందు పుట్టుటచే **కేసరి పుత్రుడు**, దవడ (హనువు) యందు వజ్రాయుధము తాకినది గాన **హనుమంతుడు**, అని లోకమున పూజింపబడెదవు అని బ్రహ్మ హనుమంతునితో పలికెను.

సర్వజ్ఞుడు సర్వ సమర్ధుడు బ్రహ్మచర్యనిష్ఠా గరిష్టుడు అయిన ఆంజనేయుడు, వేదాధ్యయనము చేయుటకు సూర్య మండలమునకు ఎగిరి సూర్యునికి నమస్కరించి వినయ పూర్వకంగా, వేదవేదాంగములను ఉపాంగములు బోధించమని ప్రార్ధించెను. సూర్యుడు అంగీకరింప హనుమంతుడు, సూర్యునికి అభిముఖంగా వెనక్కి నడుచు ఒక్క వారంలో ఇంద్ర వ్యాకరణమును నేర్చుకొనెను. అటు పిమ్మట హనుమంతుడు ఒక పాదమును ఉదయాద్రి యందు మరొక పాదమును పశ్చిమాద్రి యుంచి సూర్యునికి అభిముఖముగా నిలబడి సాంగోపాంగంగా వేదములను అభ్యసించినాడు.

పూర్వము విశ్వకర్మ తన కూతురైన ఛాయాదేవిని సూర్యునికి ఇచ్చి వివాహము చేసెను, కానీ ఆమె సూర్యుని తేజస్సును భరించలేక, తన అవస్తను తల్లికి విన్నవించెను, అప్పుడు విశ్వకర్మ సూర్యుని నుండి కొంత వర్చస్సును వేరు చేయగా ఆ

వర్చస్సు నుండి ఒక కన్య పుట్టెను, ఆమెయే **సువర్చల.** హనుమంతుని బుద్ధిని, విద్యను, బలమును, సౌర్యమును, పరాక్రమమును గ్రహించిన సూర్యుడు తన కుమార్తెయగు సువర్చలను హనుమంతునకిచ్చి వివాహం చేసెను.

**శ్రీ సువర్చల సమేత శ్రీ ఆంజనేయ స్వామికి జై**

పూర్వము గర్గమహాముని సీతమ్మకు ద్వాదశాక్షర మహా మంత్రమును ఉపదేశించిన పిమ్మట, సీతమ్మ తల్లి పురశ్చరణ గావించగా, హనుమంతుడు విశ్వరూపమును దాల్చెను. ఆ విశ్వరూపమున **కపి, నారసింహ గరుత్మంత, వరాహ, హయగ్రీవ** ముఖములు కలిగి, ప్రతి ముఖమునందు త్రినేత్రుడై , 10 చేతులయందు 10 ఆయుధములుండెను. అప్పటినుంచి **పంచముఖ ఆంజనేయుడు** అని అనబడెను. పంచముఖ ఆంజనేయ ఉపాసన, మంగళ శనివారము విశేష ఫలము నిచ్చి, కవచము వలె నిత్యము రక్షించును.

**<u>ఆంజనేయ నవ అవతారములు:</u>**

1. **ప్రసన్నాంజనేయ** - ముని శ్రేష్ఠులు ఈ ఆంజనేయుని ఉపాసించి సమస్త కోరికలు నెరవేర్చుకొనెను
2. **వీరాంజనేయ** - ముని శ్రేష్ఠులు ఈ ఆంజనేయుని ఉపాసించి సమస్త కోరికలు నెరవేర్చుకొనెను
3. **ఇరువది భుజములు గల ఆంజనేయ రూపము** - బ్రహ్మ ఈ ఆంజనేయ రూపమును పూజించి ప్రజాపతి అయ్యను
4. **పంచముఖ ఆంజనేయము** - విభీషణ సుతుడైన నీలుడు పంచముఖ ఆంజనేయుని ఉపాసించి సర్వ సమృద్ధి నొందెను.
5. **పదునెనిమిది భుజములు గల రూపము** - దూర్వాసుడు ఈ రూపమును ఉపాసించి జగద్విఖ్యాతి పొందెను
6. **సువర్చలాన్జనేయము** - ధ్వజదత్తుడు అనే బ్రాహ్మణ శ్రేష్ఠుడు సువర్చలాన్జనేయ ఉపాసించి సర్వ సమృద్ధి నొందెను
7. **నాలుగు చేతులు గల రూపము** - కపిలుడు అను బ్రాహ్మణుడు ఈ హనుమంతుని ఉపాసించి ఇహపర సాధకుడయ్యను
8. **ముప్పది రెండు చేతులు గల ఆంజనేయ రూపము** - సోమదత్తుడు అనే మహారాజు రాజ్యమును పొందెను
9. **వానర రూపము** - గాలుడు అనే వనచెరుడు వానర రూప హనుమంతుని ఉపాసించి ఆరోగ్యమును, ఉత్తమ స్థితిని పొందెను

హనుమత్ జయంతి ని కొంతమంది మార్గశీర్ష మాసంలో, ఆంధ్రులు, మహారాష్ట్రియులు ముఖ్యంగా చైత్ర పౌర్ణమి నాడు జరుపుకోవడం జరుగుతున్నది. ధర్మసింధు నిర్ణయసింధు మున్నగు గ్రంథాలలో హనుమజ్జయంతి గురించి అంతగా విశేషాలు లేనప్పటికిని, హనుమంతుల వారు రాముని తొలిసారి చూసిన రోజు, సీతమ్మని తొలిసారిగా దర్శించిన రోజు, కొంత మంది మహర్షులు, ఉపాసకులు ఆంజనేయుల వారిని దర్శించిన రోజు, ఇలా పలు రోజులు హనుమత్ జయంతి గా ప్రసిద్ధి కెక్కినవి. శ్రీ పరాశర సంహితను, శిష్టాచారమును అనుసరించి పైన చెప్పిన రోజులన్నియు హనుమజ్జయంతి గానే భావించి, జరుపుకొని, విశేష ఫలమును పొందవచ్చును. **ఈ సంవత్సరము చైత్ర పౌర్ణమి, హనుమజ్జయంతి, శుక్రవారం ఏప్రిల్ 19వ తారీఖున.**

హనుమంతుడు సర్వ దేవతల అంశలతో పుట్టిన సర్వ దేవాత్మకుడు కాబట్టి, హనుమంతుని పూజించుట వలన సకల దేవతలను పూజించినట్లే. హనుమత్ జయంతి నాడు స్వామివారికి తమలపాకులతో పూజ, వాల (తోక) పూజ, సింధూర అభిషేకం, హనుమాన్ చాలీసా, కవచాలు, స్తోత్రాలు, శ్రీ రామ నామ జపం, సుందరాకాండ పారాయణం, మన్యు సూక్త పారాయణం, మొదలగునవి విశేషమైన ఫలితాన్ని ప్రసాదిస్తాయి. హనుమత్ ఆరాధన, వాక్సిద్ధి, సత్సంతానము, అష్టైశ్వర్యములను సిద్ధింపచేసి, భయంకరమైన మోహము తో కూడిన అధర్మమును, దారిద్రమును, వ్యాధి, గ్రహ పీడను, పూర్వ కర్మ ఫలముగా కలిగిన దుఃఖమును తొలగించును. మంగళ శని వారములు హనుమత్ ఆరాధనకు ముఖ్యమైన

రోజులు. హనుమంతుని పూజ అనంతరం అప్పములు, వడలు, మినుములతో తయారు చేసిన పదార్థాలు, అరటి పండ్లు కొబ్బరికాయలు మున్నగువాటిని నివేదన చేయుట వలన హనుమంతుడు తృప్తి చెందును.

జై శ్రీరామ్.

||శ్రీ శ్రియాంబ సమేత శ్రియానంద నాథ పర్యంతాం వందే గురు పరంపరాం||

జయ జయ శంకర హర హర శంకర

జయ జయ శంకర హర హర శంకర

❖❖❖❖❖

## వాహిని పాఠకుల స్పందన

**వాహిని మార్చి సంచిక చాలా బాగుంది.**

**కథలు హృదయానికి హత్తుకున్నాయి. నాకు చాలా నచ్చిన కథలు 'ముసుగు' మరియు 'శివా ఎక్కడున్నావు?'**

**వెరసి వాహిని కథలు, శీర్షిక లు విషయములో మరే పత్రిక కు తీసిపోని విధంగా వుంది అనటములో సందేహం లేదు.**

**వాహిని ఎడిటర్ విజయ గారికి శుభాభినందనలు. - శ్రీమతి విజయ చావలి**




❖❖❖❖❖

తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని
2TripleO FM98.5 MHz
DAB 985

**Saturdays 08:00 – 10:00AM Sydney Time**

27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 – 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో రేడియో కార్యక్రమాలను అందిస్తున్న తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
**వినండి. వినిపించండి. వింటూ ఉండండి.**
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్నవారు;
కారక్రమాలకు ఆర్ధికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్నవారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్నవారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:

శ్రీ సారధి మోటమర్రి, 0430 022 130 or vani@sydneytelugu.org

**https://www.facebook.com/TeluguVaniSydney**

08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]

Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or

You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/

The program can also be listened over phone-audio by dialling: **+61 2 8080 5650**

via **TuneIn** App on **Android | iPhone**

❖❖❖❖❖




❖❖❖❖❖

# ఉగాది విశిష్టత



ఉగస్య ఆది: ఉగాది: - "ఉగ" అనగా నక్షత్ర గమనము - జన్మ - ఆయుష్షు అని అర్థాలు.  వీటికి 'ఆది' 'ఉగాది'. అనగా ప్రపంచము యొక్క జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయినది.

'యుగము' అనగా రెండు లేక జంట అని కూడా అర్థము. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం 'యుగం' (సంవత్సరం) కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది.  అదే సంవత్సరాది.

ఉగాది - వసంతములకు గల అవినాభావ సంబంధము, మరియు సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలములకు ఉషాదేవతయే మాతృస్వరూపము.భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణైతికంగా చెప్పబడింది.

ఉగాది పుట్టుపూర్వోత్తరాలు

---

వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావతారధారియైన విష్ణువు వేదాలను బ్రహ్మకప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చెనని పురాణప్రతీతి. చైత్రశుక్లపాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించెను. కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుచున్నదని కూడా చెప్పబడుచున్నది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమినాడే పట్టాభిషిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతున్నదని చారిత్రక వృత్తాంతం. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగుల్కొల్పి మానవాళిలో నూతనాశయాలను అంకురింపచేసే శుభదినం 'ఉగాది'

ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంకరిస్తారు.తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు."ఉగాది పచ్చడి" ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం - ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. ఈ పచ్చడి కొరకు చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు, చింతపండు, జామకాయలు, బెల్లం మొదలగునవి వాడుతుంటారు.

ఈ పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేసారు. అక్కడ ఈ పండుగ గుడిపడ్వాగా పేరుపొందింది.

హిందువులకు అత్యంత శ్రేష్ఠమైన ఈ ఉగాది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు. ఆంధ్ర, కర్ణాటకల్లో ఉగాదిగా పరిగణిస్తే మహారాష్ట్రలో 'గుడిపాడ్వా' పేరుతో పిలుస్తారు. తమిళులు "పుత్తాండు" అనే పేరుతో, మలయాళీలు "విషు" అనే పేరుతోను, సిక్కులు "వైశాఖీ" గానూ, బెంగాలీలు "పొయ్‌లా బైశాఖ్" గానూ జరుపుకుంటారు. అయితే పండుగను నిర్వహించడంలో పెద్దగా తేడాలు లేవనే చెప్పవచ్చును.. ఆంధ్రప్రదేశ్ లో ఉగాది రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది.ఆ సంవత్సరము లోని మంచి చెడులను, కందాయ ఫలములను, ఆదాయ ఫలములను, స్థూలంగా ఆ ఏడాదిలో తమ భావిజీవిత క్రమము తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోటానికి ఇష్టత చూపుతారు.ఇట్లు ఉగాది పండుగను జరుపుకుంటారు.

ఉగాది సంప్రదాయాను సారంగా రైతులను గౌరవించే వేడుకగా చెప్పడం జరిగింది.రైతులతో పాటుగా తెలుగు వారు ప్రతిఒక్కరు కూడా తమదిగా భావించే పండుగ మన ఉగాది-పర్వదినం.

యుగయుగాల ఉగాది

రామాయణంలో చైత్రం 12 వ నెల.రాముడు ఋతువులన్నీ గడిచి 12 వ నెల అయిన చైత్రమాసంలో శుద్ధ నవమినాడు జన్మించినట్లు బాల కాండలో ఉంది. ( తతశ్చ ద్వాదశే మాసే చైత్రే నావమికే తిథౌ) దీనినిబట్టి రామాయణ కాలంలో వైశాఖ ప్రారంభమే సంవత్సరాది. మార్గశిర పుష్య మాసాలున్న హేమంతంతో సంవత్సరం ప్రారంభమని చెపుతారు.  మార్గశిర పుష్య మాసాలతోనే మొదటి ఋతువని, మార్గశిర మాసం అంటే సంవత్సరమంతా ముందుండేది, లేక సంవత్సరాగ్రంలో ఉండేది. అంటే మన సంవత్సరాది మార్గశిర పుష్య, మాఘ, ఫాల్గుణ, చైత్ర, వైశాఖాల వరకు వచ్చిందనడం స్పష్టం. అంటే ఆశ్వీజామావాస్య కార్తీక పూర్ణిమ, మార్గశిర పుష్యాలలో సంక్రాంతి పండుగ, మాఘ పూర్ణిమ, ఫాల్గుణ పూర్ణిమ, హోలీ పండుగ, వసంతపంచమి, వైశాఖ పౌర్ణమీ ఇవన్నీ సంత్సరాదులే. రామాయణంలో అన్నట్లు వైశాఖంలో సవత్సరం ప్రారంభించె ఆచారం వల్లనే కాబోలు నేడు ఉత్తరాపథంలో సూర్యమాన సంవత్సరాదికి బైసాఖి ( వైశాఖి) అనే వ్యవహారం ఉంది. కృతయుగం వైశాఖ తృతీయనాడు, త్రేతాయుగం కార్తీక నవమినాడు, ద్వాపరయుగం ఆశ్వీజ త్రయోదశినాడు, కలియుగం ఫాల్గుణ పౌర్ణమినాడు పుట్టాయని కృష్ణుడు ధర్మరాజుకు చెప్పినట్టు, వీటిని యుగాదులంటారని అన్నట్టు ఉంది. (యుగాదయశ్చ కథ్యంతే తద్విైతా స్సర్వ సూరిభిః) మరి ఈ దినమే ఉగాది ఎలా?

ఋతువులు కాలధర్మంతో సంబంధించినవి కనుక సాయనాలు.ఎప్పటికప్పుడు కదిలిపోతుంటాయి విషువత్తునిబట్టి. విషువత్ మారినా మనం ఇప్పటికీ చైత్ర వైశాఖమాసాలు వసంతఋతువు అంటున్నాము. నేడు మాఘమాసంతోనే వసంతఋతువు ప్రారంభమవుతున్నది.చైత్ర వైశాఖ మాసాలలో ఎండలు.నేడు ధర్మసింధువుకారుడు ఉగాది కాలానికి వేపకొళ్ళు తినడం చేయమన్నాడు. కాని మన ఉగాది కాలానికి వేపచిగుళ్ళు ముదిరి పూతకూడ రాలిపోయి, పిందెలు పుడుతున్నాయి. వరాహమిహిరుడు క్రీస్తుశకం 5వ శతాబ్దివాడు.తనకు కొన్ని శతాబ్దాలముందే విషువత్ మృగశిరనుండి అశ్వినీనక్షత్రం ప్రథమపాదానికి రావడం గుర్తించాడు. వేదాంగ జ్యోతిష్య కాలంకంటె ప్రాచీనమైన బ్రాహ్మణాలకాలంలో వసంత విషుత్కాలం కృత్తికానక్షత్రంలో సంభవించిందని పరిశీలించాడు. తనకాలంలో వసంత విషువత్కాలం అశ్విన్యాదిలో సంభవించడం చేత ఆనాటినుంచి ఉత్తరాయణం దేవమానదినం ప్రారంభం కావడం ప్రాచీన సాంప్రదాయం కనుక అదే వసంత కాల ప్రారంభంగాను, ఆనాడే సంవత్సర ప్రారంభంగాను నిర్ణయించి మాస ఋతు సామరస్యం చేసాడు. వసంత విషుత్కాలం చైత్రమాస ప్రారంభంగా పరిగణితమైందన్నమాట, కాని మనం ధర్మసింధు కారుడన్నట్టు శుక్ల ప్రతిపదాదినుంచి అమావాస్యతో ముగిసే కాలాన్ని నెలగా పరిగణిస్తున్నాము.నాటినుంచి నేటివరకు చైత్రమాసంలోనే ఉగాది పండుగ అనే ఆచారం ఏర్పడింది.

వరాహమిహిరుడు వసంత విషువత్తునుబట్టి ఋతుమాస సామరస్యం సాధించనేమో సాధించాడు.కాని అప్పటినుంచి వసంత విషువత్ 23 డిగ్రీలు వెనక్కు వస్తూ ఉంది.

మన ఉగాది చైత్ర మాసంతోనే ఎందుకు మొదలవుతుంది అనే ప్రశ్నకు హెమాద్రి పండితుడు:

చైత్రమాసి జగద్బ్రహ్మ ససర్జ ప్రథమేహని,

శుక్ల పక్షే సమగ్రంతు తదా సూర్యోదయే సతి.

చైత్రశుద్ధ పాడ్యమి సూర్యోదయ సమయంలో బ్రహ్మ ఈ జగత్తును సంపూర్ణంగా సృష్టించాడు. అని సమాధానం చెప్పాడు. ఇది ఇలా ఉంచితే మన దేశంలో పుష్య-మాఘ మాసాలు పంటలు పండి ప్రకృతి రసభరితంగా ఉండేకాలం. ప్రజలు తమ శ్రమ ఫలితాన్ని కట్టెదుట చూస్తూ పొంగి పోతారు.ఇదే మొదట్లో మన సంవత్సరాది. దీనిని సూచించే దినం మకర సంక్రమణం.ఇది మార్గశిర-పుష్య-మాఘమాసాల మధ్యన వచ్చేది విషువత్కాలం. విషువత్కాలమంటే పగలూ రాత్రీ సరిసమానంగా ఉండే కాలం.'"సమరాంత్రిందివే కాలే విషువత్'"
అన్నాడు అమరసింహుడు. ఈ విషువత్తులు రెండు.మకర సంక్రాంత్రి అలాంటి విషువత్తు లలో ఒకటి. ఈనాటి నుంచి ప్రకృతిలో క్రొత్త క్రొత్త మార్పులు కలగడం ఆరంభం అవుతుంది.

ఈవిషువత్ నిర్ణయంలోనూ మత బేధం ఉంది.కటకం నుంచి- కటక విషువత్ నుంచి- దక్షిణాయనం, మకర విషువత్ నుంచి ఉత్తరాయణం ప్రారంభమౌతాయని నేటి సాంప్రదాయం.కానిపూర్వం ఆశ్లేషారధం నుంచి దక్షిణాయనం, ధనిష్ఠా ప్రథమపాదం నుంచి అంటే అభిజిత్తుతో సహా లెక్కపెడితే కుంభం నుంచి ఉత్తరాయణం, సింహంనుంచి దక్షిణాయనం ఉండేవని ఇప్పుడు అవి కటకాలకు
మారాయని వరాహమిహిరుడు బృహత్సంహితలో తెలిపాడు.

మనకొక సంవత్సరమైతే దేవతలకొక దినం. వారి దినం మేషంతో ప్రారంభమౌతోంది; తులతో రాత్రి. కనుక నేడు మకర కటకాలనుంచి ఉత్తర దక్షిణాయనాలు చెబుతారు.

మనం ఉత్తరధ్రువ ప్రాంతం నుంచి బయలుదేరామనువాదం నిజమైతే, మేషవిషువత్తునుంచి మనకు దినం ప్రారంభం కావడం -6 నెలలు చీకటి 6 నెలలు వెలుతురు ఉండేదినం మొదలుకావడం నిజం. మనం ఉత్త్రార్ధగోళం వారం కనుక మేషంలోనే మనకు
సూర్యోదయం.భూమధ్య రేఖపై సూర్యుడుండే దినం విషువత్.మానవుడు ఋతువులు తన లెక్కలకు ముందు వెనుకలుగా రావడం చూచి, సూర్యచారాన్ని తక్కిన గ్రహాల చారాన్ని లెక్కలు కట్టసాగాడు.సూర్యుడు విషువత్తులో ప్రవేశించిన నాటినుంచి లెక్కకట్టి రాసులు విభజించాడు.ఈవిధంగా నభో మండలం- 12 భాగాలు అయినది.ఆరాసులతోనే మాస సంకేతం చేసుకున్నాడు.సూర్యుడు ఒక రాశినుంచి మరొకరాశికి ప్రవేశించడానికి దాదాపు 30,31 దినాలవుతుంది. కాని చంద్రుని వృద్ధిక్షయాలతో ఏర్పడిన నెలకు, తర్వాత సూర్యమానపు నెలకూ క్రమంగా నెలవారా రావడం మొదలైంది. చంద్రమానానికి 19 సం.లకు ఏడు అదనపు నెలలు చేర్చి రెండు మానాలను సర్దుకోవలసి వచ్చించి.కనుకనే ప్రతి మూడోఏటా చంద్రమాన సం.లో ఒక అధిక మాసం వస్తూవుంటుంది.

నిజానికి చంద్రమానమే వేదకాలం నుంచి ఆచరణలో ఉందేమో! చాళుక్యుల కాలంలో మాత్రం సూర్యమానం ఆంధ్రదేశంలో అధికవ్యాప్తిలో ఉండేదట.ఇప్పుడు మనదేశంలో సౌరమానాన్ని వంగ, తమిళ, కేరళ, పంజాబు, సింధు, అస్సాం వారు అనుసరిస్తున్నారు.

మేషవిషువత్తే దైవతదినానికి - అంటే సంవత్సరార్ధానికి-ప్రారంభమైనప్పుడు; భాస్కరాచార్యుడు సిద్ధాంత శిరోమణిలో సూర్యుడు లంకానగరంలో వసంతఋతువు శుక్లపక్ష ప్రతిపత్తునాడు ఉదయించడంవల్ల (భూ మధ్య రేఖపై ఉండడాన్ని బట్టి) అనాడే ఉగాది అనడంవల్ల; సంవత్సరం వసంతర్తుతో ప్రారంభిస్తుందని యజుర్వేదం ఒకవైపు ఘోషిస్తుండగను; ధర్మసింధు, నిర్ణయసింధు కారులు ఈ ఉగాది పండుగ సంవత్సరాది పండుగ అనడం మాత్రమేకాక, నిర్ణయసింధుకారుడు శుద్ధపాడ్యమి నుంచి అమావాస్య వరకుగల కాలమే నెల అని నిర్ణయించినప్పుడూ; వివిధ విధాల సంవత్సరాదులేమిటి? అనే ప్రశ్న ఉదయిస్తుంది. కాని ఋతునిర్ణయం లోను, సంవత్సరాది నిర్ణయంలోనూ ప్రాచీనకాలంలో వివిధాచారాలున్నాయనడమె దానికి సమాధానం.ఒకప్పుడు కార్తులను బట్టి ఋతు నిర్ణయం జరిగేది. వేదాంగ జ్యోతిష్ కాలంలో ధనిష్ఠా కార్తితో ప్రారంభమైన శిశిర ఋతువుతో- మాఘపూర్ణిమనుండి రెండు నెలలతో మొదటి ఋతువు- సంవత్సరం ప్రారంభమయ్యేది.ఇది ఉత్తరాయణ ప్రవేశ కాలం కూడాను. సంవత్సరాది పండుగమాట సరే!

ఉగాది అనే మాట ఏమిటి? యుగమంటే కాలం. తదాది యుగాది. మనతోడివారైన కన్నడులు నేడూ యుగాది అని యకారాదిగానే దీనిని వ్యవహరిస్తారు.యకారాది పదాలు తెలుగుభాష సంప్రదాయం కాదు గనుక ఉగాది అయి ఉంటుంది.

❖❖❖❖❖

# గీతోపదేశం

శ్రీమతి దూర్వాసుల కామేశ్వరి, హైద్రాబాద్

"అమ్మా కాఫీ..." పదకొండు గంటలకి లేచి బద్ధకంగా ఆవులిస్తూ వచ్చి సోఫాలో కూర్చొని పేపరు తీసుకుని ఆర్డరేసింది తల్లికి. అప్పుడే వంటింటి పనంతా పూర్తిచేసి వచ్చి సావకాశంగా పేపరు తిరగేస్తున్న జయలక్ష్మి ఓసారి కూతురి వంక విరక్తిగా చూసి "వంటింట్లో అన్నీ వున్నాయి, కలుపుకుని తెచ్చుకో" నిర్లిప్తంగా అంది.

"అమ్మా, ప్లీజ్..." చతుర ముద్దులు గునుస్తూ అడిగింది.

"ప్లీజ్ హెల్ప్ యువర్ సెల్ఫ్" పేపరులోంచి తలెత్తకుండానే జయలక్ష్మి అంది. తల్లివంక కోపంగా చూసి విసుక్కుంటూ లేచి వెళ్లి కాఫీ కలుపుకుని తన రూములోకి వెళ్లి తలుపు ధడాలున వేసుకుంది.

"జయా! సాయంత్రం రాధాకృష్ణ వాళ్లు డిన్నరుకి వస్తున్నారు గుర్తుంది కదా!" క్రింద కారు పని చూసుకుని లోపలికి వస్తూ అన్నాడు సత్యమూర్తి.

"ఊ..." ముభావంగా అంది. కాస్త సోడాలు తెప్పించి ఫ్రిజ్‌లో పెట్టు. వాడికి డ్రింక్ కావాలి."

"తెలుసులెండి" విసుగ్గా అంది జయలక్ష్మి.

"ఏమిటలా వున్నావు? డల్‌గా మాట్లాడుతున్నావు. నీకు చిరాగ్గా వుంటే చెప్పు కేన్సిల్ చేసేస్తాను" భార్య తీరు చూసి కాస్త నొచ్చుకుంటూ అన్నాడు.

"ప్లీజ్! నాకేం అవలేదు. మామూలుగా నన్ను నన్నుగా వుండనీయదు గదా మీ అమ్మాయి. ఎంత పట్టించుకోవద్దనుకున్నా, ఇంట్లో చూస్తూ ఎలా ఊరుకోగలను? రాత్రి ఒంటిగంటన్నరకొచ్చింది తెలుసా? ఇప్పుడు లేచి కాఫీ అంటూ ఆర్డర్లేస్తుంది. హొటలనుకుంటుందేమో ఇది" ఉక్రోషంగా, దురుసుగా అంది.

సత్యమూర్తి జయలక్ష్మి వంక చూసి "కూల్‌డౌన్, ప్రతి వీకెండ్‌కి ఇదే గోల కదా! కొత్తేముంది?"

"అవును, ఏదో పోనీ వారం అంతా వర్క్ చేసి శనివారం వస్తే రిలాక్స్ అవుతుంది ఫ్రెండ్స్‌తో అనుకుంటే... రాను రాను మరీ మితిమీరిపోతుంది భాగోతం. మీరేం అనరు. ఏదన్నా అంటే నేనో రాక్షసిలాగ కనిపిస్తున్నాను దానికి."

"ఏం అనమంటావు? అంటే... డోంట్ బి సిల్లీ డాడీ! అని ఎన్నిసార్లు తేలిగ్గా కొట్టి పారేసింది. పాతికేళ్ల కూతురిని, ఉద్యోగం చేస్తూ సంపాదిస్తున్నదాన్ని చిన్నపిల్లని కేకలేసినట్టు తిట్టమంటావా, తిడితే ఊరుకుంటుందా? పదేళ్ల పిల్లలే ఎదురు జవాబులు యిస్తున్నారు ఈ రోజుల్లో..."

"ఏమిటో బాయ్‌ఫ్రెండ్స్‌తో మోటారు సైకిళ్లెక్కి తిరగడం, పబ్బులు, పార్టీలు, డ్రింక్స్... ఆడపిల్లలు కూడా యింత బరితెగించిపోతున్నారు. దేనికన్నా ఓ లిమిట్ వుంటుంది" కోపంగా అంది పేపరు విసురుగా పడేస్తూ.

"మనిద్దరం అరుచుకోవడం తప్ప ఏం లాభం? రెండు మూడుసార్లు గట్టిగా చెప్పాం. పట్టించుకుందా, జవాబిచ్చిందా? విననట్టే వెళ్లిపోయింది గదా! ఏం చెయ్యమంటావో నీవే చెప్పు? సరే అనవసరంగా మూడ్ పాడుచేసుకోకు" ఓదార్పుగా అని లోపలికి వెళ్లిపోయాడు.

❖ ❖ ❖

"హాయ్ ఆంటీ, అంకుల్! ఎలా వున్నారు? చాలా రోజులయింది వచ్చి..." కూతురు సాయంత్రం యింటికొచ్చిన గెస్ట్‌లని మర్యాదగా పలకరించి, పరువు నిలబెట్టినందుకు సంతోషించింది జయలక్ష్మి.

ఆదివారాలు ఇంట్లో వుండేదే తక్కువ. సాయంత్రం అసలుండదు. అలాంటిది యింట్లో వుండి, గెస్ట్‌లొస్తే గదిలోంచి వూడపడకుండా తమని యిబ్బంది పెట్టనందుకు సంతోషించి, కూతురి వంక ప్రసన్నంగా చూసింది.

"ఏయ్... చతురా, లుకింగ్ గ్రేట్... ఏమిటెలా వుంది ఉద్యోగం?" చతుర చేయి పట్టుకుని ఆప్యాయంగా పలకరించింది శోభన.

"హౌ ఆర్ యూ బేటా?" రాధాకృష్ణ ఆప్యాయంగా పలకరించి... "సో, నౌ యూ ఆర్ ఎర్నింగ్ అండ్ ఎంజాయింగ్ లైఫ్. మీ నాన్న కంప్లైంట్ చేసేవాడు దీని ఖర్చులు తట్టుకోలేకపోతున్నానని. ఐ థింక్, హి యీజ్ నౌ నౌ రిలీవ్డ్ మాన్..."

"ఎక్కడరా నాయనా, వున్నదంతా ముందే వుంది ఖర్చు. ఇద్దరి పెళ్లిళ్లు అయ్యేసరికి ఐ విల్ బి ఎ పాపర్" మిత్రులిద్దరూ హాస్యాలాడుకుంటూ మాటల్లో దిగారు.

"అయితే చతురా, పప్పన్నం ఎప్పుడు పెడ్తున్నావు?" శోభన హాస్యంగా అడిగింది.

"ఏమిటి ఆంటీ, ఇంకా ఆ పాతకాలం కబుర్లు మానరా?" విసుగ్గా అంది.

"పోనీలే, కొత్త కాలంగా 'పులావ్ అన్నం' ఎప్పుడని అడగనా?" చమత్కరించింది.

"అబ్బ! అదికాదు ఆంటీ, పెళ్లెప్పుడు, పప్పన్నం ఎప్పుడు? అమ్మాయి కనిపిస్తే పెళ్లి గురించి తప్ప ఇంకేం మాటలుండవా అని..."

"బాగుంది, పెళ్లీడు అమ్మాయి యింట్లో వుంటే మరింకేం అడగమంటావు? నీవు చదువుకున్నన్ని రోజులు పెళ్లెప్పుడు అని అడిగానా? చదువయింది, ఉద్యోగం అయింది, యిప్పుడడగాల్సింది మరి అదే గదా!" శోభన వదలకుండా రెట్టించింది.

"అలా అడుగు, ఆడపిల్లకి పెళ్లి చేసి పంపించాలనుకోడం ఏదో వదుల్చుకోడానికి పేరెంట్స్ చేసే పన్నాగం అని దాని ఉద్దేశం. ఎప్పుడు పెళ్లి సంబంధాలు చూద్దామన్నా యిప్పుడు కాదు అంటుంది" జయలక్ష్మి స్నేహితురాలి సపోర్ట్‌తో అవకాశం దొరికిందన్నట్టు అందుకుంది. "పాతికేళ్లు నిండాయి. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడో మరి! మమ్మల్ని చూడనీదు, అది వెతుక్కోదు."

"ఏమిటి, రోడ్లమీద వెతుక్కోమంటావా? వెళ్లే ప్రతి మగాడిని చూసి ఎంచుకోమంటావా?" తల్లి వంక చురచుర చూస్తూ అంది.

"చతురా, అదికాదమ్మా! నీకెవరన్నా నచ్చితే చెప్పు, లేదంటే అమ్మావాళ్లకి ఆ బాధ్యత అప్పచెప్పు. వాళ్లకి తెలీదా నీకేం కావాలో? అంతేగాని, అలా వూరికే ఆలస్యం చేయకు. ఏ వయసులో ఆ ముచ్చట. ఇది కరెక్ట్ ఏజ్ పెళ్లికి, అందుకు తొందరపడతారు పెళ్లికి..." అనునయంగా అంది శోభన.

"ప్లీజ్ ఆంటీ, అమ్మలా మీరూ వూరికే పెళ్లి పెళ్లి అనకండి."

"చతురా, ప్రతి తల్లికి ఆ ఆరాటం వుంటుందమ్మా! పిల్లకి పెళ్లి చేసి బాధ్యత తీర్చుకోవాలని పేరెంట్స్ కోరుకుంటారు."

"బాధ్యత కాదు, భారం అనుకుంటారు. చదువయింది, ఉద్యోగం వచ్చేసింది, పెళ్లి చేసి యింట్లోంచి పంపేసి హాయిగా వుండాలనుకుంటారు. ఏం నాకేమంత వయసయిందని ఒకటే గోల. నాకు నచ్చినవాడు దొరకాలిగా..."

"పోనీ నీకేం కావాలో, ఎలాంటివాడు కావాలో చెప్పు. మేమూ మంచి సంబంధం వుంటే చెపుతాం."

"ఆ, మీరు వెతికేసి, ఇదిగో వీడి చదువు, ఇది ఉద్యోగం, ఇంత జీతం అనేస్తే నాకు నచ్చుతాడా?" వాదనలోకి దిగింది చతుర. "పెళ్లిచూపులంటూ ఓ అరగంట మాట్లాడేస్తే నచ్చిపోతాయా అన్నీ?"

"అలా అన్నామా? ఎవరన్నా నచ్చితే ఇద్దరూ మాట్లాడుకోండి, ఒకరినొకరు తెలుసుకోండి. అప్పుడు చెప్పమన్నాం" జయలక్ష్మి కూతురి వంక చూస్తూ అంది.

"ఆ, నాలుగు రోజులు తిరిగితే అసలు సంగతులు, బిహేవియర్ తెల్సిపోతుందా?"

"నాలుగు రోజులు కాకపోతే నాలుగేళ్లు తిరిగినా, భార్యాభర్తలవందే మైనస్, ప్లస్ పాయింట్లు బైటికి రావు. బాయ్‌ఫ్రెండ్, గర్ల్‌ఫ్రెండ్‌గా వున్నన్ని రోజులు ఒకరినొకరు యింప్రెస్ చేసుకోడానికి ప్రయత్నిస్తారు. పెళ్లయి సంసారం, బాధ్యతలు పైన పడితే అప్పుడసలు స్వభావాలు బైటికి వస్తాయి" జయలక్ష్మి అంది.

"ఎస్, యువర్ మమ్మీ ఈజ్ రైట్ చతురా, మూడుముళ్లు పడి కాపురం మొదలుపెట్టేవరకు అసలు ఎవరు ఏమిటి అన్నవి బైటపడవమ్మా! కాని అన్నాళ్లు పెళ్లి కాకుండా లివింగ్ టుగెదర్ చేస్తాం అంటే ఒప్పుకోడానికి మన సమాజం ఇంకా అంత ఎదగలేదు. అలా తిరిగిన అమ్మాయిని మళ్లీ ఏ మగాడు యిష్టపడడు తెలుసా? ఏదో చదివేస్తున్నాం, ఉద్యోగాలు చేసేస్తున్నాం, మాకేం అనుకున్నా పెళ్లిళ్ల వేళకి సాంప్రదాయాలు, అలవాట్లు, కుటుంబాలు, అమ్మాయిల ప్రవర్తన అన్నీ చూస్తారు. అబ్బాయిలు మాత్రం తక్కువా? తను గర్ల్‌ఫ్రెండ్‌తో తిరగచ్చు కానీ, అమ్మాయి బాయ్‌ఫ్రెండ్‌తో తిరిగితే అలాంటి అమ్మాయితో సరదాగా తిరుగుతాడు కాని, మళ్లీ పెళ్లి అంటే ఆలోచించే స్థాయిలోనే వున్నాం మనం ఇంకా."

"అలా చెప్పు కాస్త దానికి. ఏమిటో అదేం చేసినా, ఎలా తిరిగినా మగపిల్లలు లైను కట్టి నిల్చుని పెళ్లి చేసుకుంటారనుకుంటుంది."

"పోనీ చేసుకోకపోతే, పెళ్లి కాకపోతే ఇంక జీవితమే వుండదా?" నిర్లక్ష్యంగా అంది.

"ఇప్పుడిలాగే మాట్లాడుతారు. సంపాదించుకుంటూ, కేర్‌ఫ్రీగా స్నేహితులతో తిరగడం అదే లైఫ్ అనుకుంటారు. రాను రాను ఆ లైఫ్ విసుగొస్తుంది. స్నేహితులు ఎవరి లైఫ్‌లో వాళ్లు సెటిల్ అవుతారు. రొటీన్ లైఫ్ బోరు కొట్టి మార్పు కావాలనిపిస్తుంది. మీదపడిన వయసు, నచ్చక కొందరు, భావాలు సరిపడక కొందరు, వయసుకి తగ్గవాడు దొరక్క వేసారి, ఆ విసుగు, కోపం, ఆ ఫ్రస్టేషన్ మళ్లీ పేరెంట్స్ మీదే చూపిస్తారు. ఎంతమందిని చూడలేదు ఇలాంటివారిని?"

"సరేలే నా కోపం, తాపం మీమీద చూపించనని బాండు పేపరు మీద రాసిస్తాలే. ఇంక వదిలెయ్ తల్లీ! ఈ పెళ్లిగోల..." సగం హాస్యం, విసుగు, అప్రసన్నత అన్నీ కలిపి చూపిస్తూ అంది.

ఇంట్లో గెస్ట్‌లున్నారు అని కూతురు ఇలా వదిలింది. లేకపోతే ఎలా అరిచేదో జయలక్ష్మికి తెలుసు కనక ఇంక వూరుకొంది. "ఇదిగో ఇదీ వరస శోభా! కోపం, బాధ మిళితమైన స్వరంతో అంది.

"సరేలే, ఓ.కె... చతురా, పెద్దవాళ్లు, పేరెంట్స్ మీ మంచి కోరే, అనుభవంతో చెపుతారమ్మా! అర్థం చేసుకో!" ఇద్దరినీ సముదాయిస్తూ అంది శోభన.

"ఓ.కే. లెటజ్ హేవ్ ఫుడ్..." డ్రింక్స్ పూర్తయి చనువుగా అన్నాడు రాధాకృష్ణ వాళ్ల కబుర్లు, వీళ్ల కబుర్లకి ఫుల్‌స్టాప్ పెడుతూ.

❖ ❖ ❖

వారం తరువాత జయలక్ష్మి కాలేజీనుంచి యింటికి వచ్చేసరికి ఎవరో ఫ్రెండ్‌తో కూర్చుని కబుర్లు చెపుతోంది చతుర. డైనింగ్ టేబుల్ మీద పీజా, కేక్‌లు, కప్పులు, చిప్స్ చెల్లాచెదురుగా వుండడం యిద్దరూ చాలాసేపటినుంచి యింట్లో వున్నట్టు చెప్పకనే చెపుతున్నాయి జయలక్ష్మికి.

"హాయ్ అమ్మా! ఇతను పవన్... నా కొలీగ్" పరిచయం చేసింది.

ఆ అబ్బాయి కుర్చీలోంచి లేచి "నమస్తే ఆంటీ!" అన్నాడు.

మర్యాదకి ఓ నవ్వు నవ్వి "ఏమిటీ ఆఫీస్ లేదా? వెళ్లావు గదా!" అనుమానంగా చూస్తూ అడిగింది.

"వెళ్లా... నిన్న రాత్రి మా బాస్‌కి సీరియస్ కార్ యాక్సిడెంట్ అయిందని, కేర్ హాస్పిటల్లో వున్నాడని అందరం చూడదానికి వెళ్లాం. అందరికీ మూడ్ ఆఫ్ అయింది. సెలవిచ్చేశారు ఆఫీసుకి. ఇక్కడికి వచ్చి లంచ్ ఆర్డర్ చేసి తిన్నాం యిద్దరం" వివరణ ఇచ్చింది చతుర. తల్లి మొహంలో మారుతున్న రంగులు చూసి కూడా చూడనట్టు చాలా తేలిగ్గా అంది.

"ఐసీ, ఎక్స్‌క్యూజ్‌మీ... ఫ్రెష్ అయి వస్తా" లోపలికెళ్లిపోయింది.

బట్టలు మార్చుకు వచ్చేసరికి బయట ఇద్దరూ అతని బైక్ దగ్గర నించుని మాట్లాడుతున్నారు. కూతురు మోటార్ బైకిల్ సీటు మీద బైఠాయించి, ఆ అబ్బాయి ఏదో చెప్తుంటే "ఏయ్, యూర్ షటప్..." అంటూ చనువుగా భుజం మీద చరుస్తూ అంటోంది. చుట్టూ బాల్కనీల్లో చాలామంది వున్నారు. పిల్లలు కింద ఆడుతున్నారు. కొందరు వయసు మళ్లినవారు వాక్ చేస్తున్నారు. అంతా చతుర వంక ఒకసారి చూసి చూపులు తిప్పుకుంటూ వెడుతున్నారు.

'ఇంట్లో యింతసేపు గడిపింది చాల్లేదు కాబోలు, బయట నిలబడి ఆ నవ్వులేమిటి? భుజం మీద చేతులేసేంత చనువేమిటి? నలుగురూ చూస్తున్నారన్న లెక్కలేదు" జయలక్ష్మి కోపం అణుచుకుంటూ వంటింట్లోకి వెళ్లి కాఫీ చేసుకు తెచ్చుకుని బాల్కనీలో కూర్చుంది. తాగుతున్న వేడి కాఫీ ఆమె ఆలోచనలని మరింత వేడెక్కించింది.

మరో పది నిమిషాల తర్వాత లోపలికి వచ్చిన చతురని చురచుర చూస్తూ "అయిందా సాగనంపడం? ఏమిటలా బైకెక్కి కూర్చుని నవ్వులు, మాటలు, అంతా చూస్తున్నారని కూడా లేకుండా..."

"మొదలుపెట్టావా, సెర్మన్స్... ఏమిటి నీ బాధ? ఎవరితో స్నేహం చెయ్యకూడదు, మాట్లాడకూడదు. ఆఫీసు, ఇల్లు తప్ప ఇంకోటి లేకుండా బుద్ధిగా కూర్చోవాలి. అమ్మా, నీ ఆంక్షలు నే పాటించనని తెలిసీ ఎందుకలా రోజూ ఏదో ఒకటి వల్లిస్తావు?"

"ఎందుకంటే నీ తల్లిని కనక, నీ మంచిచెడ్డల బాధ్యత నాది కనక, అలా ఆ అబ్బాయిని యింటికి తీసుకొచ్చి యింతసేపు గడిపింది చాలక, రోడ్డుమీద ఆ మాటలేమిటి?"

"ఓహో! అమ్మాయిలయితే గంటలకొద్దీ మాట్లాడినా ఫరవాలేదన్నమాట! బాయ్‌ఫ్రెండ్స్‌తో కూడదన్నమాట!"

"చాలా తెలివిగా మాట్లాడుతున్నాననుకోకు, యింతకీ ఎవడీ పవన్? ఇదివరకు చూసినట్టు లేదు?" ఆరా తీసింది.

చతుర నిర్లక్ష్యంగా "పవన్ అని చెప్పాగా, మా కొలీగ్..."

"అంటే కొత్తగా చేరాడా? ఇన్నాళ్లు స్నేహం లేదా మరి కొత్త ఫ్రెండా? ఇంటికొచ్చేంత ఫ్రెండ్ అయ్యాడా?"

"నా కొలీగ్. ఇంకో బ్రాంచినుంచి కొత్తగా వచ్చాడు. చాలా ఇనఫర్మేషన్? కులం, గోత్రం, కుటుంబం, జాతకం అన్నీ చెప్పమంటావా? ఇంటికి రావడం తప్పంటే ఇంక తీసుకురాను. ఏ కాఫీ హౌస్‌కో పోతాం. అమ్మా! నీలాంటి చదువుకుని, ఉద్యోగం చేసే తల్లులు కూడా ఇలా మాట్లాడితే వళ్లు మండుతుంది" కోపంగా అంది.

"ఏం చదివినా, ఉద్యోగాలు చేసినా ఆడ మగ తేడాలున్నంతవరకూ ఆ స్నేహాలు ఎక్కడికి దారితీస్తాయో, ఎంత చదివినా ఆడపిల్లలు ఎలా బోల్తా పడతారో చూస్తున్నాం గదా! అందుకే తల్లులు భయపడతారు. ఆ రోజులే కాదు, ఈ రోజులైనా ఆ స్నేహాలు, ప్రేమలు నమ్మి మోసపోయే అమ్మాయిలు ఎక్కువవుతున్నారు కదా, అందుకూ భయం" తనూ అంతే కోపంగా అంది జయలక్ష్మి.

"అంటే మాకు నచ్చినవాడిని చేసుకోవాలంటే మా అభిప్రాయాలు కలిశాయో లేదో చూసుకునే అవకాశం ఆడపిల్లకి ఈనాటికీ ఇవ్వరా పేరెంట్స్? అబ్బాయిలతో స్నేహం చెయ్యకుండా, కలిసి మెలిసి తిరగకపోతే ఒకరి గురించి ఒకరికి ఎలా తెలుస్తుంది?" వాదనకి దిగింది చతుర.

"పదిమందితో స్నేహం చేసి, పదిమందితో కలిసి తిరుగుతాం నచ్చేవాడు దొరికితే చేసుకుంటాం అంటే సమర్థించే స్థాయికింకా యీ సమాజం ఎదగలేదు. ఎంత ఆధునిక కబుర్లు చెప్పినా స్నేహాలు, ప్రేమలకి ఓకే గాని పెళ్లిళ్లకి మాత్రం సాంప్రదాయాలు, అమ్మాయిల ప్రవర్తన అన్నీ చూస్తారు. పెద్దవాళ్లే గాదు నిన్ను చేసుకునేవాడు తను నీతో తిరగవచ్చు కానీ నువ్వు ఇంకొకరితో తిరిగితే ఆ అమ్మాయి నచ్చినవాడిని ఎంచుకుంటూంది అని గొప్ప విశాల హృదయం చూపించి చేసుకుంటాడనుకుంటున్నావా? పదిమందితో స్నేహం చేస్తే 'తిరుగుబోతు' అన్న బిరుదు తగిలించి నీకు దూరం జరుగుతారు. అది మర్చిపోకు."

చతుర వేళాకోళంగా నవ్వి "అమ్మమ్మ కాలం మాటల్లోనే వున్నావు యింకా..."

"అమ్మమ్మల కాలంలో కంటే అమ్మాయిల మీద దౌర్జన్యాలు, అత్యాచారాలు, యాసిడ్ దాడులు, సెల్‌ఫోన్‌లలో ప్రేమాయణాలతో బ్లాక్‌మెయిలింగులూ చేసి అమ్మాయిల బతుకులు నాశనం చేసేవారు ఇప్పుడే ఎక్కువయ్యాయన్నది తెలుసుకో. ఇలా అందరితో తిరిగి నచ్చలేదని వదిలేస్తే అబ్బాయిలు కక్ష సాధింపుతో ఎంత దురాగతాలకి పాల్పడుతున్నారో వింటున్నాం, చూస్తున్నాం కనకే తల్లితండ్రులుగా భయపడతాము.

"అంటే, మీరెవరినో తెచ్చి చేసుకో, చేసుకో అంటే చేసేసుకోవాలా?"

"అలా అనడం లేదు. ఇలా నెలల తరబడి, ఏళ్ల తరబడి పదిమందితో క్లోజ్‌గా తిరిగి నచ్చినవాడిని చేసుకుంటాం అంటే ఎవరూ అంగీకరించరు. చూడు ఆడపిల్ల కాస్త స్మార్ట్‌గా, చదువు, ఉద్యోగం వుంటే అబ్బాయిలు ఆకర్షితులవుతారు. దానికితోడు మీరిచ్చే చనువుతో మరింత దగ్గరవుతారు. అమ్మాయిలతో ఎంజాయ్ చేసేవారే ఎక్కువ. నిజంగా మనసారా ప్రేమించి, ఆ ప్రేమ పెళ్లివరకూ తెచ్చేవారు తక్కువ. ఆడపిల్ల అలా మోసపోకూడదని, పెళ్లయ్యేవరకు అమ్మాయి బాధ్యత తల్లిదండ్రులది కనక ఇంతగా ఆరాటపడతారు. నీకెలా చెపితే అర్థం అవుతుంది? చూడు, ఇలారా..." అంటూ కూతురిని చెయ్యి పట్టి లాగి లేపి "నాతో రా. నీకోటి చూపిస్తే అర్థం చేసుకొంటావేమో! ఈ బెడ్‌రూమ్ బాల్కనీలోంచి చూడు ఎదురుగా ఏం వుంది?"

"ఏం వుంది అక్కడ? ఖాళీస్థలం, గేటు, తాళం... ఏం వుందక్కడ?"

"అవునా! మూడు నెలల క్రితం అక్కడేం వుండేవి? చూసి గుర్తుతెచ్చుకో."

"ఏంటమ్మా, నీ గోల? ఏం వుండేది? ఆ... ఒక టీ బడ్డీ, ఓ చాకలాడు, ఆ వెనకాతల నాలుగైదు గేదెలు కట్టేసి వుండేవి" ఆశ్చర్యంగా అంది తల్లి వంక చూస్తూ.

"అవును గదా! ఆ స్థలం ఒక ఎన్ఆర్ఐది. ఎప్పుడో కొని పడేశాడు. ఆ స్థలం ఖాళీగా, ఎవరూ పట్టించుకోకపోవడంతో ఎవరిష్టం వచ్చినట్టు వాళ్లు ఆక్రమించి కొట్లు, గేదెలు... ఎవరికి దక్కిన స్థలం వాళ్లు ఉపయోగించుకున్నారు. మూడు నెలల క్రితం ఆ స్థలం యజమాని వచ్చి స్థలం ఆక్రమణకి గురయిపోతుందన్న భయంతో ప్రహరీగోడ కట్టి, గేటు పెట్టి, తాళం వేసి, ఆ స్థలం తనదన్న బోర్డు పెట్టాక లోపలికెళ్లే సాహసం ఎవరూ చేయలేదు."

"అంటే, దీనికీ అమ్మాయిలు, అబ్బాయిలు తిరగడానికి ఏం సంబంధం? గోయింగ్ క్రేజీ అమ్మా!"

"ఉండు చెప్పనీ. నీవు మీ నాన్నతోగాని, నాతోగాని వెళ్తుంటే మగపిల్లలు కామెంట్స్, ఈలలు, చౌకబారు నవ్వులు చేసే సాహసం చేస్తారా? పెళ్లయి నీ మొగుడితో వెళుతుంటే పిచ్చివేషాలు వేసే సాహసం చెయ్యరు. అంటే, ఒంటరి అమ్మాయిలనే టార్గెట్ చేసి పిచ్చివేషాలు వేసి దరిచేరే ప్రయత్నం చేస్తారు. ఆ స్థలం ఎవరిది కాదనుకొని ఎవరిష్టం వచ్చినట్లు వాళ్లు ఆక్రమించారు. ఇటు చూడు పక్కింట్లో గులాబీచెట్టు గోడ అవతలకి ఎత్తుగా ఎదిగి విరగబూస్తే రోడ్డు మీదనుంచి ఎవరికందిన పూలు వాళ్లు కోసుకుపోతున్నారు. గేటు తీసి లోపలికి వచ్చి కోసే సాహసం ఎవరోగానీ చెయ్యరు.

అంటే అర్థం ఏమిటి? స్త్రీ 'క్షేత్రం' లాంటిది. అంటే భూమి, పొలం, నేల ఏదన్నా అర్థం... మన భూమి మనం పరిరక్షించుకోవాలంటే ఓ కంచె, ఓ గోడ వుంటేనే ఆ నేలకి భద్రత. లేకపోతే ప్రతివాడు తనదే అన్నట్టు చొరపడతాడు. పెళ్లయ్యేవరకూ తండ్రి, ఆ తరువాత భర్త ఆ భూమికి కాపు వుంటారు. ఆ క్షేత్రం భర్త అనబడేవాడికి అప్పచెప్పేవరకూ తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకుంటే ఆ తరువాత తమ బాధ్యత తీరుతుందనుకుంటారు."

"ఓ గాడ్, ఆడవాళ్లకి భూమితో పోలిక..."

"అవును, ధరిత్రి, నేలతల్లి, క్షమయా ధరిత్రీ... ఇవన్నీ స్త్రీకి పర్యాయపదాలు. భూమిని, తల్లినీ, స్త్రీని 'క్షేత్రం' అంటారందుకే."

"అయితే మగాడేమిటి? అతనికేం పేర్లు లేవా?" ఎకసెక్కంగా అడిగింది.

"మగాడు 'బీజం'. అంటే... ఇప్పుడే నేలలో ఏ బీజం అంటే ఏ విత్తు వేస్తే ఆ చెట్టు మామిడి, జామ, సపోటా, వరి, గోధుమ... ఇలా విత్తువలన పేరు వస్తుంది. భూమి వలన పేరు రాదు. అంటే స్త్రీ క్షేత్రం, పురుషుడు బీజం. నీ నేల అయినంత మాత్రాన ఆ చెట్టుని నీ పేరుతో పిలవరు గదా! విత్తు బట్టి పేరు. అందుకే సంతానానికి తండ్రి యింటిపేరు వస్తుంది, కాని తల్లి యింటి పేరు రాదుగదా! సృష్టిలో స్త్రీ, పురుషులు సమానం అనుకున్నా స్త్రీ కంటే పురుషాధిక్యత వుండడానికి కారణం బీజం వల్ల. అర్థమైందా? ఈ రోజుల్లో ఆడపిల్లలు చదువులు, ఉద్యోగంతో వంటరిగా వుండే పరిస్థితిలో ఆడ మగ స్నేహాలు ఎక్కువయి, పరిచయాలు ఎటో దారితీసి, ప్రేమలతో మోసపోయే ఆడపిల్లలు ఇప్పుడింకా ఎక్కువయ్యారు. అప్పుడయినా, యిప్పుడయినా నష్టపోయేది ఆడపిల్ల అన్న నిజం మర్చిపోకూడదు. అందుకే తల్లితండ్రులకింత ఆరాటం."

"అంటే ఎన్ని వంద ఏళ్లు గడిచినా స్త్రీ ఎంత ఎదిగినా పురుషుడితో సమానమవలేదా?"

"స్త్రీ పురుష శరీర నిర్మాణాలు వేరు. శారీరక ధర్మాలు వేరు. అరిటాకు ముల్లు సామెత ఎప్పటికీ మారదు. సృష్టి మారి శారీరక నిర్మాణాలు మారిస్తే తప్ప మగపిల్లలంత స్వేచ్ఛగా ఆడపిల్లలు ప్రవర్తించలేరు. వాళ్లు తాగుతారు, సిగరెట్లు కాలుస్తారు, ఆడపిల్ల చేస్తే తప్పు తప్పు అంటారు. ఎందుకు? ఆడపిల్లకి ప్రత్యేక నిషేధాలు విధించింది. స్త్రీ పురుష హార్మోన్లు వేరు. అవన్నీ స్త్రీ సహజ ప్రకృతికి సరిపడవు. మాతృత్వానికి, పిల్లలని కని పెంచడానికి అలాంటి అలవాట్లు హాని చేస్తాయి. స్త్రీకి వివాహం రక్షణనిస్తుంది, ఏం జరిగినా చట్టం స్త్రీకి న్యాయం చేస్తుంది. సమాజం, చట్టం స్త్రీకి రక్షణ ఇస్తుందన్నది స్త్రీలు మర్చిపోకూడదు. నేను మేజర్‌ని, సంపాదిస్తున్నా, నా యిష్టం అంటే ఆ విచ్చలవిడితనానికి సమాజం, చట్టం తోడు రావు. అప్పుడు ఎవరి బాధ్యత, బాధ వారిదే! యువతరం అది గుర్తించాలి." కూతురి మొహంలో మారుతున్న రంగులు చూసి, తన మాటలు కొంత అర్థం చేసుకుందని, ఆలోచిస్తుందన్నది అర్థం అయి అంతటితో ఆపేసింది.

❖ ❖ ❖

నెల రోజుల తర్వాత పొద్దుట కాఫీ తాగుతుంటే "డాడీ! పవన్, నేను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాం. మీరొకసారి పవన్ పేరెంట్స్‌ని కలిసి మాట్లాడండి. ఈ రోజు సాయంత్రం పవన్ వస్తాడు. ఏం మాట్లాడుతారో మాట్లాడండి."

చాలా క్యాజువల్‌గా కూతురు అంటుంటే నమ్మలేనట్టు చూశారు సత్యమూర్తి, జయలక్ష్మి.

"నీ 'గీతోపదేశాలు' అమ్మాయిగారి మీద ప్రభావం చూపాయి అనిపిస్తుంది" సత్యమూర్తి నవ్వుతూ అన్నాడు.


'గీతోపదేశం వింటే బాగుపడేవారేగాని చెడిపోయేవారుండరులెండి" జయలక్ష్మి నవ్వుతూ అంది.

**(రంజని కథానికలు, 2017)**

❖❖❖❖❖




❖❖❖❖❖



# పిలిచితే పలుకుతావట

పెయ్యేటి శ్రీదేవి

ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థులందరూ ఎవరికి వారు తాము ఎలాగైనా గెలవాలనే పట్టుదల మీదున్నారు. అందుకు తగిన విధంగా గట్టి ప్రచారం చేయాలనుకున్నారు. ఈసారి సినిమా నటీనటులు కాదు. వాళ్ళ ఆకర్షణశక్తి తగ్గిపోయింది. దేవుడే గనక దిగివస్తే, ఒకవేళ ప్రత్యక్షమవుతే, ఆ దేవుణ్ణి కూడా వదలకుండా ఎన్నికల ప్రచారానికి వాడుకోటానిక్కూడా వెనకాడరు మన రాజకీయ నాయకులు. సరిగ్గా ఇప్పుడు అదే జరగబోతోంది!

అందులోనూ మనకి అనేకమంది దేవుళ్ళున్నారు. వారిలో మహిమలున్నాయి. అసలు మహిమ గలవాడే దేవుడేమో! భక్తుడు ఎటువంటి వాడైనా భక్తితో భగవంతుణ్ణి కొలిస్తే ప్రత్యక్షమవక మానడు. వరాలివ్వకా మానడు. రావణుడు రాక్షసుడే అయినా ఆతడి భక్తికి మెచ్చి శివుడు ప్రత్యక్షమై అడిగిందే తడవుగా అతను కోరిన గొంతెమ్మ కోర్కెలకు వరాలన్నీ ఇవ్వలేదా? అలాగే ప్రహ్లాదుని తండ్రి హిరణ్యకశిపుడు తనకు ఏ విధంగాను మరణం సంభవించకుండా వుండాలని వరం కోరితే ఇవ్వలేదా? ఆ వరాన్ని పొంది అసుర చక్రవర్తులు రాజ్యాధికార దురహంకారాలతో ప్రజల్ని పీడించి, ఏడిపించి నానా బాధలు పెట్టారు. చివరికి పాపఫలితం అనుభవించారు. అందుకే రాక్షసుడైనా, రాజకీయ నాయకుడైనా భగవంతుని దృష్టిలో అందరూ ఒక్కటే. భక్తుడంటే భగవంతుడికి ఎంత ప్రేమ! అందుకే భగవంతుడి కన్నా భక్తుడు ఎంతో గొప్పవాడు.

ఈ కలియుగంలో కూడా దైవలీలలు ఎన్నో జరుగుతున్నాయి. దేవుడు దయామయుడు. భక్తుని మాట కాదనడు. అందుకే రాజకీయ నాయకులందరూ తమ తమ ఇష్టదైవాలను ఎంతో భక్తిగా ప్రార్థిస్తున్నారు. అందరికీ ఒకటే ఆలోచన. ఎన్నికల్లో ఏమైనా సరే గెలవాలని, గెలిపించమని భగవంతునికి తీవ్రంగా పూజలు చేస్తున్నారు.

రాఘవయ్య తన ఇష్టదైవమైన శ్రీరామచంద్రునికి భక్తిగా పూజ చేసి, హారతిచ్చి, కళ్ళు మూసుకుని తన కోరిక విన్నవించుకున్నాడు. ఒక పక్క తనకి మాత్రమే ఈ ఆలోచన వచ్చిందనుకుని మనసులో మురిసిపోతూ తన గెలుపు ఖాయం అనుకున్నాడు.

'భక్తా! ఏమి నీ కోరిక?' అంటూ శ్రీరామచంద్రుడు తన భక్తుణ్ణి అడిగాడు. రాఘవయ్య ఆనందంతో తన కళ్ళ ముందు ప్రత్యక్షమైన సాక్షాత్తూ శ్రీరామచంద్రుని స్తుతించి తన కోరిక తెలియజేసాడు.

'శ్రీరామచంద్రప్రభూ! ఈ ఎన్నికల్లో నేను గెలిచి తీరాలి. నువ్వు నా తరపున ప్రచారం చెయ్యి స్వామీ. నీకు వచ్చే శ్రీరామనవమికి భద్రాచలంలో కల్యాణం జరిపిస్తాను.' అన్నాడు.

'కల్యాణం అనగానే రామచంద్రుడు పొంగిపోయి అడిగిందే తడవుగా దేవలోకం నుంచి భూలోకానికి దిగిరాక తప్పలేదు. కరుణాసముద్రుడైన ఆ శ్రీరామచంద్రుడు తన భక్తుని తరపున ఎన్నికల ప్రచారం ప్రారంభించాడు.

సరిగ్గా రాఘవయ్యకి వచ్చిన ఆలోచనే మిగతా పార్టీల అభ్యర్థులందరికీ వచ్చింది. అందరూ తమ తమ ఇష్టదైవాలను భక్తిశ్రద్ధలతో ప్రార్థించి ప్రత్యక్షం చేయించుకుని ఎన్నికల ప్రచారానికి ఆహ్వానించారు.

దేవుళ్ళందరూ భూలోకానికి దిగివచ్చారు. రాముడు, కృష్ణుడు, ఆంజనేయుడు, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి, శివుడు, విష్ణువు అందరి రాకతో భూలోకం దేవలోకంగా మారింది. ఎక్కడ చూసినా దేవుళ్ళు ప్రచారరథాల మీద తమ భక్తుల తరఫున ఎన్నికల ప్రచారం చేస్తున్నారు.

రాఘవయ్య ప్రత్యర్థి అయిన అంజయ్య ఇష్టదైవమైన హనుమంతుడి ఎన్నికల ప్రచారం బాగా జోరుగా సాగుతోంది.

ఎదురుగా శ్రీరామచంద్రుని రథం వస్తోంది. తన స్వామిని చూడగానే కంగారుగా రథం దిగాడు హనుమంతుడు.

'రామచంద్రా! నువ్వూ ప్రచారం చేస్తున్నావా? ఐతే నీ అభ్యర్థి ప్రత్యర్థి తరఫునా నేను ప్రచారం సాగిస్తున్నది? అంటే నీతోనే పోరు సాగిస్తున్నానా స్వామీ? వీల్లేదు. మళ్ళీ రామాంజనేయ యుద్ధం జరగడానికి వీల్లేదు. అపరాధం! అపరాధం!! నన్ను మన్నించు స్వామీ! ఎప్పటికీ నేను నీ భక్తుడనే. ఏదో నా భక్తుడు కోరగానే ప్రచారం చేస్తానని వచ్చాను. నీకు వ్యతిరేకంగా నేనీ ప్రచారం చేయలేను. అందుకే నేను విరమించుకుంటున్నాను.'

'హనుమా! పొరబాటు పడుతున్నావు నాయనా! నువ్వు నాకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నానని ఎందుకనుకుంటున్నావు? నేను నా భక్తుని కోరిక తీర్చటానికి వచ్చాను. అలాగే నువ్వూ నీ భక్తుని కోరిక తీర్చడం నీ ధర్మం, కర్తవ్యం. కర్తవ్యాన్ని మరువకు. నీ ధర్మం నీవు నిర్వర్తించు. ఇందులో నీమీద నాకేమీ కోపం లేదు. నువ్వు ఎప్పటికీ నా ప్రియ భక్తుడివే. వెళ్ళు. వెళ్ళి ప్రచారం చెయ్యి.' అన్నాడు శ్రీరాముడు.

దేవుళ్ళందరూ ప్రచారం చేస్తుంటే జనం వింతగా చూస్తున్నారు.

'సినిమావోళ్ళు దేముళ్ళ ఏసాలేసుకుని ఎన్నికల ప్రచారం చేస్తున్నార్రోయ్! పైగా ఆల్లు నిజం దేముళ్ళని పరాచికాలాడుతున్నారు. మనం అంత ఎర్రిబాగులాళ్ళలా అగుపిస్తున్నామా ఈ నాయకులకి?'

జనం అనుకునే మాటలు.

'పావనా - పవనసూనా! నను కావరా ||

దశరథ తనయుని సేవకు నోచిన
ధీశాలీ నను కరుణించవా - కరుణించవా ||

ఎక్కడినించో ఆంజనేయస్వామిని స్తుతిస్తూ శ్రావ్యంగా వినపడుతోంది పాట. వెంటనే ప్రచారం మధ్యలో ఆపి హనుమంతుడు ఆ పాట ఏ ఇంట్లోంచి వస్తోందో, ఆ భక్తురాలింటికి వెళ్ళాడు. ఆ భక్తురాలు

ఆంజనేయస్వామికి ఆకుపూజ చేసి, పళ్ళెం నిండా అప్పాలు నివేదన చేసి, హారతిచ్చి భక్తితో కనులు మూసుకుని ఇంకా పాడుతూనే వుంది.

'ఆంజనేయస్వామి అలసిపోయి మంచి ఆకలి మీదున్నాడేమో, అప్పాలన్నీ సుష్టుగా ఆరగించి, అక్కడే కాలు మీద కాలు వేసుకుని శయనించి, తీరిగ్గా తమలపాకులు నములుతున్నాడు. ఈలోగా పాట పూర్తి చేసి భక్తురాలు కనులు తెరిచి చూసేసరికి ఎదురుగా తమలపాకులు నములుతున్న ఆంజనేయస్వామిని చూసి కోపంతో, 'ఎవరయ్యా నువ్వు? పళ్ళెంలో నా స్వామికి నివేదన చేసిన అప్పాలన్నీ తినేసావు? పైగా ఆంజనేయస్వామి వేషంలో వచ్చావు?'

'అమ్మా! నేనమ్మా. నిజంగా నీ ఇష్టదైవమైన ఆంజనేయస్వామినేనమ్మా. నాది వేషం కాదు తల్లీ.'

'చాల్లాలు ఊరుకోవయ్యా! ముప్ఫై సంవత్సరాలుగా నా స్వామిని పూజిస్తున్నాను. ఉపవాసం వుండి ప్రతిసారీ అప్పాలు నైవేద్యం పెడుతున్నాను. ఎప్పుడూ ఇలా జరగలేదు. ఈ రోజునే నిజంగా ఆంజనేయస్వామినంటూ వేషం వేసుకుని, డబ్బు కోసం ఎన్నికల ప్రచారం చేస్తూ మధ్యలో నా ఇంట్లో జొరబడి అప్పాలన్నీ తినేస్తావా?'

'అమ్మా, నన్ను నమ్ము తల్లీ! నేను నిజంగా ఆంజనేయుణ్ణేనమ్మా.'

'ఏమిటయ్యా హనుమా! ఎన్నికల ప్రచారం మధ్యలో ఆపుచేసి ఇక్కడికొచ్చి అప్పాలు తింటూ కూచున్నావా? నా తరపున ప్రచారం చేసి నన్ను గెలిపించవయ్యా అంటే, నీ భక్తి పాట వినగానే ఇలా పారిపోతావా మధ్యలో? ముందర ప్రచారం పూర్తి చెయ్యి.' అంటూ అంజయ్య అనబడే అభ్యర్థి హనుమంతుణ్ణి చెయ్యి పట్టుకు లాక్కెళ్ళాడు.

'సీతారాముల కల్యాణము చూతము రారండి...శ్రీ సీతారాముల కల్యాణం చూతము రారండి.....చూచు వారలకు చూడ ముచ్చటట.....పుణ్యపురుషులకు ముక్తిప్రదమట.......' సీతారాముల కల్యాణం పాటలు దేవాలయాల్లోను, ప్రతి ఇంట వీనుల విందుగా వినిపిస్తున్నాయి. ఆ రోజు శ్రీరామనవమి. ఈ రోజు తన పెళ్ళిరోజు కదా అని గుర్తొచ్చి ఎవరో భక్తులు కల్యాణం చేయిస్తుంటే పెళ్ళికొడుకు హోదాలో రామాలయానికి వెళ్ళాడు ఆ శ్రీరామచంద్రుడు. పెళ్ళికి అంతా సిద్ధం చేస్తున్నారు. సీతారాముల కల్యాణం చూడటానికి అందరూ వస్తున్నారు. ఆడవాళ్ళ పట్టుచీరల రెపరెపలతో దేవాలయ ప్రాంగణం కళకళలాడుతోంది. వివాహం చేయించే దంపతులు పట్టు వస్త్రాలు ధరించి కూచున్నారు. భక్తులతో కిటకిట లాడుతోంది ఆలయ ప్రాంగణం. అర్చకులు పెళ్ళి మంత్రాలు చదువుతున్నారు. సూత్రధారణ జరుగుతోంది. సీతమ్మతల్లి సిగ్గులొలకబోస్తూ తలొంచుకుని కూచుంది. మైకులో వ్యాఖ్యానం వీనులవిందుగా చెబుతున్నారెవరో. ఆ సీతారాములు ముత్యాల తలంబ్రాలు పోసుకుంటున్నారు. రామచంద్రుడు నీలమేఘ శ్యాముడు కదా! అందుకే ఆ నీలమేఘశ్యాముని మీద పడిన ముత్యాల తలంబ్రాలు నీలిరంగులోకి మారాయి. భక్తులందరూ తన్మయులై చూస్తున్నారు. భద్రాచలంలో కల్యాణం గుర్తుకు తెస్తోంది. అంత బాగా జరిపించారు. ఈలోగా పానకం, వడపప్పు, పులిహోర, దద్ధోజనం నైవేద్యానికి తీసుకు రమ్మన్నారు. కాని ప్రచారానికి దిగి వచ్చిన ఆ శ్రీరామచంద్రుడు అవన్నీ ఎప్పుడో ఆరగించాడు. పానకం గుండిగలు, పులిహోర పళ్ళాలు అన్నీ ఖాళీ! అవన్నీ ఎలా మాయమయాయో ఎవరికీ అర్థం కాలేదు. ఇదిలా వుండగా, ఈలోగా సీతాదేవి పెళ్ళిపూటా తన స్వామి శ్రీరామచంద్రుడు కనిపించలేదని అన్ని దేవాలయాలూ తిరుగుతోంది. 'ఏమండీ, నా స్వామిని చూసారా? ఇవాళ మా పెళ్ళి రోజు. ఏదో ప్రచారం సాగిస్తానని వెళ్ళారు.

పెళ్ళిరోజన్నా నా స్వామి రావాలిగా! మీరేమన్నా చూస్తే కొంచెం రమ్మని చెప్పరూ?' అంటూ కనబడ్డ వాళ్ళందర్నీ అడుగుతోంది ఆ సీతమ్మతల్లి. ఆమెని వింతగా చూస్తున్నారు అంతా.

ఈలోగా శ్రీరామచంద్రుడు ఎన్నికల ప్రచారం మధ్యలో వెళిపోవడంతో ఎన్నికల్లో అభ్యర్థిగా నిలిచిన రాఘవయ్య తన ప్రత్యర్థి అయిన అంజయ్య తరపున ప్రచారం చేస్తున్న హనుమంతుణ్ణి శరణుజొచ్చాడు. 'స్వామీ! నువ్వు ఎలాగూ రామచంద్రుడి భక్తుడివే గనక నా తరపున కూడా ప్రచారం చేసి నన్ను గెలిపించు. నీకు ఆకుపూజ చేసి అప్పాలు నైవేద్యం పెడతాను.'

భక్తుని మాట కాదనలేక అప్పాలు, ఆకుపూజ అనగానే హనుమంతుడు పొంగిపోయి రాఘవయ్య తరపున కూడా ప్రచారం చేస్తున్నాడు. తన స్వామిని వెతుక్కుంటూ వస్తున్న సీతాదేవికి హనుమంతుని చూడగానే ధైర్యం వచ్చి అడిగింది.

'హనుమా! ఇవాళ మా పెళ్ళిరోజు. నా స్వామి ఏదో ఎన్నికల ప్రచారం చేయాలంటూ భూలోకానికి వచ్చాడు. నా స్వామిని నువ్వేమన్నా చూసావా నాయనా?'

'అమ్మా, సీతమ్మా! నీకెప్పుడూ కష్టాలేనా తల్లీ? నువ్వేం బాధపడకు తల్లీ. క్షణంలో నీ స్వామి ఎక్కడున్నా వెతికి తెస్తాను.' అంటూ హనుమంతుడు ప్రచారం ఆపి ఒక్క ఉదుటున రామచంద్రుని వెదకటానికి ఆకాశమార్గం మీదుగా వెళుతున్నాడు.

ఒక చోట శ్రీకృష్ణులవారి ప్రచారం, మరోచోట శివుడు ఇలా దేవుళ్ళందరూ ప్రచారం చేస్తుంటే భూలోకంలా లేదు. దైవలోకంలో కూడా రాజకీయాలు చోటు చేసుకుని దేవుళ్ళలో కూడా గొడవలు, కక్షలు, కార్పణ్యాలు ఏర్పడ్డాయా అనిపిస్తోంది. జనం విస్తుపోతున్నారు.

'సినిమావాళ్ళు దేముళ్ళ వేషాలేసుకుని ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ రాజకీయ నాయకులు వాళ్ళు చేసే మంచి పనులు ఎటూ లేవు. నెగ్గడం కోసం నానా గడ్డీ తింటూ సినిమావాళ్ళకి దేముళ్ళ వేషాలేసి వాళ్ళ పరువు కూడా తీస్తున్నారు. పాపం కూడాను! నయం, దేముళ్ళే గనక నిజంగా దిగివస్తే వాళ్ళని కూడా ఎన్నికల ప్రచారానికే వాడుకునే వారు ఈ నాయకులు. అసలు నీతిగా, మంచిగా పరిపాలిస్తే అడ్డదార్లు తొక్కుతూ, ఎగస్పార్టీ వాళ్ళని తిడుతూ, బాబూ మాకే ఓటెయ్యండి అంటూ అడుక్కోవాల్సిన పనే వుండదు. కాని 'నీతి' అన్న పదానికి అర్థం తెలిస్తేగా! కలికాలం....కలికాలం.....' జనం అనుకునే మాటలు.

'ఆహా....హా....హా....! అబ్బ! అహహహహా....హా....హా....ఈ హిహిహి....'

'ఏమిటమ్మా? నీలో నువ్వే అంత పగలబడి నవ్వుతున్నావు? కొంచెం నాకూ చెప్పు. నేనూ నవ్వుతాను.'

'కాదు నాన్నా! ఇప్పుడు ఎన్నికల ప్రచారం జరుగుతోంది కదా! ఇన్నాళ్ళూ సినిమా స్టార్లని ఎన్నికల ప్రచారానికి వాడుకున్నారు ఈ రాజకీయ నాయకులు. వాళ్ళ ఆకర్షణశక్తి తగ్గిపోతే అప్పుడేం చేస్తారు? నిజంగా దేవుళ్ళే గనక ప్రత్యక్షమయితే వాళ్ళని కూడా ప్రచారం చేయమని దేముళ్ళ చేత కూడా ప్రచారం చేయించుకుంటారు నాన్నా వీళ్ళు. నిజంగా అలా జరిగితే ఎలా వుంటుందో అని ఊహించుకుని నవ్వొచ్చింది నాన్నా.' అంది తండ్రితో పద్నాలుగేళ్ళ కూతురు శాంతి.

'చాలా బాగుందమ్మా నీ ఆలోచన. దీని మీద కూడా ఓ చక్కని కథ రాయి.'

'అబ్బ, శ్రీరామచంద్రా!' ఉన్నట్టుండి కాలు మడత పడి నెప్పి చేసి బాధతో అలవాటుగా శ్రీరామచంద్రుని తలుచుకుంది శాంతి.

'ఏమ్మా పిలిచావా? ఏమి నీ కోరిక?' అన్నాడు శ్రీరామచంద్రుడు ప్రత్యక్షమై. శాంతికి నోట మాట రాక పిలిచేతేనే పలికిన దేవుణ్ణి చూసి తెల్లమొహంతో చూస్తూ వుండిపోయింది!

రేడియోలో శ్రీరంగం గోపాలరత్నం పాడిన పాట శ్రావ్యంగా వినిపిస్తోంది.

'ఒక పిలుపులో 'పిలిచితే పలుకుతావట'...నా పలుకులో కులుకుతావట....ఆపద మొక్కుల స్వామీ నీ పథములె మా పెన్నిధి....'

-------------

(ఆదివారం దిన పత్రిక 15-11-1998 ఆదివారం అనుబంధంలో ప్రచురితము)

Written by: Smt.Peyyeti Sridevi,
B-44, D.K. Enclave,
Miyapur,
Hyderabad-500049
Ph:23042400

******************

❖❖❖❖❖




❖❖❖❖❖



తెలుగు అసోసియేషన్ సిడ్నీ
www.sydneytelugu.org
www.facebook.com/sydneytelugu
SIRI SAMPADA
SYDNEY TELUGU ASSOCIATION INC., AND SIRI SAMPADA
PRESENTS
వికారి నామ సంవత్సరం
ఉగాది సంబరాలు 2019
14TH APRIL 2019 SUNDAY, 3:00PM - 9.00PM
Roselea Community Centre, 645-671 Pennant Hills Rd, Beecroft NSW 2119
GUESTS
Speech by Sri. Chandrabose lyricist
Songs by Srmt. Gopika Poornima Singer
Songs by Sri. Mallikarjun Singer
Songs by Sri. Parthasarathy Singer and Music Director
TICKET FARES
(Includes dinner)
Book your tickets online at sydneytelugu.org
VIP $50
ADULT $20
CHILD $10
LIFE MEMBER $15
Celebrate this event with...YOUR FAMILY & FRIENDS
SUPPORTED BY
Multicultural NSW
THANKS TO OUR PROUD SPONSORS
WestConnex
Faster. Safer. More reliable.
CENTRAL EQUITY
Apex Dental Centre
WESTMEAD DOCTORS
VINS Taxation Services
TaxNET
Venkat Kantpudi, Mortgage Broker & Tax Agent Mobile: 0421374365
SoftLabs Demands Delivered
Rainbow Dental Practice @ sydney olympic park Dr. Shalini Sunkara Call: 02 8021 5285
INDAUS IMMIGRATION Home to all your migration needs...
Swagath Biryani House
Paradise
Belhaven Manor
Belicious
Mirch Masala Indian Cuisine
lolu ginger
ARA VAULTS
Designed by DSLRcrew - 0403226300
For sponsorships, stalls at the venue , contact EC members
Contact: Madhu Byreddy 0425209397 | Ramesh Manne 0401507409 | Murthy Voleti 0402137475
| N Rao Peddada 0456226000 | Hari Kolluri 0425291032 | Mohan Parasu 0419219526
SATEESH BV RAJU (PRESIDENT) | MOBILE: 0408 469 758 | EMAIL: president@sydneytelugu.org

# SIRI SAMPADA'S

## TELUGU VOICE OF AUSTRALIA

Siri Sampada Coming to Sydney

**On 14th APRIL 2019**

## WHY INVEST WITH US ?

Duplex villas starting at just ₹34.99lakhs

Located right next to a 1000 acre Green Special Economic Zone On Hyderabad - Bangalore NH 44

Assured monthly returns Upto ₹15000 a month




**+91 98854 54012 - +91 9908502222**

SIRI SAMPADA

Trust . Innovation . Tradition

www.sirisampada.com

In Association With

Telugu Association Sydney

**Be proud and be confident about our Vedic culture. We talk lot about our past, but we need to pull forward our great past and adopt the changes for today and future. To do that we need to build a confident, organised, united and active society in helping to bring the glorious past Vedic society of the planet.**

**Encourage and welcome anyone to be part of Vedic culture, share and enjoy the peace out of it.**

## For this Ugadi have an aim to be happy, confident, organised, united and active member of the Vedic society.

**Family Members**
Padmaja Yellamaraju
Sivani Yellamaraju
Arini Yellamaraju
Sritha Yellamaraju

**Parents:**
Ramakrishnama Raju Yellamaraju
Sampurnamma Yellamaraju

**Brothers:**
Narasimha Kumar Raju and family
Ravi Varma and family

ఉగాది శుభాకాంక్షలు

**WISHING YOU ALL A HAPPY UGADI**

Dr. Jagannadha Raju Yellamaraju

Director and Principle GP

Raju Medical Trust Pty Ltd

Family Care GP
We Care



## సిడ్నీ తెలుగు అసోసియేషన్ ద్వారా ఉగాది సంబరాలకు విచ్చేస్తున్న మన తెలుగు వెలుగులు

## సినీగీత రచయిత చంద్రబోస్



తెలుగుభాషకు చంద్రబోస్ గారి సాహిత్యం ఒక తీయదనం.వారి పద సౌందర్యంతో మరిన్ని సొగసులు ఆ పాటకు చేకూరుతాయి అనటంలో సందేహం లేదు. ఇంజనీరింగ్ లో పట్టా పుచ్చుకుని, చిన్నతనం నుంచీ పాటలపై అలవరచుకున్న అభిరుచి వారిని మనకు గీతరచయితగా, తెలుగు వారికి వెలుగుకిరణంగా అందించింది. వారు రాసిన మొదటి పాటతోనే అందరినీ ఆకట్టుకున్నారు ఆ పాట ***మంచుకొండల్లోన చంద్రమా***......

వారు ఇంతవరకు 810 చిత్రాలకుగాను 3300 పాటలను అందించారు.

ఆయన పాటలకు ఆభరణాలుగా చేరిన అవార్డ్లు

2002 రాష్ట్ర ప్రభుత్వ నంది – 'నీ నవ్వుల తెల్లదనాన్ని'- 'ఆది' చిత్రం

2004 రాష్ట్ర ప్రభుత్వ నంది – 'చీకటితో వెలుగే చెప్పెను నేనున్నానని' - 'నేనున్నాను' చిత్రం

2001 ఆత్రేయ మనస్విని పురస్కారం- 'ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము' – 'స్టూడెంట్ నెం 1' చిత్రం

2001 భరతముని పురస్కారం – 'దేశమంటే మతం కాదోయ్'- 'ఝుమ్మందినాదం' చిత్రం

ఇంకా మగధీర చిత్రంలో-

పంచధార బొమ్మ గీతానికి ఆత్రేయ స్మారక పురస్కారం 2సార్లుశ్రీశ్రీ స్మారక పురస్కారం దాశరథి స్మారక పురస్కారం ఆరుద్ర

స్మారక పురస్కారం సి నా రె అభినందన పురస్కారం న్యూయార్క్ తెలుగు సంస్థ పురస్కారంప్రత్యేకమైన విషయాలు 'చంద్రబోసు సినీ సాహిత్యం ఒక పరిశీలన' అనే అంశంపై తిరుపతి కళాశాల అధ్యాపకులు మునికృష్ణారెడ్డి గారు వేంకటేశ్వరవిశ్వవిద్యాలయానికి లఘు సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించి డాక్టరేట్ పొందారు వికీపిడియా నిర్వహించిన సర్వేలో భారతదేశంలోని గీతరచయితలలోజాతీయస్థాయిలో 17వ స్థానాన్ని తెలుగులో 1వ స్థానాన్నిచంద్రబోసు గారు పొందారు

అమెరికా లోని తెలుగు సంస్థ NATA కు brand ambassador గా 4 సంవత్సరములు వ్యవహరించారు.ఆంధ్ర విశ్వవిద్యాలయము వారు కళాప్రపూర్ణ గౌరవ డాక్టరేట్ ను ప్రకటించారు

చంద్రబోస్ గారు చాలా వైవిధ్యమైన పాటలు మనకు అందించారు. వాటిలో ఉదాహరణకు –

- **స్ఫూర్తిదాయకమైన పాటలు:** బడ్జెట్ పద్మనాభం చిత్రంలోని 'ఎవరేమి అనుకున్నా నువ్వుండే రాజ్యాన' అనే పాట మొదటి స్ఫూర్తిదాయక పాట. ఓమారియా ఓమారియా (చూడాలనివుంది), కొడితే కొట్టాలిరా సిక్స్ కొట్టాలి (ఠాగూర్), నవ్వేవాళ్లు నవ్వని ఏడ్చేవాళ్లు ఏడ్వనీ (చెన్నకేశవరెడ్డి), లక్కీ లక్కీ ఎంతెంతో లక్కీ (డాడీ), చీకటితో వెలుగే చెప్పెను నేనున్నానని (నేనున్నాను), ఇంతే ఇంతింతే మరియు లేలేలే ఇవ్వాళే లే (గుడుంబా శంకర్), అభిమాని లేనిదే హీరోలు లేరులే
- **స్నేహానికి అర్థంచెప్పే పాటలు:** ట్రెండు మారినా ఫ్రెండ్ మారడు (ఉన్నది ఒకటే జిందగీ), ఎగిరే ఎగిరే (కొంచెం ఇష్టం కొంచెం కష్టం)
- **తల్లిదండ్రుల లాలిత్యం, బంధాలు, అనుబంధాలు తెలియచెప్పే పాటలు:** పెదవే పలికిన మాటల్లోనే (నాని), లాలి లాలి జోలాలి (ఢమరుకం), కనిపెంచిన మా అమ్మకే అమ్మయ్యానుగా (మనం), చీరలోని గొప్పదనం (పల్లకిలో పెళ్లికూతురు)
- **అన్నాచెల్లెలి పాటలు**: మరుమల్లి జాబిల్లి (లక్ష్మీనరసింహా), అన్నయ్య అన్నాంటే (అన్నవరం)
- **ప్రేమ, యుగళ గీతాలు:** నీ నవ్వుల తెల్లదనాన్ని నాగమల్లి (ఆది), కలలోనైన కలగనలేదే నువ్వొస్తావని (నువ్వొస్తావని), నువు చూడూ చూడకపో (ఒకటో నెంబర్ కుర్రాడు), నువ్వే నా శ్వాస (ఒకరికొకరు), పోయే పోయే లవ్వే పోయే (ఆర్య2), పంచదార బొమ్మాబొమ్మా (మగధీర)
- **కళాశాల పాటలు**: ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి (స్టూడెంట్ నెంబర్ వన్)
- **దేవుని పాటలు**: జైజై గణేషా (జై చిరంజీవా)
- **తెలుగు భాషపై పాటలు:** తెలుగంటే గోంగూర (సుబ్రమణ్యం ఫర్ సేల్), తెలుగు భాష తియ్యదనం తెలుగు భాష గొప్పతనం తెలుసుకున్నవాళ్లకి తెలుగే ఒక మూలధనం
- **బ్రాండ్ల పేరుతో:** 'చీరలోని గొప్పదనం' (పల్లకిలో పెళ్లికూతురు), షాప్ బోర్డు పేర్లతో 'గంగా ఏసి వాటర్' (స్టై), టెలిఫోన్ డైరెక్టరీతో 'ఎక్కడున్నావమ్మా' (ఒకరికొకరు), సెల్ ఫోన్ నెంబర్లతో 'నీది 98490 నాది 98480' (ఒకటో నెంబర్ కుర్రాడు), డబ్బుల గురించి 'రెలుబండిని నడిపేది' (నువ్వొస్తావని), నవ్వు గురించి 'ఒకచిన్ని నవ్వేనవ్వి యుద్దాలేన్నో ఆపొచ్చు' (అశోక్), అమ్మాయి పేర్లతో 'నాపేరు చెప్పుకోండి' (పల్లకిలో పెళ్లికూతురు), దేవున్నే పిలిచావంటే రాడురాడు ఎంతో బిజీ (లక్ష్మీనరసింహా), జ్ఞాపకాలపై 'గుర్తుకొస్తున్నాయి' (నా ఆటోగ్రాఫ్), భార్యపై 'సమయానికి తగు సేవలు' (సీతయ్య)

**మొదటిసారిగా ఆస్ట్రేలియా సిడ్నీ నగరానికి విచ్చేస్తున్న కవిచంద్రులు చంద్రబోస్ గారికి తెలుగువారి తరపున సిడ్నీ వాహిని ఘన స్వాగతం పలుకుతోంది.**

మనతెలుగుభాష గొప్పతనాన్ని, మాధుర్యాన్ని చాటిచెప్పే ఈ పాట అక్షర లక్షలు విలువ చేస్తుంది.

తెలుగు భాష తియ్యదనం తెలుగు భాష గొప్పతనం

తెలుసుకున్న వాళ్లకి తెలుగే ఒక మూలధనం

తల్లిదండ్రి నేర్పినట్టి మాతృభాషరా

తెలుగు మరచిపోతే వాళ్లని నువు మరచినట్టురా

ఇది మరువబోకురా

చరణం 1:

అమ్మా అన్న పిలుపులోన అనురాగం ధ్వనిస్తుంది

నాన్నా అన్న పదములోన అభిమానం జనిస్తుంది

మమ్మీడాడీలోన ఆ మాధుర్యం ఎక్కడుందీ

మామ అన్న మాట మనసు లోతుల్లో నిలుస్తుంది

అక్కా అంటే చాలు మనకు ఆదరణే లభిస్తుంది

ఆంటీ అంకుల్లోన ఆ ఆప్యాయత ఎక్కడుందీ

పరభాషా జ్ఞానాన్ని సంపాదించు

కానీ నీ భాషలోనే నువ్వు సంభాషించు

తల్లిదండ్రి నేర్పినట్టి మాతృభాషరా

తెలుగు మాట్లాడి నువ్వు వాళ్ల రుణం తీర్చరా

చరణం 2:

కొమ్మల్లోన పక్షులన్ని తమ కూతను మార్చుకోవు

భూమిపైన ప్రాణులన్ని తమ భాషను మరువలేవు

మనుషులమై మనభాషకు ముసుగును తగిలిస్తున్నాము

ప్రపంచాన మేధావులు మన పలుకులు మెచ్చినారు

పొరుగు రాష్ట్ర కవులు కూడ తెలుగును తెగ పొగిడినారు

ఆంధ్రులమై మనభాషకు అన్యాయం చేస్తున్నాము

అభివృద్ధికి ఉండాలి నింగే హద్దు

అది భాషా ఆచారాలను మింగెయ్యొద్దు

తల్లిదండ్రి నేర్పినట్టి మాతృభాషరా

ఉగ్గుపాల భాష పలికేందుకు సిగ్గుపడకురా... వెనక్కి తగ్గమాకురా

||తెలుగు||

మమ్మీడాడీ అన్న మాట మరుద్దామురా

అమ్మానాన్నా అంటూ నేటి నుండి పిలుద్దామురా ప్రతిజ్ఞ పూనుదామురా

https://www.youtube.com/watch?v=tQojPgawmpU

**పాడుతాతీయగా కార్యక్రమం ద్వారానే పరిచయమైన ఈ విశిష్ట గాయనీగాయకుల గురించి క్లుప్తంగా కొన్ని విశేషాలు**

## సుస్వరాల గాయకుడు పార్థు నేమాని



**ఈ టివి లో శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం గారు నిర్వహించిన 'పాడుతా తీయగా' మొట్టమొదట సిరీస్ లో విజేతగా నిలిచారు.**

ఈటీవి పాడుతా తీయగా, జీ టీవి సరిగమపా మరియు మా టీవి రియలిటీ షోస్ సెలెక్షన్ పానెల్ లో ఉన్నారు.

దాదాపు 150 కి పైగా సినిమాలలో అగ్ర కథానాయకులకు పాటలు పాడారు.

4000 భక్తి పాటలు, బాపుగారు అందించిన బుల్లితెర భాగవతం సీరియల్ పాటలు పాడారు.

కళాతపస్వి కె. విశ్వనాథ్ గారి జీవితచరిత్ర కు బుల్లితెరలో హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు.

సంగీత దర్శకత్వం 4 సినిమాలకు మరియు 50 భక్తి ఆల్బమ్స్ కి చేపట్టారు.

అమెరికా, యూరోప్, ఆస్ట్రేలియా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలలో బాలుగారి బృందంతో కలిసి కాన్సర్ట్స్ ఇచ్చారు.

మొట్టమొదటి తెలుగు గాయకుడు ఆఫ్రికా మరియు నైజీరియా దేశాలకు పర్యటించి తన గాన మాధుర్యంతో అక్కడ ప్రజలను కూడా ఆకట్టుకున్నారు.

స్వంతంగా కీర్తన డిజిటల్ స్టూడియో హైదరాబాద్ లో స్థాపించారు.

కీర్తన అకాడమీ పేరుతో ఔత్సాహిక గాయకులకు శిక్షణను ఇస్తున్నారు.

వాగ్గేయకారులు శ్రీ తూములూరి నరసింహదాసు గారి కీర్తనలపై ఈటీవి లో పార్థసారధిగారు నిర్వహించే షో అందరినీ అలరిస్తోంది.

ఆ మధురగాయకునికి అభినందనలతో ఆహ్వానం పలుకుతున్నాము. వారు ఆలపించిన ఈ శివ భక్తిగీతం ఈ లింకు ద్వారా వినండి.

https://www.youtube.com/watch?v=vFGZpfQqh6E

❖❖❖❖❖

## మధురగాయకుడు మల్లిఖార్జున్



బాలు గారు నిర్వహించే "పాడుతా తీయగా" నందనవనం నుంచి వెల్లివిరిసిన సుస్వరాల గుబాళింపులతో నేటికి సంగీత ప్రపంచాన్ని అలరిస్తున్న జంట మల్లిఖార్జున్ మరియు గోపికాపూర్ణిమా.

మల్లిఖార్జున్ తన 9వ ఏటనుంచే పాటలపై మక్కువ పెంచుకుని పాడటం మొదలుపెట్టారు. ఆయనదొక విలక్షణమైన కంఠం. విదేశాలలో ఎన్నో ప్రదర్శనలు ఇస్తూ శ్రోతల మదిని మైమరపిస్తున్నారు. ఒక్క పాట పాడటమే కాకుండా పాటకు తగ్గట్టు స్టెప్పులు వేస్తూ ప్రేక్షకులను ఉత్సాహపరుస్తారు.

250 కి పైగా సినిమాలలో పాటలు పాడారు. తెలుగు లోనే కాకుండా ఇంకా తమిళం, కన్నడ భాషలలో కూడా పాటలు పాడుతున్నారు.

2003 సంవత్సరంలో నంది పురస్కారాన్ని అందుకున్నారు.

పాటతో పాటు రాకింగ్ డ్యాన్స్ జోడించి ప్రేక్షకులను హుషారెత్తించే మల్లిఖార్జున్ గారికి సిడ్నీ వాహిని ద్వారా ఆత్మీయ ఆహ్వానం వారు పాడిన సుమధురమైన పాటలలో స్ఫూర్తినిచ్చే అపురూపమైన ఈ గీతం ఈ క్రింద లింకులో ఇస్తున్నాము.

https://www.youtube.com/watch?v=sTr-MHn_FzA

❖❖❖❖❖

## సుమధుర గాయని గోపికాపూర్ణిమ



విజయనగరం అంటే కళలకు కాణాచి. అటువంటి విజయనగరం నుంచి మధురపంతుల ప్రసాదరావు గారు, జానకి గార్ల ఆణిముత్యం గోపికాపూర్ణిమ గారు సంగీత కుటుంబం నుంచి వచ్చారు. వారి గళమాధుర్యంతో ఇటు భక్తిగీతాలు, అటు

యువతరాన్ని హుషారెక్కించే పాటలు ఆలపిస్తూ తెలుగువారిని రంజింపచేస్తున్నారు.

ప్రముఖ సంగీత దర్శకులు ఎమ్. యస్. విశ్వనాథన్, ఇళయరాజా, రహమాన్ వంటి సంగీత దర్శకుల సారధ్యంలో చక్కటి గీతాలు ఆలపించారు.

శాస్త్రీయమైన సుమధుర గీతాలు కూడా అద్భుతంగా ఆలపించే సుమధుర గాయనీమణి గోపికాపూర్ణిమ గారికి తెలుగు వాహిని ఆహ్వానం పలుకుతోంది.

గోపిక పూర్ణిమగారు ఆలపించిన మధురగీతం క్రింద లింక్ లో విని ఆనందించండి.

https://www.youtube.com/watch?v=4oMathHVlo4

❖❖❖❖❖




❖❖❖❖❖

## ఉగాది కవిత

**శ్రీమతి విజయ చావలి, సిడ్నీ**



కొత్త వుత్సాహము వురికి వచ్చు

కొత్త వత్సరమన్న వెలికి తెచ్చు

కొత్తలోనె వుంది

కొంత కిక్కు

కొత్త డ్రెస్సు లన్న యువత మెచ్చు

కొత్త ఆవకాయ రుచికి నచ్చు

కొత్త వధువు వరుని సరసాలు హెచ్చు

కొత్త యిల్లన్న మురిపాలు వచ్చు

కొత్త తెలుగు వత్సరము రాక

వసంత కాల శోభ కనక

పంచాంగ శ్రవణము మదికి నిచ్చు

చిగురంత ఆశ మనిషికి

ఆహ్లాద వాతావరణము హాయి గొలుపు

ఆనంద కోకిల రవాలు మేలుకొలుపు

షడ్రుచుల పచ్చడి జిహ్వాకు తెలుపు

ధైర్యమొసగు చేదులోన జీవితాన మలుపు

బంధు మిత్రుల శుభాకాంక్షలు

రుచికరమైన పిండి వంటలు

యిష్ట సమాగమాలు సంతోషాలొసగు

సమిష్టి కృషితో రుచులు మాధుర్యమొసగు

కవుల కవితా గానం

కమ్మని సంగీత రాగం

మనసును తట్టి లేపు

ముదమున ముంచి చూపు

వినయ విధేయతల వొంటబట్టి

కార్య సాధన,కారణ శోధన కట్టగట్టి

రికార్డులు,రివార్డులు రివాజుగ కూడగట్టి

నా స్వార్ధము నా ప్రపంచము మూలపెట్టి

మన పురోగతికి మన బలాన్ని మూటగట్టి

యీ వికారి నామ సంవత్సరములో పాటు పడదాం

అందరికి వికారి నామ సంవత్సర శుభాకాంక్షలు










# సంగీత నాదామృతం

-డాక్టర్ పద్మ మల్లెల, సిడ్నీ



శుద్ధాశ్చ వికృతాశ్చేతి ప్రధమం ద్వివిధా స్వరా

నియతశృతి సంపన్నాః స్వరా శ్శుద్ధాఇతి స్మృతాః

శృత్యుత్కృష్టాప కృష్టాస్తు వికృతాః ప్రతిపాదితాః||

ఈ శ్లోకం ప్రకారం స్వరాలు శుద్ధ మరియు వికృత స్వరాలుగా విభజింప బడ్డాయి. ఇంతకు ముందు సంచికలో చర్చించుకున్న 22శృతుల ప్రకారం ఏ స్వరం ఏ శృతి లో నిర్దేశింప బడిందో అటువంటివి శుద్ధ స్వరాలుగాను, అటువంటి నిర్దేశిత శృతులలో కాక వేరే శృతులలో ఉండే స్వరాలను వికృత స్వరాలుగా పేర్కొన బడ్డాయి.

ఇటువంటి స్వర సమూహాలను ముందుగా గ్రామాలుగా ఏర్పరచ బడ్డాయి. భరతుడి నాట్య శాస్త్రం ప్రకారం 3 గ్రామాలు వివరింప బడ్డాయి. అవి క్రమంగా 1) షడ్జగ్రామం 2) మధ్యమ గ్రామం మరియు 3) గాంధార గ్రామం. వీటిలో గాంధార గ్రామం నారదుడి చే దేవతలకు మాత్రమే ఉపదేశించ బడింది. ఇక ప్రస్తుతం వాడుకలో ఉన్న ప్రధాన గ్రామం 'షడ్జ గ్రామం'.

ఈగ్రామాలు ఈ క్రింద విధంగా ఏర్పరచ బడ్డాయి. 7 స్వరాల వరుస క్రమం మూర్ఛనగా చెప్పబడింది. ఇటువంటి 7 మూర్ఛలను ఒక గ్రామం. కనుక షడ్జ , మధ్యమ గ్రామాలకు కలిపి 14 మూర్ఛనలు ఉన్నాయి. ఈ మూర్ఛనలే తరువాత రాగాలుగా ఏర్పరచ బడ్డాయి.

ఇక ప్రస్తుతం వాడుకలో ఉన్న ఆరోహణ అంటే స్వరక్రమం హెచ్చుతూ వెళ్ళటం మరియు అవరోహణ అంటే స్వరక్రమం దిగుతూ వెళ్ళటం.

కనుక ఒక రాగంయొక్క ఆరోహణ మరియు అవరోహణ ననుసరించి ఆ రాగం యొక్క గమనం ఉంటుందన్నమాట.

ఇక ఇప్పుడు స్థాయిని గురించి తెలుసుకుందాం. సాధారణంగా మన శృతిని అనుసరించి ప్రధమంగా పాడే లేక వాయించే షడ్జం ఆధారషడ్జం అనిపిలువ బడుతుంది. ఇక్కడ ప్రస్తావింపబడ్డ శృతి అంటే ముందు సంచికలో చెప్పబడ్డ frequency గా కాక

తంబూరా ధ్వనిగా గుర్తించాలి. కనుక ఈ ఆధార షడ్జం నుంచి మొదలు పెట్టబడి 7 స్వరముల తరువాత వచ్చే షడ్జం వరకు ఉన్న స్వర సమూహం ఒక స్థాయిగా నిర్దేశింప బడింది. దీనిని మధ్య స్థాయి అని పిలుస్తారు. మిగిలిన స్థాయి ప్రకరణం గురించి వచ్చే సంచికలో ముచ్చటించుకుందాం.

ఇక దీనికి సంబంధించిన త్యాగరాజకృతి చెంచు కాంభోజి అనే అపురూప రాగంలో రచింపబడ్డ 'వర రాగ లయజ్ఞులు' అనే కృతి. కీర్తన గురించి తెలుసుకునే ముందు ఈ రాగం జానపద జాతి అయిన చెంచుల నుంచి సంగీతంలోకి ప్రవేశపెట్టబడింది. ఈ రాగం 28వ మేళ కర్త అయిన హరికాంభోజి రాగ జన్యం. ఈ జన్య, జనక రాగ విభజన గురించి మన రాబోయే సంచికలలో తెలుసుకుందాం. దీని ఆరోహణ సపమగమదనిస, అవరోహణ సనిదనిపమగమరిస. ఉభయ వక్ర రాగం. ఇందులో త్యాగరాజ స్వామి వారి పైన ఉదహరించిన కీర్తన మినహాయించి వేరే రచనలు కనపడవు.

ఇక కీర్తనలోకి వస్తే

" వర రాగలయజ్ఞులు తామె యనుచు

వదరేరయ్యా శ్రీ రామా"

అను పల్లవి:

స్వర జాతి మూర్చనా భేదముల్

స్వాంతమందు తెలియక యుండిన ॥ వర॥

చరణం:

దేహోద్భవంబగు నాదముల్ దివ్యమౌ ప్రణవ నాదముల్

దాహంబెరుగని మానవుల్ త్యాగ రాజునే చేరు రామ ॥ ॥వర॥

అనగా పైన చెప్పబడిన సంగీత జ్ఞానం అంటే స్వర లక్షణం, గ్రామ విభజన మరియు జాతుల విభజన(తాళానికి సంబంధించిన) గురించి ఇంచుకైనా అవగాహన లేక ప్రతివారు సంగీతజ్ఞుల వలే సంచరిస్తున్న మానవులకి త్యాగరాజ సంగీతం మాత్రమే దాహం తీర్చ గలదని వివరింపబడి అందరూ అటువంటి విచక్షణ కలిగి ఉండాలని ఆయన ఆశయం.

శ్రీ జి.ఎన్. బాలసుబ్రమణియన్ ఆలపించిన త్యాగరాజ కీర్తన క్రింద లింక్ లో వినగలరు.

https://www.youtube.com/watch?v=JGdCWI11EKY

❖❖❖❖❖

# వికారి ఉగాదీ! నీకు స్వాగతం

- డా॥ తెన్నేటి సుధాదేవి
హైదరాబాదు

ఒక వసంతానికీ
మరో వసంతానికీ మధ్య
ఎన్ని పొరలో, ఎన్ని తెరలో!
ఎన్ని ఎత్తులో, ఎన్ని పల్లాలో
ఎన్ని విజయాలో, ఎన్ని అపజయాలో
క్షణాలు, నిమిషాలు
గంటలు, రోజులు
వారాలు, నెలలు ఇముడ్చుకుంటూ
ఒక వర్షం పూర్తవుతూనే
నవ వసంతంగా మరో వర్షం
కాలచక్రం ఒరవడిలో
పరిగెడుతూనే ఉన్నాం
ఉగాది పచ్చడి ఆస్వాదిస్తూ
ఆ షడ్రుచుల సమ్మేళనం
జీవితానికి అన్వయించుకుంటూ
చేదు, తీపి అనుభవాలు సమీక్షించుకుంటూ
ఈవత్సరం శుభ కూర్చవమ్మా అంటూ

వికారీ! నీకు మా విన్నపం
హత్యలు, ఆత్మహత్యలు
అత్యాచారాలు, యాక్సిడెంట్లు
దేశవ్యాప్తంగా, విశ్వవ్యాప్తంగా
రోజుకో దుర్ఘటన
వాట్సప్పుల కథలు
ఫేస్ బుక్కుల వ్యథలు
పెడదారిన యువలోకం
మరోవైపు సమర జ్వాలలు
ఆనందాల హరివిల్లులు
చదువుల్లో రాణిస్తున్న యువత
ఈ విధంగా సమాంతరంగా
మంచి, చెడుల కలనేత
ఉదయం లేచిన క్షణం నుంచి
నిదురించే తరుణం వరకు
నిత్యం సమస్యల తోరణం
మంచి ఉదయం కోసం ప్రతీక్షణం నిరీక్షణం
ప్రతి ఉగాదికీ కొత్త పేరుతో ఉదయించి
ఆశలు రేకెత్తించే ఉగాదీ!
ఏ పేరుతో వచ్చినా నువ్వే కదా!
నీకు మా పాతరోజులు తెలుసు
మా కష్ట సుఖాలూ బాగా తెలుసు
మా సమస్యలు తొలగించి
కొత్త జీవితాలు ప్రసాదించు
నీతి నిజాయితీలకు నెలవుగా
కొత్త ప్రపంచానికి నాంది పలుకు
ఆ వరమివ్వు వికారీ!
మనసారా నిన్ను స్వాగతిస్తూ
ఆశావహ దృక్కులతో
వీక్షిస్తూ ఆహ్వానిస్తున్నాం.
సర్వేజనా సుఖినోభవంతు
అనే నీ ఆశీస్సులు అర్థిస్తున్నాం.





❖❖❖❖❖

# చిత్రకళ

శ్రీమతి ప్రసూన రవీంద్రన్, హైద్రాబాద్



చిన్నారి, రాములవారికి దండ వేయాలని ముచ్చట పడుతూ, కాళ్ళు అందక అవస్థ పడుంతుంటే, చక్కనైన ఆ రామయ్య తన మెడను పక్కకి వంచారు.ఈ అపురూపమైన చిత్రానికి రూపకర్త ప్రసూన రవీంద్రన్

❖❖❖❖❖

# "అమెరి"కట్టు కథలు"

## శ్రీ వంగూరి చిట్టెన్ రాజు హ్యూస్టన్, టెక్సాస్

### అమెరి "కాకినాడావమానం" కథ

కొత్త సంవత్సరం వచ్చిన కొత్త రోజుల్లోనే నాకు జరిగిన ఒక "అమెరికావమానం" తెగ గుర్తుకొచ్చి ఇప్పుడే ఇలా ఉంటే ఈ ఏడంతా ఇంకెంత కొంప ములుగుతుందిరా బాబోయ్ అని భయం మొదలెట్టింది. పైగా ఈ "అమెరికావమానం" మా "అమెరికాకినాడ" లోనే జరిగింది.

కాకినాడలో మా ఇంటికి వంద గజాల దూరంలో గాంధీ నగరం పార్కు అనే సువిశాలమైన ఉద్యాన వనం ఉంటుంది. ఎప్పుడో 1923 లో ఆ ప్రాంగణంలో అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు జరిగిన స్థలాన్ని పార్కు గా తీర్చిదిద్దిన ఆ యాభై ఎకరాల పైబడిన ప్రాంగణం ఆ మధ్య ఆ పవిత్రమైన స్థలాన్ని ఫ్లాట్స్ కట్టుకోవడానికి రాజకీయ కబ్జా దారులకి ఇచ్చేసే ప్రయత్నం జరిగింది కానీ జనం ఒప్పుకో లేదు. ఆ పార్కులో ఒక చిన్న లైబ్రరీ ఉంటుంది. నా చిన్నప్పటి నుంచీ, ఈ నాటి దాకా రోజు సాయంత్రం ఓ యాభై మంది కూచుని చదువుకోడానికి అన్ని వార్తా పత్రికలూ ఉంటాయి. నేను కిందటేడు వెళ్ళినప్పుడు ఓ రోజు సాయంత్రం ఆ పౌర గ్రంథాలయం ఎలా ఉందో చూద్దామని వెళ్లాను. అంత మంది తెలుగు, ఇంగ్లీషు పేపర్లు నిశ్శబ్దంగా చదువుకుంటుంటూ ఉండగా చూస్తే భలే ముచ్చటేసింది. ఇంకా ముచ్చటేసింది ఏమిటంటే అక్కడ కొన్ని తెలుగు కథల పుస్తకాలు, నవలలు కూడా ఉన్నాయి. ఆ రోజు పొద్దున్నే రెండు, మూడు పుస్తకాల షాపులకి వెడితే అక్కడ అన్నీ వ్యక్తిత్వ వికాసం, ఇంగ్లీషు ఎలా మాట్లాడాలీ, ఐ.ఐ.టి పరీక్షలలో రాంకు ఎలా తెచ్చుకోవాలీ వగైరాలూ, అన్ని రకాల దేవుడి పుస్తకాలు, దండకాలూ తప్ప ఎక్కడా తెలుగు కథ, నవల, కవితల పుస్తకాలు కనపడక గింజుకు పోయిన నాకు మా ఇంటి పక్కనే ఉన్న లైబ్రరీ లో అవి కనపడగానే ప్రాణం లేచి వచ్చింది. నేను ప్రచురించిన నా సొంత కథల సంపుటాలూ, అమెరికా రచయితల కథా సంకలనాలూ కాకినాడలో జనాలకి ఎలా అందజెయ్యాలో అంతుపట్టని నాకు మా ఇంటి పక్కన ఉన్న ఈ లైబ్రరీ వారికి డైరెక్ట్ గానే మాంచి తగ్గింపు ధరకే ఇచ్చి నా పుస్తకాలు అమ్ముకో వచ్చును కదా అనే దురాలోచన వచ్చింది.

వెంటనే అక్కడ కూచున్న లైబ్రేరియన్ అమ్మాయి...అమ్మాయి ఏమిటి లెండి....ఒకరో, ఇద్దరో పిల్లలున్నావిడే....ఆవిడని "ఏమండీ, ఈ పుస్తకాలన్నీ కార్పొరేషన్ వారే కొన్నారా?" అని అడిగాను. ఎందుకో నన్ను చూడగానే ఠకీమని లేచి నుంచుని "ఆళ్ళు బుక్కులు కొనరండి. పేపర్లు ఒక్కటే తెప్పిత్తారండి. ఆయ్" అని గంయ్ మంది గంగమ్మ. అదే అమెరికాలో ఆవిడ అలా లేచి నుంచుందీ అంటే "ఇక నీకు నాతో పనేం లేదు. దయ చేయ్, ఆయ్" అని అర్థం. అప్పటికే పేపర్లు చదువుతున్న యాభై మందీ "ఉష్" అని మా ఇద్దరి కేసీ తీవ్రంగా చూసి కేసీఆర్ తెలంగాణా భాషలో చంద్ర బాబుని తిట్టిన తిట్లు అర్థం చేసుకోడానికి మళ్ళీ, మళ్ళీ అన్ని పేపర్లు చదవడం 'షురూ' చేశారు. నేను వాళ్ళ ఉష్, గిష్ లని పట్టించుకోకుండా "మరి ఈ పుస్తకాలు ఎలా వచ్చాయి ఇక్కడికి? ఎవరైనా చదువుతారా" అని ఆవిడని అడిగాను."ఆళ్ళు, ఈళ్లు, ఇళ్ళలో బుక్కులెట్టుకునే గూళ్ళు లేనోళ్ళు తెచ్చి పడేత్తారండి. అలంటోళ్లే ఇక్కడి కొచ్చి సదువుతారండి." అని గంగమ్మ గారు తెలుగు సాహిత్యానికి పట్టిన అధోగతిని తనకి తెలిసిన పద్ధతిలో సోదాహరణంగా వివరించింది. ఇప్పుడు నాకు రెండు విషయాలు స్పష్టంగా అర్థం అయ్యాయి. మొదటిది ఈ లైబ్రరీ లో నా పుస్తకాలు అమ్మడం ప్రసక్తి లేదు. రెండోది ఒక వేళ అక్కడ పుస్తకం

ఉంటే ఎవరో ఒక తల మాసినాయన చదివే అవకాశం ఉంది. ఈ మాట ఇంత స్పష్టంగా ఎలా చెప్పగలుగుతున్నానూ అంటే, ఆ రోజు అక్కడ పేపర్లు, పుస్తకాలు చదువుకుంటున్న వాళ్ళు అందరూ తల మాసిన పెద్ద మగాళ్ళే. వారి తాలూకు ఆడవాళ్ళందరూ ఇళ్ళలో టీవీ సీరియళ్ళ తో బిజీ గా ఉన్నారు. యువతీ యువకులు అదే పార్కులో నాలుగు మూలలా ఉండే చెట్ల కిందన ఉన్న బెంచీల మీద చీకటి మాటున ఏం చేస్తున్నారో మనకెందుకూ?

మొత్తానికి బాపు గారు వేసిన చార్లీ చాప్లిన్ ముఖచిత్రంతో ఉన్న నా 116 అమెరికామెడీ కథల పుస్తకం ఒకటీ, అమెరికా కథా సంకలనాలు మూడో, నాలుగో ఆ మర్నాడు ఆ లైబ్రరీ కి పట్టుకెళ్ళాను. ఈ సారి కూడా నన్ను చూడగానే గంగమ్మ గారు లేచి నిలబడింది. నా దగ్గర పుస్తకాలు తీసుకుని నాకు రసీదు ఇచ్చి, నా కళ్ళెదురుగుండానే , అందరికీ కనపడేలా ఆ పుస్తకాల బల్ల మీద పెట్టింది. అలా పెడుతూ, "అట్టమీద బొమ్మ బాగాయేశారండి, ఏటి మీరే ఏసారా ఏటి అని యాదాలాపంగా అనేసి వెళ్లి తన కుర్చీలో కూచుంది. అంతే కానీ ఆఖరికి ఆ లైబ్రేరియన్ గంగమ్మ గారు నేను ఎంత ఓవర్ ఏక్షన్ చేసినా కూడా ఆ పుస్తకాల రచయితని నేనే అని గుర్తు పట్టక పోవడం మొదటి రోజు మొదటి అవమానం. ఇంత సేపూ నేను అక్కడ ఉన్న యాభై మందిలోనూ ఎవరైనా మమ్మల్ని గమనిస్తున్నారా లేదా నేను ఎంత గమనించినా ఎక్కడా ఉలుకూ, పలుకూ లేక పోవడం మొదటి రోజు రెండో అవమానం. ఇంతలో టైం అయిపోవడంతో గంట కొట్టేసి లైబ్రరీ మూసేశారు. నేను కాళ్ళీడ్చుకుంటూ ఇంటికొచ్చి పడ్డాను.

ఇక ఆ రాత్రి నిద్ర పట్టకా, ఉండబట్ట లేకా, మర్నాడు సాయంత్రం కూడా ఆ లైబ్రరీకి వెళ్లాను. ఎందుకో గానీ గంగమ్మ గారు కుర్చీ లోంచి లేవనే లేదు. అంతకు ముందు రోజు పెట్టిన పుస్తకాలు అక్కడే ఉన్నాయి. అంగుళం కూడా కదలిక లేదు. అయినా , ఏ ఒక్కడైనా ఆ కొత్త రంగు రంగుల పుస్తకం కేసి కన్నెత్తి చూస్తాడా అని ఓ కన్ను ఆ బల్ల మీద పడేసి, అక్కడ ఉన్న సవా లక్ష పేపర్లూ గంటలో బట్టీ పట్టేశాను. అన్నింటి లోనూ వార్త ఒకటే. అన్నింటిలోనూ అమెరికాని తిట్టడం మరియు డాలర్లు అడుక్కోవడమే! ఇక ఇలా లాభం లేదు అనుకునీ, అక్కడ నన్ను గంగమ్మతో సహా ఎవరూ గుర్తు పట్ట లేదు కాబట్టీ నాకు ఒక బ్రిలియంట్ ఐడియా వచ్చింది. వెంటనే సహజంగా నడుస్తూ ఆ పుస్తకాల బల్ల దగ్గరకి వెళ్లి , ఏమీ తెలియని వాడిలా నా అమెరికామెడీ కథల పుస్తకాన్ని నేనే నలుగురికీ కనపడేలా ఎత్తి పట్టుకుని, అటు, ఇటూ తిప్పి, అది పట్టుకుని ఒక కుర్చీలో కూచుని చదవడం మొదలుపెట్టాను. అంటే, నిఘంగా చదవడం కాదు. ఉత్తుత్తినే చదువుతున్నట్టు నటించడం అనమాట. మరీ సీరియస్ గా చదివితే అసలు దెబ్బ తింటామేమో అని రెండేసి నిముషాలకొక సారి నవ్వడం, అందరి చేతా ఉష్షు, ఉష్ష్ అనిపించుకోవాలని నా కోరిక. ఆ విధంగా అయినా ఎవడో ఒకడు నా చేతిలో ఉన్న బాపు గారి బొమ్మ పుస్తకం చూసి "మీరు చూశాక నాకోసారి ఇవ్వండి, సార్" అని అడుగుతాడేమో అని ఆశ. కానీ ప్రస్తుతం నాకు ఏలినాటి శని జరుగుతున్నందువలనో, మరెందుకో ఆ రోజు ఒక్క వెధవా సారూ, గీరూ అనలేదు, పైగా కనీసం ఉష్, గిష్ అని కూడా అనకుండా నాకేసి ఒక్క సారి అయినా చూడకుండా పబ్బం గడిపేశారు. ఇది రెండో రోజు జరిగిన అవమానం. ఇంతలో బెల్ మోగడంతో బయటకి వస్తుండగా హఠాత్తుగా గంగమ్మ ఎక్కడి నుంచో సాక్షాత్కరించి , నన్ను చూసి నవ్వి "మీరు అమెరికావోల్లేటండి?" అని పలకరించింది. మామూలుగా అయితే అలా ఎవడయినా నన్ను ఆంధ్రా లో అడిగాడో...అయిందే వాడి పని. అమెరికా ఎప్పుడు వెళ్ళానో, అక్కడ నేనూ, ట్రంపూ ఎంత గొప్ప వాళ్ళమో గంట సేపు క్లాసు పీకేవాడిని. కానీ ఈ రెండో రోజు ఆవిడకి సమాధానం చెప్పే మూడ్ బొత్తిగా లేక అద్భుతమైన క్లాసు పీకే మరొక అవకాశాన్ని వదిలేసి వాకౌట్ చేసేశాను.

ఇక ఆ మర్నాడు బ్రూసు దొర –సాలీడు పురుగు కథలో సాలీడు గారి పాత్ర ధరించి ఈ మూడో రోజు అయినా ఆ లైబ్రరీ లో ఎవరో ఒకరి చేత నా పుస్తకం హస్త భూషణం అనిపించుకోవాలని అని ముందు సరస్వతీ దేవి ప్రార్ధన చేసి మళ్ళీ సరిగ్గా తలుపులు తీసే సమయానికి ఆ లైబ్రరీ కి వెళ్లాను. ఈ సారి ఎందుకయినా మంచిది అని నా అమెరికా లో డాలర్ షాప్ లో కొన్న చీప్ చైనా చొక్కా బదులు అక్కడికి వచ్చే తలమాసిన వారి గెటప్ లో బాపు గారి లాగ చొక్కాయో, బనీనో తెలియని, పైన బొత్తాలు ఉన్న అంగవస్త్రం, ఒరిజినల్ మహాత్మా బాపు గారి లాగ కింద బొడ్డు కింద గావంచా కట్టుకుని మరీ వెళ్లాను. ఎందుకంటే అంతకు ముందు రెండు రోజులు వేసుకున్న నా మామూలు బట్టల తో అక్కడ నేను హంసలలో కాకిలా వెల వెల బోయానేమో అనే అనుమానం నాకే వచ్చేసింది మరి. నేను వెళ్ళేటప్పటికే అక్కడ చేరుకున్న రెగ్యులర్ పాఠకులు ఎవరి ఫేవరేట్ కుర్చీలో వారి, వారి పార్టీ పేపర్… .అంటే టీడీపీ వారు ఆంధ్ర జ్యోతి, వైఎస్సార్ వారు సాక్షి..అలాగన మాట, అవి పట్టుకుని కూచున్నారు. ఇక "నామోషీ" పార్టీ వారు - అంటే తెలుగు పేపర్ చదవడం నామోషీ గా భావించే పిట్టల దొరలు హిండూ, ఇండియన్ ఎక్స్ ప్రెస్ తిరగేస్తున్నారు. ఈ పరిస్థితులలో నేను ఎటువంటి స్త్రేటజీ అమలు చెయ్యాలా అని ఆలోచిస్తూ ఉండగా ఎక్కడ నుంచి ఊడి పడ్డాడో కానీ, జీన్స్ ధరించిన ఒక యువకుడు ఆ నాటి నా జీవిత ధ్యేయాన్ని నిజం చేస్తూ ఆ పుస్తకాల బల్ల దగ్గరకి వెళ్లి అక్షరాలా 450 పేజీల, రెండున్నర కేజీల బరువైన నా 116 కామెడీ పుస్తకాన్ని చేతులారా ఎత్తి ఒక మూల కుర్చీలో కూలబడ్డాడు. నేను మూర్చపోయి, క్రింద నేల మీద కూలబడ బోయి, తేరుకుంటుండగా గంగమ్మ నాకేసి అదోలా చూస్తూ "మినరల్ వాటర్ తెప్పించమంతారేటి?" అంది. కానీ, కాకినాడలో నా కథల పుస్తకాన్ని చేతులతో తాకిన ఆ ఏకైక యువ వీరుడిని దగ్గరగా చూడాలని లబ డబ లాడుతున్న నా గుండెని అదుపులో పెట్టుకుని, గంగమ్మ గారి గంగాజలం ఆఫర్ ని తిరస్కరించి, ఆ జీన్స్ కుర్రాడి పక్కనే ఖాళీగా ఉన్న తెల్ల ప్లాసిక్ కుర్చీలో చతికిల పడ్డాను.

ఇక్కడ నేను చెప్పదలచుకున్న అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే. రచయితకీ, పాఠకుడికీ ఉండే సంబంధం. తను వ్రాసిన కథ గానీ, కవిత గానీ చదివాం, చాలా బావుందీ అని అనామక ..అనగా తనకి వ్యక్తిగతంగా తెలియని పాఠకులు చెప్పడం, మెచ్చుకోవడం, లేదా మా అమెరికా విమర్శకులలో కొందరి లాగా "కోడి గుడ్డుకి వెంట్రుకలు" పీకడం మొదలైనవి జరుగుతాయి. పొగుడుకున్నా, తెగుడుకున్నా ఇది పరోక్ష సంబంధం. ఈ మధ్య చాలా మంది రచయితలు "ఈ క్రింద లింకు లో ఫలానా పత్రికలో పడిన నా రచన చదివి మీ అభిప్రాయం చెప్పండి" అని నా లాగా అడిగి మరీ పొగిడించుకుందామని తంటాలు పడుతున్నారు. ఇందులో డేంజర్ ఏమిటంటే….ఐదు వేల మందికి ఈ అభ్యర్ధన పంపిస్తే అరడజను మంది మొహమాట పడి "మీ కథ బావుంది" అనీ, మరొక అర డజను మంది ఇంకా మొహమాట పడి "మీ కవిత మాకు నచ్చింది" అనీ వ్రాస్తారు. కానీ మిగిలిన వాళ్ళు "గుప్ చిప్" అనగా "అది కథో, కవితో, వ్యాసమో కానీ మీ మొహంలా ఉంది." అని తమ అమూల్యమైన అభిప్రాయాన్ని చెప్పకనే చెప్పినట్టు కదా!.

ఇక అప్పుడప్పుడు కొంత మంది రచయితలు మొహమాట పెట్టేసి తన ఇంటికి వచ్చిన పాపానికి తన కథనో, కవితనో చేతిలో పెట్టి "చదివి, ఎలా ఉందో చెప్పండి. కాస్సేపట్లో వస్తాను" అని వంటింట్లో దాక్కుని ఆ మానవుడి మొహం లో రంగులు మారడం ఓర కంటితో చూస్తూ ఉంటారు. పాపం, ఆ అసహాయ గెస్ట్ గారికి ఆ కథో, కవితో నిజానికి ఆయన మొహం లా ఉన్నప్పటికీ పైకి మటుకు ఖచ్చితంగా "బ్రహ్మాండంగా" ఉంటుంది అని వేరే చెప్పక్కర లేదు కదా! ఇక ఆ వచ్చినాయనే ప్రముఖ సాహితీవేత్త అయితే ఇంకేం…రెండు పూటలు, మందుతో పాటు మామిడి కాయ పప్పు పెట్టేసి "ముందు మాట" కూడా రాయించుకో వచ్చును. ఈ రెండో సాహిత్యానుబంధం పేరు "మొహమాటం సంబంధం".

ఇక మూడోది, అతి ముఖ్యమైనదీ, ఏ రచయితా పబ్లిక్ గా చెప్పుకోడానికి సిగ్గు పడేదీ మరొకటుంది. తను ఒక అనామకుడిగా పక్కనే కూచుని ఉండగా ఒక సాధారణ పాఠకుడు ఆ రచయిత కథని చదువుతూ ఉండగా గమనించడం అనేది ఒక అపురూపమైన, అరుదైన అవకాశం. అటువంటి అవకాశమే నాకు ఆ మూడో రోజు కాకినాడ గాంధీ నగరం పార్క్ లైబ్రరీ లో కలిగింది. అప్పటి నుంచీ భోరుమని ఏడిచి చస్తున్నాను. ఆ జీన్స్ కుర్రాడు నా పుస్తకం అట్ట మీద ఉన్న బాపు గారి నా-మొహమూ - చార్లీ చాప్లిన్ గెటప్ లో ఉన్న బొమ్మ ముందు పరీక్షగా చూశాడు.  పక్క కుర్చీలో ఉన్న నేను కుతూహలంగా ముందుకీ, వెనక్కీ ఊగగానే, ఆ వెధవ కుర్చీ కుంయ్, కుంయ్ అని మూలిగింది. ఆ కుర్రాడు నా కేసి కూడా పరీక్షగా చూసి కూడా కుంయ్, కంయ్ అనకుండా పుస్తకం పేజీలు తిప్పడం మొదలు పెట్టాడు. ఒక్కటి , రెండు  పేజీల దగ్గర మాత్రమే రెండు, మూడు నిముషాలు ఆగకుండా అక్కడ ఉన్న కథ చదివినట్టున్నాడు. కానీ ఎక్కడా మొహంలో ఎటువంటి భావ ప్రకటనా లేదు గాక లేదు. అప్పటికి పూర్తిగా పది నిముషాలు నా “అమెరికామెడీ హాస్య కథలు” చదువుతూ ఆ యువకుడు కనీసం ఒక చిరు నవ్వు అయినా వెదజల్లుతాడేమో అని ఆశగా ఎదురు చూసిన నేను నిరాశగా నా “అమెరికా హాస్య బ్రహ్మ” అనే బిరుదుని కాకినాడ దగ్గరే బంగాళా ఖాతం లోకి విసిరేద్దామని ఒక నిర్ణయానికి వచ్చాను.  అందు వలన రచయితలూ అందరికీ నేను ఇచ్చే ఉచిత సలహా ఏమిటంటే మీ కథలు చదువుతున్న, మీరెవరో తెలియని ఏ పాఠకుడి పక్క కుర్చీలోనూ చస్తే కూచోకండి. కూచున్నా, సదరు పాఠకుడి మొహం చూడకండి. చూసిన యడల మీరు రచనా వ్యాసంగం నుండి తప్పుకొనెదరు. తస్మాత్ జాగ్రత్త!

ఈ సంగతి చెప్పగానే “నువ్వు ప్రత్యేకంగా ఏమీ చెయ్యక్కర లేదు లే. ఈ మధ్య నువ్వు రాస్తున్నవన్నీ కట్టు కథలే. హాస్యమూ లేదు, కథా లేదు, అని అందరూ అనుకుంటున్నారు “ అంది మా క్వీన్ విక్టోరియా…ఆవిడ మాట ఎందుకు కాదనాలీ అనుకుని ఇక ముందు అమెరి”కట్టు కథలు” రాద్దామని మొదలు పెట్టాను…..

❖❖❖❖❖

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals….Since 2003

❖❖❖❖❖

# బోరుసు

- శ్రీ పెయ్యేటి రంగారావు




ఆఫీసంతా గోలగోలగా వుంది. అందరూ ఆరోజు తాజావార్త గురించే మాట్లాడుకుంటున్నారు. అప్పుడే లోపలికి అడుగు పెడుతున్న అరుణను చూసి అందరూ ఆవిడ చుట్టూ మూగారు.

' అరుణా! ఈ బ్రేకింగ్ న్యూస్ విన్నావా?'

' ఆవిడకి తెలియకుండా ఎందుకుంటుందిరా? సారంగం ఆవిడ బెస్ట్ ఫ్రెండ్ కదా? అసలు ఆవిడ సలహా తీసుకునే సారంగం అలా చేసి వుంటాడు.'

అరుణ మొహం చిట్లించి అంది, ' అన్నీ మీరే అనెయ్యడమూ, అనేసుకోవడమూనా? అసలేం జరిగిందో ఎవరైనా చెబుతారా?'

స్టాఫ్ లోంచి ఒకరు అరిచారు, ' సారంగం నిన్న సాయంత్రం తన తలిదండ్రుల్ని తీసికెళ్ళి ఓల్డ్ ఏజ్ హోమ్‌లో చేర్పించి వచ్చాడట. పాపం, ఇద్దరూ డభ్భయి ఏళ్ళు పైబడినవాళ్ళు. వాళ్ళ నాన్న అష్టకష్టాలు పడి సారంగని పెంచి పెద్దవాడిని చేసాడు.'

అరుణ చుట్టూ పరికించి చూసింది.

సారంగం తన సీట్లో కంప్యూటరు ముందు కూర్చుని దీక్షగా పనిచేసుకుంటున్నాడు. వీళ్ళ గుసగుసలు వింటున్నాడో, వింటల్లేదో, వింటున్నా పట్టించుకోవటల్లేదో!

అరుణ చికాగ్గా వాళ్ళని మందలించింది.

' ఎవరు ఎవరింట్లో ఏం చేసుకుంటున్నారో గోడలెక్కి చూస్తూ కూర్చోవడం తప్ప మీకింకేం పని లేదా? మీకందరికీ మన కంపెనీ లక్షలు, లక్షలు జీతాలిచ్చి మేపుతోంది ఇందుకేనా? బుద్ధున్నవాళ్ళయితే వెళ్ళి మీ పనులు మీరు చూసుకోండి.'

అందరూ సణుక్కుంటూ వాళ్ళ సీట్లలోకి వెళిపోయారు.

అరుణ, సారంగపాణి చిన్నప్పట్నించీ స్నేహితులు. ఒకే ఊరివాళ్ళు. కలిసి చదువుకున్నారు, కలిసి ఆడుకున్నారు, పాడుకున్నారు. ఇప్పుడు ఇద్దరూ ఒకే సాఫ్ట్‌వేర్ కంపెనీలో కలిసి పనిచేస్తున్నారు కూడా. చాలాసార్లు, చాలామంది వాళ్ళ స్నేహాన్ని అపార్ధం చేసుకున్నారు. కాని వాళ్ళకి అవేమీ పట్టవు. వాళ్ళ మధ్య నిష్కల్మషమైన ప్రేమ, స్నేహం ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నాయి.

అరుణ మనసంతా చికాగ్గా అయిపోయింది. వాళ్ళందరినీ మందలించింది గాని, ఆ వార్త విన్నాక ఆమెకు కూడా మనసంతా చేదుగా అయిపోయింది. 'సారంగపాణి చాలా మంచివాడు. నలుగురికీ సహాయపడే తత్వం వున్నవాడు. అందర్నీ ప్రేమిస్తాడు. డబ్బుమనిషి కాదు. అటువంటిది అతడు తన స్వంత తలిదండ్రులయెడ అలా ప్రవర్తించాడా? తనతో కనీసం మాట మాత్రం చెప్పనన్నా లేదే? అసలెందుకలా చేసాడు? పాపం, వాళ్ళు ఈ వృద్ధాప్యంలో, ఏ తోడూ లేకుండా.......................'

అరుణ మౌనంగా తన సీట్లో కూర్చుని పని ప్రారంభించింది.

మధ్యాహ్నం లంచ్ అవర్‌లో అరుణ సారంగపాణి దగ్గరకి వెళ్ళి అడిగింది, ' సారంగం! లంచ్‌కెళ్దామా?'

సారంగ తన లంచ్‌బ్యాగ్ తీసుకుని మౌనంగా ఆమెను అనుసరించాడు. ఇద్దరూ లంచ్‌రూమ్‌లోకి వెళ్ళి ఒక మూలగా కూర్చుని తమ తమ లంచ్ బాక్సులు ఓపెన్ చేసారు.

లంచ్ చేస్తూ అరుణ అడిగింది, ' ఊ, సారంగా, ఏమిటీ విశేషాలు?'

సారంగపాణి అన్నాడు, ' అరుణా, సాయంత్రం మనిద్దరం ఎటన్నా వెళ్తున్నాం. '

అరుణకి అర్ధమైంది. సాయంత్రం తనగోడంతా వెళ్ళబోసుకోవడానికి క్లాసు పీకబోతున్నాడని. చిరునవ్వుతో అంది, ' డన్.'

ఆ సాయంత్రం పని కాగానే ఇద్దరూ పబ్లిక్ గార్డెన్స్ కి వెళ్ళి ఎవఁరూ లేని చోటు చూసుకుని కూర్చున్నారు. దూరంగా అక్కడక్కడ చాలా జంటలు ఊసులాడుకుంటూ కనిపిస్తున్నాయి. వాళ్ళలో టీనేజర్స్ కూడా చాలా మంది వున్నారు. అరుణకి వాళ్ళని చూస్తే బాధ కలిగింది. పాశ్చాత్యనాగరికతా ప్రభావంలో పడిన మన యువత పబ్బుల చుట్టూను, పార్కుల చుట్టూను ప్రదక్షిణలు చేస్తున్నారు. కాని ఆ దేశాలలో నిజంగా యువత ఇల్లాగే కర్తవ్యాలను, విధులను మరచి ప్రవర్తిస్తోందా అన్న అనుమానం వచ్చింది.

వారిద్దరి మధ్యా చాలా సేపు మౌనం చోటు చేసుకుంది. ఉన్నట్లుండి సారంగపాణి అడిగాడు, ' మీ అమ్మనాన్నతాతయ్య, నాన్ననాన్నతాతయ్య, అమ్మమ్మ, బామ్మ ఎలా వున్నారు?

సారంగపాణి ఆ ప్రశ్న అడగ్గానే ఇద్దరికీ చిన్ననాటి సంగతులు గుత్తులు గుత్తులుగా గుర్తుకు వచ్చాయి.

***************************************************

సారంగపాణి, అరుణ ఒకే స్కూల్లో థర్డ్ ఫారం చదువుతున్నారు. ఇద్దరిదీ చాలా ఘనిష్టమైన స్నేహం. ఎప్పుడూ వాళ్ళిద్దరూ కలిసే కనిపిస్తూండే వారు. దసరా సెలవులొస్తున్నాయి.

అరుణ అడిగింది, 'ఒరేయ్ సారంగుడూ! ఈ సెలవులకి నువ్వు మా ఊరు రారా. సరదాగా వారంరోజులు ఇద్దరం ఆడుకుంటూ, కబుర్లు చెప్పుకుంటూ గడుపుదాం.'

పాణి ఉత్సాహంగా అన్నాడు, 'ఓ తప్పకుండా వస్తాను. అడిగితే మా నాన్నగారు కాదనరు.'

పాణి నాన్నగారు సంతోషంగా ఒప్పుకున్నారు.

అలా సారంగపాణి అరుణ వాళ్ళ ఊరు వెళ్ళాడు

***************************************************************************

అరుణా వాళ్ళది పల్లెటూరు. వాళ్ళ ఇల్లు చాలా పెద్దది. మండువాలోగిలి ఇల్లు. అది ఒక ఉమ్మడికుటుంబం. కొన్ని దశాబ్దాల క్రితం రామచంద్రయ్య గారు, కాంచనరామ్ గారు పక్క పక్క ఇళ్ళలో వుండేవారు. వారి స్నేహం దృఢంగా మారి వియ్యంకులయే దాకా వెళ్ళింది. రామచంద్రయ్య గారి అబ్బాయి శివరావుకి కాంచనరామ్‌గారు తన కూతురైన లలితను ఇచ్చి వివాహం జరిపించారు. కొన్నాళ్ళకు వారి ఇళ్ళు శిథిలావస్థకు చేరుతుండడంతో ఇద్దరూ తమ ఇళ్ళను పడగొట్టి ఒకటే పెద్ద ఇల్లు కట్టుకుని అందులో తమ అప్పచెల్లెళ్ళతోను, అన్నదమ్ములతోను కలిసి వుండసాగారు. ఆ ఇంట్లో వున్న వారందరికీ సంక్రమించిన ఆస్తి ఏమిటంటే తృప్తి. వారెవరికీ తమ స్వంత ఆస్తులు కూడబెట్టుకోవాలనే తాపత్రయం కాని, తాము తక్కువ అనుభవిస్తున్నాము, ఇతరులు ఎక్కువ అనుభవిస్తున్నారనే దురాలోచనలు గాని కలగవు, రావు. అందువల్ల ఎన్నాళ్ళయినా అందరూ అలా కలిసి మెలిసే వుంటున్నారు. ఉన్న భూమిని అందరూ కలిసి సాగు చేసుకుంటారు. ఫలసాయం అందరూ కలిసి ఉమ్మడిగా అనుభవిస్తారు. ఇంటిపనుల దగ్గరకొస్తే ఎవరూ బద్ధకించరు. స్త్రీలందరూ తెల్లవారుజామునే లేచి అందరూ తలో పనీ చకచకా చేసుకుంటూ వెళిపోతారు. తమ తమ పిల్లలకి తామే సంరక్షణ చేసుకోవాలనే యావ కూడా వుండదు. పండగలకి, పబ్బాలకి అందరికీ కలిపి లాటులో పంచెలు, చీరలు తెస్తారు. నాకిది కావాలని ఎవరూ ఏరుకోవడం కూడా వుండదు. చేతికొచ్చిన దుస్తులు తీసేసుకుంటారు. వాళ్ళందరూ నేను, నాది అనే అహాన్ని పూర్తిగా విడిచిపెట్టిన జితేంద్రియులు.

ఆ ఇంటికి శలవులలో సారంగపాణి అరుణతో కలిసి నాలుగురోజులు వుండేందుకు వెళ్ళాడు. అరుణ అందర్నీ చూపిస్తూ పాణికి పరిచయం చేసింది. ' ఇదుగో, ఈయన మా అమ్మనాన్న తాతయ్య. ఆయన మా నాన్ననాన్న తాతయ్య.'

తండ్రి తల్లిని బామ్మ అని, తల్లి తల్లిని అమ్మమ్మ అని అంటారు. కాని తండ్రి తండ్రి, తల్లి తండ్రి కూడా తాతయ్యే కదా? అందుకని అరుణ తను కనిపెట్టుకున్న వరసలు అమ్మనాన్న తాతయ్య, నాన్ననాన్న తాతయ్య.

' అదుగో ఆవిడ మా పెద్ద అత్త;య్య.  ఈవిడ మా చిన్న అత్తయ్య, ఈవిడ మా బుల్లి అత్తయ్య, ఈవిడ మా చిట్టి అత్తయ్య.'  (ఐదోమేనత్త వుంటే ఆవిడను ఏమని పిలిచేదో!) ఇలా ఆ ఇంట్లోవున్న అందరు పెద్దవాళ్ళని, అందరు చిన్నవాళ్ళని గబగబా పరిచయం చేసేసింది అరుణ.

బిందెడు పాలలో మరో గరిటెడు పాలు కలిసినట్లు సారంగపాణి వాళ్ళందరితో ఇట్టే కలిసిపోయాడు.  ఇట్టే కలిసిపోయాడు అనేకన్నా అరుణ ఇంట్లోవాళ్ళు సారంగపాణిని తమలో ఇట్టే కలిపేసుకున్నారు అంటేనే బాగుంటుంది.   అందరు పిల్లలకి స్నానాలు చేయించినట్లే అతడికి కూడా స్నానం చేయించేవారు.  అతడి బట్టలు తీసికెళ్ళి ఉతికేసేవారు.  ప్రత్యేకించి అతడిగురించి ఎవరూ శ్రద్ధ తీసుకున్నదేమీ లేదు.  అలాగే, పాణికి కూడా ఆకలేసినా, లేక ఏమన్నా కావాలన్నా, అక్కడున్న ఎవరో ఒకర్ని అడిగేసేవాడు.  వాళ్ళు నిముషాల్లో అతడికి కావలసినవి అమర్చేసేవారు.

ఇంక అక్కడ పాణి ఈడువాళ్ళకి కొదవే లేదు.  దాంతో పాణి సంతోషానికి హద్దే లేదు.  అందరూ కలిసి ఒకరోజు కోతికొమ్మచ్చి, ఇంకోరోజు దాగుడుమూతలు, మరోరోజు ఉప్పాట, ఇలా రకరకాల ఆటలు ఆడుకున్నారు

అక్కడ పాణి వారం రోజులున్నాడు.  కాని వారం రోజులున్నట్లే అతడికి అనిపించలేదు.

++++++++++++++++++++++++++++++++++++++++++++++++++

సారంగపాణి అడిగిన ప్రశ్నకి అరుణ నవ్వుతూ సమాధానం ఇచ్చింది.  ' వాళ్ళకేం?  శుభ్రంగా వున్నారు.  తొంభయి ఏళ్ళు దాటాయి.  కాని వాళ్ళ పనులు వాళ్ళే చేసుకుంటారు.'

' ఔను మరి!  అందరికీ తగిన వ్యాయామం వుంటుంది.  అందరూ ఒళ్ళు వంచి పని చేస్తారు.  వాళ్ళు తినే తిళ్ళు కూడా అన్నీ స్వఛ్ఛమైనవి, ఇంట్లోనే తయారైన తిళ్ళు కదా!  పాలు కూడా పేకెట్టు పాలు కాదాయె!  ఇంట్లోనే మీకు కావలసినంత పాడి వుంది.  ఇంక బియ్యం అంటావా, ప్రతినెలా వడ్లు దంపించి, దంపుడుబియ్యం వాడతారు మరి!  ఆరోగ్యంగా వుండకేం జేస్తారు?'

అరుణ అంది, ' ఔను.'

'అదే మన పట్నంలో ఐతేనా?  మనం ఆరోగ్యం పేరు చెప్పి దేనిమీద మోజు పడతామో, దాని ధర విపరీతంగా పెంచేస్తారు.'

'అప్పుడు దంపుడుబియ్యం మరబియ్యం కన్నా చౌకగా వుండేవి.  కాని ఇప్పుడు ఆ దంపుడుబియ్యాన్నే బ్రౌన్ రైస్ అని పేరు పెట్టి బాగా ఎక్కువ రేటుకి అమ్ముతున్నారు.  అలాగే సబ్జాగింజలకి ఒళ్ళు తగ్గుతుందని టి.వి.లో చూపించేసరికి, వాటిని మార్కెట్లో విపరీతమైన ధరకి అంటగడుతున్నారు.'

సారంగపాణి చాలాసేపు మౌనంగా వుండిపోయాడు.  మళ్ళీ అన్నాడు, ' ఇవాళ నా గురించి ఆఫీసులో చాలా దుమారం రేగింది.  నీదాకా రాలేదా?'

' ఎందుకు రాలేదూ?  కాని విషయమేమిటో నువ్వు చెప్పాలిగా రంగడూ!'  అరుణ సారంగపాణిని రకరకాలుగా పిలుస్తూవుంటుంది.

పాణి ఏడుస్తూ అన్నాడు, ' నిన్న మా అమ్మనీ, నాన్ననీ ఓల్డేజి హోమ్‌లో దిగబెట్టి వచ్చేసాను.'

పాణి తండ్రి నమ్మాళ్వార్. గుళ్ళో అర్చకుడుగా పనిచేస్తూ కష్టపడి కొడుకుని పెంచి, పెద్దచేసి, ప్రయోజకుడ్ని చేసాడు. ఆయన జీవితమంతా పెరుమాళ్ళు సేవకే అంకితం చేసుకున్నాడు. ఆయన భార్య పేరు ఆండాళ్ భర్తకు తగ్గ ఇల్లాలు. ఆవిడ జీవితమంతా పతిసేవ లోనే గడిచిపోయింది అటువంటి పుణ్యదంపతులని వదిలించుకోవడం ఎంత పాపం!

కోపంగా అంది, ' రెండు ఓడలని నట్టనడి సముద్రంలో కావాలని ఒదిలేసి, ఇప్పుడు బుడిబుడి ఏడుపులు ఏడుస్తున్నావా సరంగూ?'

పాణి ఇంకా ఏడుస్తూనే అన్నాడు, ' అనవే, నువ్వు కూడా నన్నే అను '

అరుణ సముదాయింపుగా అంది, 'అసలు విషయమేమిటో చెప్పు రంగయ్యా.'

పాణి అన్నాడు, ' నీకేమే, చక్కగా ఉమ్మడికుటుంబంలో పుట్టిపెరిగావు. ప్రేమాభిమానాలకి లోటు లేదు. నా బ్రతుకు అలాకాదే?'

అరుణ ఏమీ మాట్లాడలేదు మౌనంగా వింటోంది

సారంగపాణి కొనసాగించాడు, ' నీకు తెలుసుగా, మనం చదువుకున్న ఊరుని వదిలేసి ఈ మహానగరానికి వచ్చిపడ్డాను. ఇక్కడ మూడు పడగ్గదుల అపార్ట్ మెంట్ లో బ్రతుకు వెళ్ళదీస్తున్నాను నాకు ఒక కొడుకు, కూతురు. ఇద్దరికీ వయసు వచ్చింది. ఇద్దరూ ఇప్పుడు హైస్కూలుకొచ్చారు. ఇద్దరికీ వేరువేరు గదులు కావాలి. మా దంపతులకి ఒక గది కావాలి. మా అమ్మ, నాన్నలకి ఒక గది కేటాయిస్తే, ఇంక హాల్లో సోఫామీద ఆవిడ, నేలమీద నేను పడుకోవాలి. ఇద్దరం ఉద్యోగాలు చేస్తున్నాం. సరిగ్గా నిద్రపోకపోతే ఇంక మర్నాడు ఆఫీసులలో పనులు చెయ్యలేము. ఇద్దరూ ఉద్యోగాలు చెయ్యకపోతే రోజులు గడవవు. అపార్ట్‌మెంట్ కొనుక్కున్న లోను, కారులోను, కంస్యూమర్ లోను, ఇద్దరు పిల్లలకి ఇంటర్నేషల్ స్కూలులో చదువు నిమిత్తం ఏడాదికి మూడులక్షల పైబడి ఫీజులు - వీటన్నిటినీ తట్టుకోవాలంటే ఇద్దరం ఉద్యోగాలు చేసితీరాలి కదా?

ఇంక నాన్నగారికి నెలక్రితం స్ట్రోకు వచ్చి మంచం పట్టారు. ఆయన సంరక్షణకి మనిషి కావాలి. అమ్మ ఆరోగ్యం కూడా అంతంత మాత్రంగానే వుంది కదా? ఒకరోజు తిరిగితే, రెండోరోజు మంచం ఎక్కుతుంది. ఆవిడకీ ఒక మనిషి ఆసరా కావాలి. నేను డబ్బు పొయ్యడానికి సిద్ధంగానే వున్నాను. కాని మనుషులు దొరకాలి కదా? క్రితం నెల ఎవరో సిఫార్సు చేసి పంపిస్తే ఒక అమ్మాయిని మా నాన్నగారి సంరక్షణకి పెట్టుకున్నాను. నాలుగురోజులు నమ్మకంగా పనిచేసి ఐదోరోజు ఇంట్లో వున్న వస్తువులన్నీ చుట్టబెట్టేసి ఉడాయించింది. పోలీసు కంప్లెయింట్ ఇచ్చాను. మనిషి దొరికింది. కాని పోయిన వస్తువులు ఇంకా చేతికి రాలేదు. ఈలోగా పోలీసుల చుట్టూను, కోర్టు చుట్టూను తిరగాలి కదా?

అన్నింటికన్నా ముఖ్యం, ఇప్పుడు నాన్నగారికి ఏ ఇబ్బంది కలగకుండా ఒక మనిషి కనిపెట్టుకుని వుండాలి కదా? ఈ పరిస్థితుల్లో నేనేం చెయ్యాలి? అందుకే ఇద్దర్నీ ఓల్డేజి హోములో చేర్చాను. డబ్బు ఖర్చు చెయ్యడానికి వెనకాడి కాదు, తలిదండ్రులంటే ప్రేమ లేక కాదు. అక్కడ ఇద్దరికీ నెలకి ముప్పై వేలు కట్టాలి. దానికి సంతోషంగా సిద్ధపడే అక్కడ చేర్చాను. వాళ్ళిద్దరికీ ఒక ప్రత్యేకమైన గది, అందులో అటాచ్డ్ బాత్‌రూము, టి.వి., మిని ఫ్రిజ్ - అన్ని సదుపాయాలు

వున్నాయి. మంచం పక్కనే కాలింగ్ బెల్ వుంది. ఏ సమయంలో బెల్ నొక్కినా అరనిముషం తిరక్కుండా మనిషి పరిగెత్తుకొస్తాడు. ఏ రకమైన విసుగు, చిరాకు చూపెట్టకుండా ఎంతో ప్రేమతో సేవ చేసే మనుషులున్నారు. రోజూ ఉదయం, సాయంత్రం డాక్టరు వచ్చి అందర్నీ చూసి వెళ్తాడు. వైద్యసదుపాయం అద్భుతంగా వుంది. ఇంక తిండి విషయం - ప్రొటీన్లున్న డైట్ డైటీషియన్ సలహా మేరకు ఇస్తారు. శుచి, శుభ్రత చక్కగా పాటిస్తారు. పొద్దున్నే నాన్నగారికి మొహం కడగడం, బాత్ రూమ్‌కి తీసికెళ్ళడం, స్నానం చేయించి బట్టలు తొడగడం లాంటి సేవలన్నీ మా కన్నా జాగ్రత్తగా, ప్రేమగా చేస్తారు. నేను, నా భార్య రోజూ సాయంత్రం అక్కడికి వెళ్ళి వాళ్ళదగ్గిర ఒక అరగంట కూర్చుని వస్తాము. వాళ్ళకి ఏ ఇబ్బంది కలగదు. వాళ్ళ రూములో ఒక డి.వి.డి.ప్లేయరు, పక్కన చాగంటి కోటేశ్వరరావు, సామవేదం షణ్ముఖశర్మ గార్ల ప్రవచనాల కేసెట్లు, బాలమురళి గారి త్యాగరాజ కీర్తనలు, సుశీల, ఘంటసాల పాటల కేసెట్లు, భగవద్గీత పుస్తకం అన్నీ అమర్చారు. వాళ్ళకి ఎప్పుడన్నా మరీ విసుగనిపిస్తే బెల్ నొక్కగానే ఎవరన్నా వచ్చి చక్కగా అనేక కబుర్లు చెబుతూ బైట గార్డెన్‌లో తిప్పి తీసుకువస్తారు. ఎమర్జెన్సీ వస్తే వెంటనే ఆస్పత్రికి తీసికెళ్ళడానికి అంబులెన్స్ ఎప్పుడూ సిద్ధంగా వుంటుంది.

ఇప్పుడు చెప్పు. నేను తీసుకున్న నిర్ణయం సరైనది కాదంటావా?'

అరుణ అంది, 'ఇదివరకు అన్నీ ఉమ్మడికుటుంబాలే వుండేవి. అందువల్ల ఏ విధమైన సమస్యలు వుండేవి కావు. కాని ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. ఎవరి బ్రతుకులు వాళ్ళు బ్రతకడమే గాని పొరుగువాడిని పట్టించుకోవడం గాని, వాడికి కష్టమొస్తే సాయపడడం గాని ఎవడూ చెయ్యటల్లేదు. ఎవరి పరిస్థితి చూసినా మనుగడ కోసం పోరాటం, struggle for existence! సమాజం ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు బొమ్మ మాత్రమే చూస్తోంది. అందుకే పిల్లలని తప్పు పడుతోంది. మీడియా కూడా ఇటువంటి సంఘటనల్ని భూతద్దంలో చూపుతోంది. కాని నాణేనికి ఉన్న బొరుసు చూడడం లేదు. ఒరేయ్, సారంగా, నువ్వు తప్పేం చెయ్యలేదు. పైగా చాలా చక్కటి నిర్ణయాన్ని తీసుకుని, నీ తలిదండ్రుల ఋణం బాగా తీర్చుకుంటున్నావు. దేముడు, నీ తలిదండ్రులు మెచ్చేపని చేసావు. శబాష్‌రా. ఇంక నువ్వేమీ బాధపడకు. ఎవరేమనుకున్నా, ఎవరు ఎలా ఆడిపోసుకున్నా లక్ష్యపెట్టకు. నేను నిన్ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానురా. మే గాడ్ బ్లెస్ యూ. ఇంక పద, వెళ్దాం.'

ఇద్దరూ తేలికయిన మనసులతో ఇళ్ళకు బయలుదేరారు.

❖❖❖❖❖




❖❖❖❖❖



# స్వామియే శరణం అయ్యప్ప - నా జ్ఞాపకాలు

కళాబ్రహ్మ, సేవామహాత్మ, శిరోమణి
**డా॥ వంశీ రామరాజు**
హైదరాబాదు




నా చిన్నప్పటి నుంచి నేను ఆంజనేయ స్వామి భక్తుణ్ణి. ప్రతిరోజూ హనుమాన్ చాలీసా చదివేవాణ్ణి. మా ఊళ్ళో విష్ణువు ఆలయం, శివాలయం ఉండేవి. నాగేంద్రుడి పుట్ట కూడా ఉండేది. నాగేంద్రుడి మీద సినిమా పాటల అనుకరణతో పాటలు రాసేవాణ్ణి, పాడేవాడిని కూడా. ఆ వయసు అలాంటిది, తరువాత కాలంలో నల్లబట్టలు వేసుకుని, గడ్డం పెంచుకుని, చెప్పులు లేకుండా 41 రోజుల దీక్ష తీసుకుని ఇరుముడి కట్టకుని 'స్వామియే శరణమయ్యప్పా' అంటూ భక్తి పారవశ్యంలో ఉన్న చాలామందిని చూసి ఏమిటో వీళ్ళ చాదస్తం అనుకునే వాణ్ణి. ఎందుకంటే తిరుపతి వేంకటేశ్వర స్వామివారి దర్శనం చేసుకుని తలనీలాలిచ్చి గుండు కొట్టించుకుంటే హాయిగా ఉంటుంది. అప్పట్లో నేను చాలా వరకు గుండుతోనే ఉండేవాణ్ణి. ఎవరి నమ్మకాలు వారివి అనుకోవడం తప్ప మనం చేయగలిగేదేముంది? నేను అయ్యప్ప స్వామి భక్తుణ్ణి అవుతాననీ, శబరిమలై వెళ్తాననీ ఎప్పుడూ అనుకోలేదు. మరి ఇది ఎలా జరిగింది - అనే విషయానికొస్తే 1972లో నేను వంశీ ఆర్ట్ థియేటర్స్ అనే సంస్థను స్థాపించి సాంస్కృతిక రంగంలో రకరకాల కార్యక్రమాలు చేస్తుంటాను. వాటిల్లో చాలా ప్రఖ్యాతిగాంచిన కార్యక్రమం తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని నటీనటులకు వంశీ బర్కిలీ ఫిలిమ్ అవార్డ్స్ బహూకరించడం. వంశీ బర్కిలీ ఫిలిమ్ అవార్డ్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రతి తెలుగువాడికి, ప్రతి సినిమా కళాకారుడికీ సుపరిచితం. అయితే 1987లో వంశీ బర్కిలీ అవార్డ్సులో ఉత్తమ నటుడిగా నటభూషణ శోభన్‌బాబు ఎంపికైనారు. ఆ కార్యక్రమం సికింద్రాబాదు బోయిగూడాలోని రైల్ కళారంగ్‌లో పదివేలమంది ప్రేక్షకులు చూడడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. శోభన్‌బాబుగారు మద్రాసులో ఉండేవారు. ఆయన వచ్చినప్పుడల్లా హైదరాబాదులో రిడ్జ్ హోటల్లో ఉండేవారు. వంశీ బర్కిలీ అవార్డులో ఎంపికైన ఎవరికైనా రానుపోను టికెట్లు, వసతి సౌకర్యాలు మేమే కల్పించేవాళ్ళం. శోభన్‌బాబు గార్ని రిసీవ్ చేసుకోవడానికి హైదరాబాదు బేగంపేట ఎయిర్‌పోర్టుకి వెళ్ళాను. శోభన్‌బాబుగారు విమానం దిగిరావడం గ్లాస్‌డోర్ నుంచి చూశాను. నా గుండె గుభేలుమంది. ఎందుకంటే ఆరోజు వాతావరణం పరిశీలిస్తే సాయంత్రం కుంభవృష్టి కురుస్తుందని తెలిసింది. ఓపెన్ ఎయిర్. చాలామంది సినిమా అభిమానులు వస్తారు. కార్యక్రమం ఎలా నిర్వహించాలి అనుకుంటుండగా నా కెప్పుడూ విచిత్రంగా అనిపించే ఒక అయ్యప్పస్వామి భక్తుడు నా పక్కన నిలుచుని ఉన్నాడు. 'స్వామిశరణం' అన్నాడు. నన్ను కాదేమో అనుకున్నాను. 'మిమ్మల్నే స్వామి' - మీరు వంశీ రామరాజుగారే కదా! అన్నాడు. 'అవును - మీకెలా తెలుసు?' అన్నాను. నేను చాలాసార్లు మీ కార్యక్రమాలకు వచ్చాను. ఇవాళ కూడా మీ కార్యక్రమం ఉందికదా? అన్నాడు. 'అవును స్వామీ! కానీ సాయంత్రం వర్ష సూచన అంటున్నారు. అదిగో శోభన్‌బాబుగారు వచ్చేస్తున్నారు

కూడా. నాకు భయంగా ఉంది వర్షం వస్తుందేమోనని' అన్నాను. 'మీరేం భయపడకండి - అయ్యప్పస్వామి మీకు సహకరిస్తాడు.' అంటూ నా నొసటన విభూది పెట్టాడు. నాకు అయ్యప్పస్వామి మీద అంతగా నమ్మకంలేదు మీరు చెప్పినట్లు నా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగితే నేను కూడా మాలవేకుసుంటాను' అన్నాను. ఈలోపల శోభన్‌బాబుగారు బయటికి రావడం, నన్ను ఆలింగనం చేసుకోవడం నేను మరిచిపోలేను. శోభన్‌బాబుగారు 1972 సెప్టెంబరు 14న వంశీ సంస్థను రవీంద్రభారతిలో జ్యోతిప్రకాశనం చేసి ప్రారంభించారు. అసలు విషయానికి వస్తే ఆరోజు సాయంత్రం వంశీ బర్కిలీ అవార్డ్స్ అత్యంత అద్భుతంగా నిర్వహించగలిగాను. అందరూ ఇళ్ళకు వెళ్ళిపోయిన తరువాత కుంభవృష్టి కురిసింది. దీనినేమనాలి? అయ్యప్ప స్వామి కరుణ అనాలా? మహిమ అనుకోవాలా? అవును ఆ ఒక్కనమ్మకంతో 1987లో మొదటి సారిగా మాలసేసుకుని పెద్దపాదం నడిచి మకర జ్యోతిని చూడగలిగాను. ఎలా దీక్ష చేశానో, ఎలా వెళ్ళానో అన్నది ఇక్కడ అప్రస్తుతం. 1988 జనవరిలో శబరిమలై వెళ్ళకముందే మరో వింత కూడా జరిగింది.

అయ్యప్పస్వామి దీక్షలో ఉన్నప్పుడు ఢిల్లీ నుంచి భారత ఉపరాష్ట్రపతి కార్యాలయం నుంచి ఫోను వచ్చింది. భారత ఉపరాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మగారు మీకు 'శిరోమణి' అవార్డు బహుకరించనున్నారు. ఢిల్లీ రావలసింది' అని నేను ఆశ్చర్యపోయాను. మరి ఇది కూడా అయ్యప్పస్వామి మహిమే అనుకున్నాను. అలాగే చెప్పులు లేకుండా నల్లవస్త్రాలతో అయ్యప్పస్వామి దీక్షలో ఢిల్లీవెళ్ళి భారత ఉపరాష్ట్రపతి డా॥ శంకర్ దయాళ్ శర్మగారి ద్వారా 'శిరోమణి' అవార్డు స్వీకరించాను.



అంటే శబరిమలై వెళ్ళకముందే అవార్డు రావడం కూడా ఒక విశేషంగా భావిస్తాను. ప్రతి సంవత్సరం వంశీ బర్కిలీ అవార్డ్సు జరిగినంత కాలం అయ్యప్పమాల వేసుకునే కార్యక్రమాలు నిర్వహించాను. ఎంత పెద్ద కార్యక్రమమైనా సునాయాసంగా నిర్వహించగలిగాను.

1988లో అయ్యప్పస్వామిని దర్శించిన తరువాత అదే సంవత్సరం ఎన్ఆర్ఐ ల సహకారంతో వేగేశ్న ఫౌండేషన్ అనే దివ్యాంగుల సేవాశ్రమాన్ని నెలకొల్పడం జరిగింది. అంటే సాంస్కృతిక పరంగా, సేవాపరంగా నా సేవలు సమాజానికి ఉపయోగపడటం సేవామూర్తి అయిన అయ్యప్ప స్వామికి చెందుతాయనుకుంటాను.


ఇలా అయ్యప్పస్వామి దీక్షలో శబరిమలై యాత్రలు నేను సాగిస్తున్న తరుణంలో ఇంకో వింత విషయం జరిగింది. 1999లో డిసెంబర్ 15వ తేదీన నేను శబరిమలై నుంచి తిరిగి వస్తున్న సమయంలో మేము ప్రయాణిస్తున్న కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ రేణిగుంటలో ఆగింది. అప్పటికి అది నా 8వ సారి శబరిమలై యాత్ర. ఏసి కంపార్ట్‌మెంట్ కావడంవల్ల మరెవరూ ఆ బోగీలో ఎక్కే అవకాశం లేదు. అయితే ఎప్పుడు ఎక్కాడో తెలియదు కానీ చిన్న దివ్యాంగుడైన పిల్లవాడు బాత్రూమ్ పక్కన నక్కి కూర్చుని ఉన్నాడు. వాణ్ణి దగ్గరకు పిలిచి తినడానికి ఇచ్చి నేను దివ్యాంగుల ఆశ్రమం నడుపుతుండడం వల్లవాడి వివరాలన్నీ అడిగాను. వాడు ఒక్క కాశ్మీర్ తప్ప భారతదేశంలోని అన్ని ప్రదేశాలు రైల్లో అడుక్కుంటూ తిరిగి చూశాననీ, వచ్చిన డబ్బులతో నాన్ వెజ్‌తిని, చిరంజీవి సినిమా చూస్తాను- అన్నాడు. 'నాతో వస్తే నీకు మంచి చదువు చెప్పిస్తాను, ఆపరేషన్ చేయిస్తాను. గొప్పవాణ్ణి చేస్తాను - అని



చెప్పాను. కానీ వాడు నాకు 'అడుక్కోవడం ఇష్టం' అన్నాడు.

నాకు ఆసక్తి పెరిగింది. ఎలాగైనా ఈ దివ్యాంగుడిని సకలాంగుడిగా తీర్చిదిద్ద గలిగితే మనం చేసే 41 రోజుల అయ్యప్ప దీక్ష సఫలీకృతమవుతుందని భావించాను. వాడికి సినిమాలంటే ఇష్టం కాబట్టి నీకు ఏ సినిమా యాక్టర్ కావాలంటే ఆ సినిమా యాక్టర్‌ని చూపిస్తాను అన్నాను. వాడొక నిమిషం ఆలోచించి 'చిరంజీవిని చూపిస్తావా' అన్నాడు. వాడి అదృష్టమో, నా అదృష్టమో కానీ వాడు నాతో హైదరాబాదు వచ్చాడు. మిగతా విషయాలన్నీ అలా ఉంచితే వాడికి చిరంజీవిని చూపించాను. చిరంజీవి వాడిని ఎత్తుకున్నాడు. ఇంటి నుంచి పారిపోయాడు ఏమైనాడో అనుకున్న వాడి తల్లితండ్రుల చెంత చేరగిలిగాడు. దివ్యాంగుడైన నాగరాజు అనే ఆ 9 ఏళ్ళపిల్లవాడు వేగేశ్న ఫౌండేషన్ ఆశ్రమంలో 10వ తరగతి వరకు చదివి, ప్రతి రోజూ ఫిజయోథెరపీ వల్ల సకలాంగుడై లక్నోలో జరిగిన సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో దివ్యాంగుల ఆశ్రమం నుంచి వెళ్ళి అప్పటి భారత ప్రధాని వాజ్‌పెయిగారికి వేగేశ్న దివ్యాంగుల ఆశ్రమ సేవలను వివరించాడు. ఎక్కడ రైలు, ఎక్కడ చిరంజీవి, ఎక్కడ వాజ్‌పెయి, భిక్షాటనం చేస్తున్న నాగరాజును నేను తీసుకురాకపోతే వాడి పరిస్థితి ఎలాఉండేది - అని ఇప్పుడు అనిపిస్తుంది. నాగరాజు బాగా చదువుకున్నాడు. తన కాళ్ళమీద తాను నిలబడ్డాడు. పెళ్ళైంది, పిల్లలున్నారు. ఎంత మలుపు - నేను శబరిమలై వెళ్ళకపోతే రైల్లో ప్రయాణించకపోతే దివ్యాంగుడైన నాగరాజును చూసేవాణ్ని! కాబట్టి ఇది అయ్యప్పస్వామి మహాత్మ్యమే అనిపిస్తుంది. 8 సార్లు అయ్యప్ప దర్శనం చేసుకున్న నాకు మరల ఎన్నిసార్లు ప్రయత్నించినా శబరిమలై వెళ్ళే అదృష్టం కలగలేదు. నాకనిపిస్తుంది, సేవలో ఉన్నవారికి సేవచేసే వారికి భగవంతుడు వారివెంటే ఉంటాడని వారి సేవలలో పాల్గొంటూ ఉంటాడేమోననే భావన కలుగుతుంది. దివ్యాంగుల సేవయే పరమావధిగా ఎంచుకున్న నాకు అయ్యప్పస్వామి ఎప్పుడూ నాతోనే ఉంటాడని అనుకుంటాను.

కొన్ని సంవత్సరాల తరవాత అయ్యప్పస్వామిని దర్శించుకోవాలని దృఢంగా నిర్ణయించుకుని దీక్షప్రారంభించాను. మరొక వారం రోజుల్లో శబరిమలై వెళ్ళాల్సిన తరుణంలో నాకు అనారోగ్యం - కిడ్నీలో రాళ్ళు రావడం, వాటిని తొలగించాల్సిన అవసరం వచ్చింది. ఆసుపత్రిలో చేరాను. మాల తీసివేయవలసి వచ్చింది. మళ్ళీ ఇప్పటి వరకు శబరిమలై వెళ్ళే అవకాశం రాలేదు - అవకాశం రాలేదు అనేకంటే అయ్యప్పస్వామి అప్పటి వరకు చేసిన నా దీక్షకు ఫలితాన్నిచ్చి నువ్వు ప్రత్యేకంగా దీక్షతీసుకుని శబరిమలై రానవసరంలేదు - నువ్వు ప్రతిరోజు అనాథలు, దివ్యాంగులు, వృద్ధుల సమాజసేవలో ఉన్నావు కాబట్టి నేను నీతోనే ఉన్నాను. అని ఆదేశించినట్లనిపిస్తుంది.




ప్రతిరోజు నేను అయ్యప్పస్వామి పూజ, బుధవారం అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటాను. కాబట్టి మనం కొలిచే దేవుడు ఎక్కడో ఉండడు. మనం చేసే సమాజసేవలోనే ఉంటాడు. అయినా నేను ప్రతిసంవత్సరం శబరిమలై వెళ్ళడానికి ప్రయత్నిస్తూనే ఉంటాను. ఏదో ఒక అడ్డంకి వస్తూనే ఉంటుంది. వెళ్ళకపోయినా మనం వెళ్ళినప్పుడు నడిచిన పెద్దపాదం, 18 మెట్లు, స్వామి దర్శనం - అన్నీ గుర్తుకు వస్తే స్వామిని దర్శించినట్లే అనిపిస్తుంది.

(ఏప్రిల్ 15 అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా)

❖❖❖❖❖

# పరీక్షలంటే ఫియర్ ఫియర్....భయం లేదు మీకిక డియర్ డియర్!

అమరనాథ్ జగర్లపూడి, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్




జీవితంలో ఏపైనా కొత్త విషయాలను ఎదుర్కొనే ప్రతి సందర్భంలో చాలా మంది తమకు తామే ఒత్తిడికి గురి అవుతుంటారు. ఎందుకంటె ఎక్కవలసిన మెట్లు విజయవంతంగా ఎక్కగలనా లేదా అని! ముఖ్యంగా ఇది ఏంతో మంది విద్యార్థులు పరీక్షలలో ఎదుర్కొనే ఒక ప్రధానమైన సమస్య. చదువులు పూర్తి చేసేంత వరకు ఈ పరీక్షల తాలూకా భయం ఏదో రూపంలో వెంటాడుతూనే ఉంటుంది. మరి ఈభయం తాలూకా ఒత్తిడిని మానసికంగా పెంచుకుంటూ వెనకడుగు వేయటమా? లేదా సమర్ధవంతంగా ఎదుర్కొంటూ ముందుకు అడుగులు కడపటమా? అనేది మన చేతిలోనే వుంది. అందుకే ప్రతి విద్యార్థి మొదట తప్పనిసరి గా మననం చేసుకోవాల్సింది సమస్యా పరిష్కారం రెండూ మన చేతిలోనే ఉన్నాయని. సముద్రంలో అలలు తగ్గినా తర్వాత స్నానం చేద్దామంటే కుదిరే పనేనా? అలలనేవి సముద్రం యొక్క సహజ లక్షణం. అదే విధంగా సమస్యలనేవి జీవితానికి సహజ లక్షణం.అందుకే జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలును సమర్ధవంతం గా ఎదుర్కోగలగాలి.

ముఖ్యంగా చాలా మంది విద్యార్థిని, విద్యార్థులు కామన్ గా చెప్పే మరియు భయపడే విషయాలు. సిలబస్ చాలా ఎక్కువ, మా టీచర్లు మాకు అర్ధమయ్యేటట్లు చెప్పరు, మేము యెంత చదివినా గుర్తుకు రావటం లేదు, యెంత జ్ఞాపకం చేసుకున్న జ్ఞాపకం రావటం లేదు, మాకు మతి మరుపు లాంటిదేమైనా వచ్చిందేమోనని భయంగా వుంది, ఈ పరీక్షల గండం గడిచేదెలా? అనుకున్న రాంక్ వస్తుందా రాదా? నేను చదివిన ప్రశ్నలు వస్తాయా లేక ఇంకేమైనా ప్రశ్నలు వస్తాయా? ఏమిటో పరీక్ష హాల్లోకి అడుగు పెడుతూనే మనసంతా గజి బిజీ గా ఉంటోంది అందుకే మాకు పరీక్షలంటే భయంగా ఉంటోంది అని చాలా మంది మనసు అనేక మానసిక ఆందోళనలకు గురి అవుతుంటుంది! కొన్ని సందర్భాలలో ఉన్నత చదువులు చదివే వారు కూడా ఇవే కారణాలు చెప్పటమే కాదు ఈ పరీక్షల విషయంలో విపరీతమైన ఒత్తిడికి లోనై ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఇటువంటి భయాలలో ప్రతి ఒక్కరూ ప్రధానంగా గుర్తుంచుకోవాల్సింది ఒకే ఒక విషయం మన జ్ఞాపకం చెదరదు, మనం చదివిన చదువు మనలోనే ఉంటుంది, మన కృషి తో జరిగిన సాధన తాలూకా జ్ఞానం పదిలమే అనేక విషయాలపై ధ్యాసలు పెట్టటం వలన ఒక్కొక్కసారి అనుకున్న విషయాలు వెంటనే స్ఫురణలోకి రావు దానిని మతిమరుపుగా ఊహించరాదు. అందుకే మతిలో (మైండ్లోలో) అన్ని మెరుపులే కానీ మరుపులు లేవని!

**పరీక్షల్లో శ్రమ అనే పునాదికి కావాల్సిన వనరులు ఏమిటో కూడా చూద్దాం!**

❖ మొట్టమొదటగాప్రతి ఒక్కరికి కావాల్సింది చేసే పని పని పట్ల సానుకూల దృక్పథం (Positiviness) ఎందుకంటె నా ఈ చదువు మరియు పరిక్షల్లో నా ఉత్తీర్ణత నా జీవితాన్ని గమనాన్ని మారుస్తుందనే ఆలోచన.

❖ చేయబోయే ప్రతి పని లో మనపై మనం నమ్మకం మరియు కృషి తో శ్రమిస్తే విజయం నాదే ననే విశ్వాసం పెంచుకోవాలి.

❖ ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులు,మొట్ట మొదటగా ఏర్పరుచు కోవాల్సింది ప్రాధాన్యతలు (Priorities) ఏ పని ముందు ఏ పని తర్వాత అని. కేవలం ఏర్పరుచు కోవటమే కాదు క్రమశిక్షణతో దానిని అమలు పరచాలి అంతేకాని చదువు సమయంలో సినిమాలు,షికార్లకు ప్రాధాన్యతలు పెరిగితే పరీక్షల్లో తరిగి పోవటమే జరుగుతుంది.

❖ తరగతి గదుల్లో ఉపాధ్యాయులు చెప్పేది శ్రద్ధగా వినాలి, ప్రశ్నించటం ద్వారా సందేహాలు తీర్చుకోవాలి. క్లాసులకు డుమ్మా కొడితే చివరికి ప్రోగ్రెస్ కార్డులో మిగిలేవి పూర్ణాలే (సున్నాలు).ఎందుకంటె ఒక్కొక్కసారి మనం తరగతి గదుల్లో విన్న విషయాలే మనకు ప్రశ్నల రూపంలో రావచ్చు అందుకే వినటం అనేదిఅంత ముఖ్యం.

❖ సమయం (Time) ఇది యెంత ముఖ్య మంటే ఎక్కువ మంది వృధా చేసేది ఇదే. గడచిన ఒక్క క్షణాన్ని కోటి రూపాయలు ఇచ్చినా కొనలేం. అందుకే ఎట్టి పరిస్థితులలో సమయాన్ని వృధా చేయవద్దు. అనవసర వ్యాపకాల కంటే అవసర వ్యాపాకాలే జీవితాన్ని విజయపథంలో నడుపుతుంది.

❖ కఠినంగా అనిపించే ఏ సబ్జెక్టు అయినా పునశ్చరణ ద్వారా నెమరు వేసుకోవాలి. రానిదేదీ ఉండదు, కానీ దానికి మన ప్రయత్నం చాలా అవసరం. అడవిలో దొరికే రామచిలుకలకు కూడా మనం మాటలు నేర్పుతున్నాము మరి మనము నేర్చుకోలేమా!

❖ ముఖ్యమైన ప్రశ్నలని అవే బట్టి పట్టటం కంటే సమగ్రంగా సబ్జెక్టు ను అర్ధం చేసుకుంటే పూర్తి అవగాహనతో ఏ ప్రశ్ననైనా అవలీలగ వ్రాయగలిగే శక్తి కలుగుతుంది.

❖ కొన్ని కొన్ని ప్రశ్నలు బహు కష్టంగా అనిపించవచ్చు వాటిని చూచి వ్రాత రూపంలో కొన్ని సార్లు (Writing) సాధన చేయటం ద్వారా అవి మనసుకు హత్తుకుంటాయి.

❖ మొబైల్ లో మిత్రులతో చేసే మాటల్లో ముఖ్యంగా పరీక్షల సమయం లో చదువుతున్న లేదా చదవబోయే సబ్జక్ట్స్ పై ఉంటే మేలనేది మరవద్దు. అనవసర మాటల వలన అవి తలకెక్కి మైండ్ లో ఉండాల్సిన అసలు విషయం దెబ్బతిసే ప్రమాదం వుంది.

❖ ప్రశ్నల పత్రాల లీకులు లేదా మీరను కొనేవి లేదా మిత్రులు ఇవి వస్తాయనే చెప్పే వాటిపై అతి అంచనాలకు లోను వద్దు. సబ్జెక్టు పైన పట్టు పెంచుకోవటాని కే ప్రయత్నాలు జరగాలి.

❖ కొన్నికఠినమైన ప్రశ్నలను కొన్ని కొండ గుర్తులు (మీకు తోచిన విధంగా) పెట్టుకోవటం ద్వారా వీటిని త్వరగా గుర్తులోకి తెచ్చుకునే అవకాశం ఉంటుంది.

**పరీక్షల ముందు మనం చేయకూడని కూడా చూద్దాం!**

- ✓ ముఖ్యంగా సమయాన్ని సక్రమం ఎటువంటి వృధా లేకుండా వినియోగించు కోవటం అనవసర మొబైల్ మాటాలకు చాటింగ్ లకు పులిస్టాఫ్ పెట్టటం.
- ✓ అనవసర వినోద విహారాలకు దూరంగా ఉండటం.పరీక్షల అనంతరం ఈ లాంటి సరదాలు సంతోష కార్యక్రమాలు ఎటు ఉంటాయి కదా!
- ✓ ఎట్టి పరిస్థితులలో ఉద్రేకాలు, ఉద్వేగాలు రెచ్చకొట్టే నెట్ విహారాలు చదువు తాలూకా భావాలను గందరగోళ పరిచే యూట్యూబ్, వాట్సాప్ లేదా బుల్లితెరల లేదా పెద్ద తెరల కార్యక్రమాలకు దూరంగా జరగాల్సిన అవసరం ఎంతైనా వుంది.
- ✓ కంబైన్డ్ స్టడీలు చేసేవారు అనవసర మాటలకు దూరంగా చదవవలసిన పాఠ్యాంశాలకు దగ్గరగా కార్యాచరణ ఉండాలి.
- ✓ నైట్ స్టడీస్ పేరుతొ ఏదో ఎక్కువ చదవాలని నిద్ర లేమి టాబ్లెట్స్ లాంటివి ఎట్టి పరిస్థితులలో వాడరాదు. ఇవి శారీరక ఆరోగ్యం పై తీవ్రమైన ప్రభావం చూపుతాయి. అందుకే ప్రతి రోజు మన ప్రణాళిక మనకుంటే పరీక్షలలో ఒత్తిడి ఉండదు.
- ✓ ముఖ్యంగా మనల్ని ఇతరులతో పోల్చుకోవద్దు ఆమ్మో వాళ్ళు బాగా చదివిస్తున్నారు వీళ్ళు బాగా చదివిస్తున్నారు అని దేనివలన అవతలి వారి సంగతి ఎలా వున్నా ఇటువంటి కంగారు భయంతో మనకొచ్చినవి మన మైండ్ లోంచి యెగిరి పోతాయి.

**పరీక్షా హాలులో మన మానసిక సంసిద్ధత ఎలా ఉండాలి!**


- ❖ పరీక్ష జరిగే హాలులో ప్రవేశించే ముందర ఎటువంటి గాబారాకు గురికాని విధంగా మమసును దృఢ పరచుకోవాలి.
- ❖ ప్రశ్నల పత్రం తీసుకునే ముందర తీసుకున్న తర్వాత ఎటువంటి ఒత్తిడికి ,కంగారుకి గురి కావద్దు. ఇటువంటి సమయమ లో ఒక్క నిమిషం కళ్ళు మూసుకొని దీర్ఘంగా శ్వాస తీసుకుంటూ నిదానంగా వదిలితే కొంత స్వాంతన లభిస్తుంది.
- ❖ ఎటువంటి కష్ట తరమైన ప్రశ్నలు వచ్చినా కూడా నేను ఖచ్చితంగా వ్రాయగలను అనే మానసిక సంసిద్ధత, విశ్వాసం మన పై మనము ఏర్పరుచుకోవాలి.
- ❖ ప్రశ్నల పత్రాన్ని తీసుకోగానే సమాధానాలు వ్రాయాలని తొందర కంటే కూడా ముందుగా ఒకటికి రెండు సార్లు ప్రశ్నలను చదివితే ఏవి ముందూ ఏవి తర్వాత వ్రాయాలని ప్రాధాన్యతలు ఏర్పాటు చేసుకోవాలి.
- ❖ ముందుగా మనకు తెలిసిన ప్రశ్నలకు చక్కగా పొందికగా సమాధానాలు వ్రాసే ప్రయత్నం చేయాలి. దీని వలన పరీక్ష పేపర్లు దిద్దే వారికి మీరు వ్రాసిన విధానం పట్ల ఒక సానుకూల దృక్పధం ఏర్పడుతుంది.

- మనకు రాని ప్రశ్నలను సైతం కంగారు లేకుండా ఒకటికి రెండు సార్లు చదువుతూ ఆలోచించండి ఒక్కోసారి ప్రశ్నలోనే సమాధానం దొరకవచ్చు లేదా ఖచ్చితంగా గతంలో వీటికి సంబంధించిన విన్న విషయాలు మనకు కొన్ని స్ఫూరణలోకి రావచ్చు.
- ఎట్టి పరిస్థితులలో పరీక్షల్లో విజయం కోసం అనైతిక అక్రమ మార్గాలు తొక్కవద్దు దీని వలన నలుగురి లో సిగ్గుతో తల దించుకోవటమే కాదు జీవితమే తలక్రిందులవుతుంది.
- మనకు రాని ప్రశ్నల కోసం పరీక్ష హాలులో ఇతరుల ను అడగటం లాంటివి చేయటం ద్వారా వారి ఏకాగ్రతను భంగ పరచవద్దు. దాని వలన మనకే ఎక్కువ నష్టం జరిగే అవకాశముంది

ముగింపుగా పని తాలూకా ప్రణాళికలు పక్కాగా రూపొందించు కోకుండా ఫలితాలు బేరీజు వేస్తె పరీక్షల్లో ఖచ్చితంగా మనసు గందరగోళానికే గురి అవుతుంది. అందుకే ఒక పని మొదలు పెట్టి నపుడు వేరే పని మీద ధ్యాస ఉండరాదు. ఏది అవసరమో దాని మీదే ధ్యాస పెట్టి చూడండి యెంత మంచి ఫలితాలు పొందుతారో మీరే చూస్తారు. శ్రమ లేకుండా ఫలితాలు ఫలవంతంగా వుండవు."అందుకే జీవితంలో ఏ విషయంలో నైనా సరే రాదనే దిగులు కంటే వస్తుందనే ఆశావాదమే మన అడుగుల్ని అభివృద్ధి వైపు నడిపిస్తుంది దానికి శ్రమ అనేదే పునాది చాలా అవసరం.అందుకే మనం ఆ దిశగా ఆలోచిద్దాం! అడుగులు కదుపుదాం!






SMG Stone
SMG Stone pty ltd.
ఉగాది
శుభాకాంక్షలు
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by DSLRCREW

# తెలుగు బడి

# Telugu Badi

## తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School.

| We provide: | |
|---|---|
| ➢ Caring teachers<br>➢ Personal attention | ➢ Attractive learning activities<br>➢ Outcomes based teaching |

**A great opportunity for your child to learn Telugu.**

Enrol in your nearest school today for 2019 starting on Sun, 3-Feb-2019.

| Our Schools: | | |
|---|---|---|
| | Strathfield South PS | Eastwood PS |
| | Hambledon PS (Quakers Hill) | Hornsby South PS |
| | Darcy Rd PS (Wentworthville) | Holsworthy PS |


**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details, Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org




తెలుగు అసోసియేషన్ సిడ్నీ





# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are end times and Varjyam is start and end times in Australian Eastern Standard Time.

## APRIL 2019


శ్రీ విళంబి సంవత్సర

ఫాల్గుణ బ. ఏకాదశి to శ్రీ వికారి సం. చైత్ర బ దశమి

Su – Suddha Ba – Bahula/Krishna
Va – Varjyam R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs).
Times applicable in NSW ACT VIC.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **School Holidays**<br>**NSW** 13 Apr to 28 Apr<br>**VIC** 6 Apr to 22 Apr | **7** **AEST Starts**<br>శు విదియ 20:28<br>అశ్వని13:17<br>వ 9:02 to 10:44<br>వ 23:15 to 0:55 | **14**<br>శు నవమి 14:05<br>పుష్యమి 12:11<br>వర్జ్యం లేదు | **21**<br>బ విదియ 16:55<br>విశాఖ 21:31<br>వ 3:47 to 5:19 | **28**<br>బ నవమి పూర్తి<br>శ్రవణం 6:45<br>వ 11:15 to 13:03 |
| **MON**<br>R - 7:30 to 9:30 | **1** ఫాల్గుణం<br>బ ఏకాదశి 11:30<br>శ్రవణం 0:18<br>వ 4:48 to 6:37 | **8**<br>శు తదియ 20:42<br>భరణి 14:13<br>వర్జ్యం లేదు | **15**<br>శు దశమి 11:36<br>ఆశ్లేష 10:28<br>వ 0:04 to 1:33<br>వ 21:30 to 22:58 | **22**<br>బ తదియ 15:49<br>అనూరాధ 21:14<br>వ 1:28 to 3:03 | **29**<br>బ నవమి 0:00<br>ధనిష్ఠ 9:46<br>వ 17:50 to 19:38 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **2**<br>బ ద్వాదశి 14:01<br>ధనిష్ఠ 3:22<br>వ 11:26 to 13:14 | **9**<br>శు చవితి 20:29<br>కృత్తిక 14:46<br>వ 2:30 to 4:08 | **16**<br>శు ఏకాదశి 8:51<br>మఖ 8:33<br>వ 15:48 to 17:15 | **23**<br>బ చవితి 15:26<br>జ్యేష్ఠ 21:44<br>వ 2:57 to 4:35 | **30**<br>బ దశమి 2:28<br>శతభిషం 12:40 వ<br>19:48 to 21:35 |
| **WED**<br>R - 12:00 to 13:30 | **3**<br>బ త్రయోదశి 16:16<br>శతభిషం 6:15<br>వ 13:22 to 15:09 | **10**<br>శు పంచమి 20:02<br>రోహిణి 15:06<br>వ 6:59 to 8:36<br>వ 20:39 to 22:14 | **17**<br>శు ద్వాదశి 5:48<br>పుబ్బ 6:19<br>వ 12:49 to 14:16 | **24**<br>బ పంచమి 15:56<br>మూల 23:08<br>వ 21:27 to 23:09 | **Sydney**<br>Sun Rise Set<br>1 7:08 18:49<br>8 6:13 17:40<br>15 6:18 17:31<br>22 6:23 17:23<br>29 6:29 17:15 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **4**<br>బ చతుర్దశి 18:19<br>పూర్వాభద్ర 8:56<br>వ 19:24 to 21:09 | **11**<br>శు షష్ఠి 19:09<br>మృగశిర 14:55<br>వ 23:08 to 0:42 | **18**<br>శు త్రయోదశి 2:47<br>శు చతుర్దశి 23:51<br>ఉత్తర 4:01<br>వ 11:40 to 13:08 | **25**<br>బ షష్ఠి 17:16<br>పూర్వాషాఢ పూర్తి<br>వ 9:33 to 11:17 | **Melbourne**<br>Sun Rise Set<br>1 7:34 19:12<br>8 6:41 18:02<br>15 6:47 17:52<br>22 6:53 17:43<br>28 7:00 17:34 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **5** ●<br>బ అమావాస్య<br>19:44 ఉత్తరాభద్ర<br>11:06<br>వ 23:58 to 1:41 | **12**<br>శు సప్తమి 17:53<br>ఆరుద్ర 14:23<br>వర్జ్యం లేదు | **19** ●<br>శు పూర్ణిమ 21:01<br>హస్త 1:54, చిత్ర 23:56<br>వ 9:15 to 10:43 | **26**<br>బ సప్తమి 19:11<br>పూర్వాషాఢ 1:08<br>వ 10:00 to 11:46 | **పండుగలు/శెలవలు**<br>6–శ్రీ వికారి ఉగాది<br>14–శ్రీరామ నవమి<br>19–Easter Friday<br>20–Tamil New Year<br>22–Easter Monday<br>25–ANZAC Day<br>**AEST starts on Sunday, 07 April** |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **6** చైత్రం<br>శు పాడ్యమి 20:51<br>రేవతి 12:51<br>వర్జ్యం లేదు | **13**<br>శు అష్టమి 16:07<br>పునర్వసు 13:32<br>వ 1:57 to 3:30<br>వ 21:05 to 22:36 | **20**<br>బ పాడ్యమి 18:46<br>స్వాతి 22:23<br>వ 5:10 to 6:40 | **27**<br>బ అష్టమి 21:30<br>ఉత్తరాషాఢ 3:43<br>వ 8:13 to 10:01 | |

Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)



ARA VAULTS
SAFE DEPOSIT BOXES
SECURE YOUR VALUABLES
BULLION
JEWELLERY
DOCUMENTS
DATA
CURRENCY
WESTERN SYDNEY'S
MOST SECURE SAFE DEPOSIT BOXES
OWNED & OPERATED BY INDUSTRY EXPERTS
Our private, state-of-the-art vault is equipped with multiple layers of advanced electronic security, providing our members with both world-class security and peace of mind. Visit ARA Vaults today to learn how we can provide the most secure storage for your valuables.
PH: 02 8326 7907
aravaults.com.au


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD DOCTORS



Shop 6, Coles Complex
29-33 Darcy Road
WESTMEAD

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

ONSITE PATHOLOGY



# MELBOURNE PROPERTY EXPO

## FREE EVENT IN CHATSWOOD & PARRAMATTA

**5 - 7 APRIL** **QUEST CHATSWOOD** - 38 Albert Ave
**12 - 14 APRIL** **PARKROYAL PARRAMATTA** - 30 Phillip St

### Invest in Melbourne from $459K*

Join us in Chatswood or Parramatta to hear why Melbourne is Australia's fastest growing capital city.
Inspect our latest Melbourne properties including a range of spacious new apartment designs.

### Buy Direct From The Developer!

See the latest designs from leading builders at our Property Expos. Well located & affordable house & land packages from $468k*.



*Artist impressions*

### Free info sessions:

2 SESSIONS DAILY

*"Discover how to buy, lease and manage a Melbourne property"*

- **Melbourne Market Update**
  Latest Melbourne property news & info.
- **Inspect Southbank & CBD Apartments from $459,000***
  Spacious 1, 2 & 3 bedroom apartments
- **New House & Land from $468,000***
  All-new 3 & 4 bedroom family homes only 20km from the CBD.
- **Major bank in attendance**
- **Victorian solicitor to answer property queries**

**BOOK: 1800 445 520**
Multilingual staff available, many Indian languages spoken
**melbournepropertyshow.com**

**CENTRAL EQUITY** 30 + YEARS SINCE 1987
AWARD-WINNING MELBOURNE DEVELOPER
*OVER 80 PROJECTS DELIVERED AS PROMISED*
**Prices as at 29/3/2019, until sold.*